epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

28-7-2023 శుక్రవారం సంపుటి : 29
సంచిక : 178, పేజీలు : 10+4 వెల : 6.50



కరీంనగర్ జిల్లా సైదాపూర్ మండలంలో విద్యార్థులను వరద నుంచి దాటిస్తున్న అధికారులు

# కన్నీటి వరద

కొన్ని జిల్లాల్లో ఇంకా భారీ వర్షం కురుస్తూనే ఉంది. గత రెండు రోజులుగా కురిసిన అతి భారీ వర్షంతో ఊళ్లన్నీ ఏరులయ్యాయి. ఇళ్లు కోల్పోయి వేలాది మంది వీధిపాలయ్యారు. ఎటువంటి ఆశ్రయం లేక అలమటిస్తున్నారు. వాగులు దాటుతూ పలువురు గల్లంతయ్యారు. సహాయక సిబ్బంది రంగంలోకి దిగినా ప్రజలు పడుతున్న బాధలు మాత్రం వర్ణనాతీతం. రైల్వే స్టేషన్లు, బస్టాండ్‌లు సైతం వరద నీటిలో చిక్కడంతో రవాణా వ్యవస్థ కూడా స్తంభించి పోయింది. కన్నీటి వరదలో జనం జారిపోతున్నారు.

**వరంగల్, కరీంనగర్, నల్లగొండ, ఆదిలాబాద్, నిజామాబాద్, ఖమ్మం, మరికొన్ని జిల్లాల్లో అత్యంత విషాదకర పరిస్థితి**

- పలువురు గల్లంతు, ముగ్గురు మృతి
- జల దిగ్బంధంలో మోరంచపల్లి
- సాయం కోసం ఆర్తనాదాలు
- రంగంలోకి ఆర్మీ హెలికాప్టర్లు
- ట్రాక్‌లు మునగడంతో రైళ్లు రద్దు
- ముంపులో గ్రామాలు, కాలనీలు



గురువారం జయశంకర్ జిల్లా మోరంచపల్లిలో హెలికాప్టర్ ద్వారా సహాయక చర్యలు

**హైదరాబాద్, జూలై 27, ప్రభాతవార్త:** అతి భారీవర్షాలు, వరదలు తెలంగాణను అల్లకల్లోలం చేస్తున్నాయి. పలు గ్రామాలు, ఏజెన్సీ గూడేలు జల దిగ్బంధంలో కొట్టుమిట్టాడుతున్నాయి. కాలనీలు, లోతట్టు ప్రాంతాలు చెరువులను తలపిస్తున్నాయి. జల విలయంతో పలువురు ≫2

## జలదిగ్బంధంలో ఓరుగల్లు

2లో

## వనమాకు హైకోర్టులో మళ్లీ చుక్కెదురు

ఎన్నిక చెల్లదంటూ ఇచ్చిన తీర్పు నిలిపివేతకు నిరాకరణ 3లో

## అమిత్‌షా తెలంగాణ పర్యటన వాయిదా

2లో




ప్రవేశపెడుతున్నాము ఎల్ఐసి వారి
ధన్ వృద్ధి
UIN: 512N362V01 | Plan No.: 869
నాన్-లింక్డ్, నాన్-పార్టిసిపేటింగ్, ఇండివిడ్యువల్, సేవింగ్స్, లైఫ్ ఇన్సూరెన్స్ ప్లాన్
సింగిల్ ప్రీమియం ప్లాన్
గ్యారంటీడ్ అడిషన్‌లతో స్థిరమైన వృద్ధి కోసం
పాలసీ వ్యవధి ఎంచుకునే ఆప్షన్ (10/15/18 సంవత్సరాలు)
అనేక ప్రయోజనాలు
బీమా సొమ్ము ఎంచుకునే ఆప్షన్‌లు (ట్యాబులర్ ప్రీమియానికి 1.25 రెట్లు లేదా 10 రెట్లు)
ఆన్‌లైన్‌లో కూడా లభిస్తోంది: డౌన్‌లోడ్ చేసుకోండి ఎల్ఐసి మొబైల్ యాప్ LIC digital | సందర్శించండి: licindia.in
మా వాట్సాప్ నం. 8976862090 'Hi' చెప్పండి
కాల్ సెంటర్ సర్వీసు (022) 6827 6827
వివరాల కొరకు, మీ ఏజెంట్‌ని/సమీపంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచిని సంప్రదించండి/ సందర్శించండి www.licindia.in లేదా 56767474కి మీ నగరం పేరు ఎస్ఎంఎస్ చేయండి.
మమ్మల్ని ఫాలో అవ్వండి: LIC India Forever | IRDAI Regn No.: 512
LIC లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా LIFE INSURANCE CORPORATION OF INDIA
ప్రతి క్షణం మీకు తోడుగా
LIC/P/2023-24/03/Tel



IGBC
Partner State
CII Confederation of Indian Industry

India's First GREEN PROPERTY SHOW
Exhibiting IGBC Certified Projects

IGBC GREEN PROPERTY SHOW



Inauguration by
Sri. K T RAMA RAO
Hon'ble Minister for MA & UD, Industries & Commerce, IT, E&C, Government of Telangana

28, 29 & 30 JULY 2023
HITEX EXHIBITION CENTRE, HITEC CITY, HYDERABAD
TIME: 10 AM - 8 PM ENTRY FREE

UNLOCK THE CHANGE
BY OWNING A GREEN HOME

Visit & Choose
from the widest range of Green Homes
• Apartments • Villas • Gated Communities


Principal Exhibitors: APARNA, HONER HOMES, 360LIFE, VASAVI GROUP
Platinum Exhibitors: CYBERCITY, pooja, RAJAPUSHPA, RAMKY, re Sustainability
Expo Hall - 3 Presented by PRANAVA GROUP
Expo Hall - 1 Presented by technopoints
Diamond Exhibitors: ARK Group, MY HOME GROUP, NSL INFRATECH, organo, SATTVA, SHANGRILA
Gold Exhibitors: ALEKHYA HOMES, EIPL, giridhari Homes, ICICI Bank, POULOMI, prosperiti, RV NIRMAAN, SAINT-GOBAIN, TRANQUILLO, VIJAYAKALPA

www.igbc.in | 70086 38406 | www.greenpropertyshow.com



కడెం ప్రాజెక్టు వద్ద వరద ఉధృతిని పరిశీలిస్తున్న మంత్రి ఇంద్రకరణ్

# కన్నీటి వరద



రంగంలోకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు

బిక్కుబిక్కు మంటూ నరకయాతన పడిన గ్రామస్తులు

పర్యవేక్షించిన కలెక్టర్, ఎస్పీ, ఎమ్మెల్యే

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో దెబ్బతిన్న రోడ్డు

# నీట మునిగిన మోరంచపల్లి

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో వానలు, వరదలు ముంచెత్తాయి. కుండపోత వర్షంతో జనాలు ఉక్కిరి బిక్కిరి అయిపోయారు. జిల్లాలోని భూపాలపల్లి మండలం మోరంచపల్లి గ్రామాన్ని మోరంచవాగు చుట్టి అతలాకుతలం చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా వరద వచ్చింది. గ్రామస్తులు ప్రాణాలు కాపాడుకునేందుకు ఇండ్ల స్లాబులు, స్తాబులు, చెట్లపైకి ఎక్కారు. రెస్క్యూ, అగ్నిమాపక రెస్క్యూ సిబ్బంది చేరుకొని వరదల్లో చిక్కుకున్న సుమారు 200మందిని బోటు సహాయంతో సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు. వారికి కావాల్సిన ఆహారాన్ని, మంచినీటిని అధికార యంత్రాంగం సమకూర్చింది. అదేవిధంగా జిల్లాలోని కాటారం మండలం గంగారం గ్రామంలో మానేరు వాగులో రైతులు చిక్కుకు పోగా వారిని డ్రోన్ ద్వారా కాటారం డీఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి, కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావులు గుర్తించి వారిని బోటు ద్వారా సురక్షిత ప్రాంతాలకు తరలించారు. దీంతో పోలీసు అధికారులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. మోరంచవాగు మూలంగా గ్రామస్తులు వరదలో చిక్కుకున్న విషయంపై రంగంలోకి ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ హెలికాప్టర్లు దిగాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చొరవతో వరదల్లో చిక్కుకున్న వారికి సహాయం అందించింది. హెలికాప్టర్లు మోరంచపల్లి గ్రామం మీదుగా చుట్టూ మట్టి పైనుంచి సమీక్షించారు. తదుపరి చిట్యాల మండలం నైనపాక గ్రామ శివారులో మోరంచవాగు బ్రిడ్జి నిర్మాణం కోసం వచ్చిన బీహార్‌కు చెందిన ఆరుగురు కూలీలను రక్షించారు. టేకుమట్ల మండలంలో నిర్మించిన చలివాగు వంతెన వరద ఉధృతికి కూలిపోయింది. మోరంచవాగు పరిస్థితిని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా, ఎస్పీ కరుణాకర్, ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి దంపతులు ఎప్పటికప్పుడు పరిశీలించారు. రెవెన్యూ, పోలీస్, పంచాయతీ అధికారులను ఎప్పటికప్పుడూ అప్రమత్తం చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పకడ్బంది చర్యలు తీసుకున్నారు. డీపీఓ ఆశాలత, డీఎస్పీ రాములు, సిఐ రాంనరసింహారెడ్డి. ఆర్ఐ ప్రదీప్ తదితరులు రక్షణ చర్యల్లో పాల్గొన్నారు.



యాద్రాద్రి జిల్లాలో కోతకు గురైన చెరువు



వరద నీటితో చెరువులా మారిన కాజీపేట రైల్వే ట్రాక్

≫ గల్లంతు కాగా, జీవాలు సైతం మృత్యువాత పడుతున్నాయి. మహబూబాబాద్ జిల్లాలో వాగు దాటుతుండగా, ఉధృతంగా వరద నీరు రావడంతో ఇద్దరు అన్నదమ్ములు మృతి చెందారు. కోరుట్లలో వర్షాలకు నాని బాత్రూం గోడ కూలడంతో విజేత (29) అనే మహిళ మృతి చెందింది. మోరంచపల్లి తదితర గ్రామాలు పూర్తిగా వరద ముంపునకు గురయ్యాయి. హెలికాప్టర్‌తో సహా ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు రంగంలోకి దిగినా బాధితులను కాపాడే ప్రయత్నాలు చేస్తున్నారు. చివరకు సైన్యం సహాయం కోసం రాష్ట్ర సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. భారీ వర్షాల కారణంగా ట్రాక్‌పై భారీగా వరద నీరు చేరడంతో హసన్‌పర్తి, కాజీపేట్, మహబూబాబాద్ కల్వర్ట్ తదితర ప్రాంతాల్లో రైల్వే రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. దీంతో దక్షిణ మధ్య రైల్వే సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ రైలు రద్దు చేయడంతో పాటు, మరో మూడు రైళ్లను దారి మళ్లించారు. భారీ వర్షాలకు హైదరాబాద్ రాజేంద్రనగర్ హైదర్‌గూడలో రెండు ఇళ్లు కుప్పకూలాయి. సంగారెడ్డి జిల్లా కంది మండలం చిద్రుప్పలోని పెద్ద చెరువులో కృష్ణ (30) అనే యువకుడు గల్లంతయ్యారు. భూపాలపల్లి జిల్లా మోరంపల్లి గ్రామం జల దిగ్బంధంలో కొట్టుమిట్టాడుతోంది. పలువురు ఇళ్లు, డాబాలు, చెట్లు ఎక్కి ప్రాణాలు కాపాడుకుంటున్నారు. తినడానికి తిండి లేక ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని కాలక్షేపం చేస్తున్నారు. వారిని సురక్షిత ప్రాంతానికి తరలించేందుకు అధికారులు ప్రయత్నం చేస్తున్నారు. ఇక్కడ వందలాది గల్లంతయ్యారు. మోరంచపల్లిలో సహాయక చర్యల కోసం హెలికాప్టర్‌ను వినియోగిస్తున్నారు. సహాయక చర్యల్లో సాధారణ హెలికాప్టర్ల సేవలు వినియోగించుకోవడం కష్టతరమవుతున్న నేపథ్యంలో సైన్యం సహాయాన్ని తీసుకోవాలని రాష్ట్ర సర్కార్ నిర్ణయించింది. భూపాలపల్లి జిల్లాలో కుండపోత వర్షాలకు మానేరు తదితర వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. మానేరు వరద ఉధృతికి గంగారం వద్ద పంట పొలాల్లో ముగ్గురు వ్యక్తులు వరద ముంపులో చిక్కుకుపోయారు. ట్రాక్టర్లను తీసుకొచ్చేందుకు వెళ్లి వరద నీటిలో చిక్కుకున్నారు. వరంగల్ జిల్లాలో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలకు వాగులు, వంకలు, చెరువులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. చెరువు మత్తడి చూసేందుకు వెళ్లిన బాలుడు గల్లంతయ్యాడు. తిర్మలాయపల్లి చెరువు వరద ప్రవాహంలో బాలుడు వరద ప్రవాహంలో చిక్కుకున్నాడు. ప్రవాహంలో కొట్టుకుపోతున్న బాలుడిని గ్రామస్తులు ఎట్టకేలకు కాపాడారు. నిర్మల్ జిల్లాలో భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. జీఎన్ఆర్ తదితర కాలనీలు వరద ముంపులో కొట్టుమిట్టాడుతున్నాయి. లక్ష్మణచందా మండలంలో ఉధృతంగా కకాపూర్ వాగు ప్రవహిస్తుండటంతో స్థానికులు ఆందోళన చెందుతున్నారు. భువనగిరి జిల్లాలో కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షాలతో పలు ప్రాంతాల్లో మూసీతో పాటు, వాగులు, వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. భీమలింగం వద్ద లో లెవెల్ వంతెన పై నుండి మూసీ ప్రవహిస్తోంది. మూసీ నది ఉధృతికి రాకపోకలు పూర్తిగా బంద్ అయ్యాయి. ఇక బీబీనగర్ మండలంలో చిన్నేటి వాగు పొంగిపొర్లుతోంది. మోటకొండూరు మండలం అమ్మనబోలు వాగులో కాజ్‌వేపై నుండి నీరు వెళుతుండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హన్మకొండ జిల్లాలోని కటాక్షపూర్ చెరువు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో ములుగు జాతీయ రహదారిపై రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ఉధృతికి పోలీసులు వాహనాల రాకపోకలను నిలిపివేశారు. అలాగే పరకాల చలివాగు సైతం తీవ్ర రూపంలో ప్రవహిస్తోంది. నిజామాబాద్ జిల్లాలో జలాల్‌పూర్ వద్ద గల వంతెన వరద ఉధృతికి కొట్టుకుపోయింది. నిజామాబాద్ జిల్లా సిరికొండ జలదిగ్బంధంలో కొట్టుమిట్టాడుతోంది. అలాగే కమ్మర్‌పల్లి పోలీస్ స్టేషన్ నీట మునిగింది. వేల్పూర్ మండలం పడిగెల చెరువుకు కూడా గండిపడటంతో స్థానికులు భయభ్రాంతులకు గురవుతున్నారు. జిల్లాలోని ఆర్మూర్ మండలం పడిగెల చెరువుకు గండి పడటంతో ఆర్మూర్ నుండి జగిత్యాల మధ్య రాకపోకలకు అంతరాయం కలిగింది. జక్రాన్‌పల్లి చెరువు అలుగు పారడంతో సుద్దులం, కోరట్‌పల్లి, మైలారం మీదుగా దర్పల్లికి రాకపోకలను నిలిపివేశారు. కామారెడ్డి జిల్లా బీబీపేట్ మండలంలో ఎడ్లకట్ట వాగ ఉధృతంగా ప్రవహిస్తోంది. కల్వర్టు పొంగి ప్రవహిస్తుండడంతో అక్కడ రైల్వే సిబ్బంది పహారా కాస్తున్నారు. సూపర్ ఫాస్ట్ రైళ్లను సైతం 30 కిలో మీటర్ల వేగంతో నెమ్మదిగా పంపిస్తున్నారు. వర్షాలకు మెదక్ నుండి ఎల్కతుర్తి వెళ్లే దారి ప్రమాదకరంగా మారింది. దీంతో మెదక్, అక్కన్నపేట్, రామాయంపేట్ వెళ్లే రాకపోకలను నిలిపివేశారు.

# జలదిగ్బంధంలో ఓరుగల్లు

**నదులను తలపిస్తున్న కాజిపేట రైల్వేస్టేషన్**

**హన్మకొండ, వరంగల్ బస్టాండులు**

**బిక్కు బిక్కుమంటున్న నగర ప్రజలు**

**ప్రభాతవార్త- హన్మకొండ:** గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల తాకిడికి వరంగల్, హన్మకొండ, ఖాజీపేట ట్రీసిటి జలమయం అయింది. అధికార యంత్రాంగం సహాయ చర్యలు చేపట్టినప్పటికి ఫలితం మాత్రం శూన్యంగా కనిపిస్తుంది. గత వారం రోజులుగా కురుస్తున్న వర్షపు నీటితో పాటు వరదవు నీరు తోడవ్వడంతో నాలాలు ఉప్పొంగి డ్రైనేజి వ్యవస్థ దెబ్బతిని రోడ్లన్ని నదుల్లా ప్రవహించి వందల కాలనీలు నీటమునగడంతో వందల కోట్లలో అపార నష్టం వాటిల్లగా జలద్రిగ్బందంలో చిక్కిన నగర ప్రజలు లోతట్లు ప్రాంతాల వాసులు కట్టుబట్టలతో తమ ఇండ్లలోని వస్తువులను ఇండ్లను వదిలి ఆవాస కేంద్రాలకు, పునరావాస కేంద్రాలకు కట్టుబట్టలతో వచ్చి ఆహారం కోసం వచ్చి ఆకలితో అల్లాడుతున్నారు. గురువారం ఉదయం హన్మకొండ అలంకార్ టాకీస్ ప్రాంతంలో వర్షానికి తెగిపడిన విద్యుత్ వైర్ తగిలి ఒకరు మరణించడంతో వరంగల్ నగరంలో పాత పెంకుటిల్లు కూలి మరొకరు మరణించారు. కాజిపేట రైల్వేస్టేషన్, హన్మకొండ బస్టాండ్, వరంగల్ బస్టాండ్ జలమయం కాగా ప్రయాణికులు లేక వెలవెలబోతుంది. హన్మకొండ, వరంగల్, ఖాజీపేటలను కలిపే లింక్ రోడ్లు తెగి రోడ్లపై సముద్రాన్ని తలపిస్తూ నీరు ప్రవహిస్తుండటంతో ఓరుగల్లు నగరమంతా ఎక్కడ చూసినా నదులను తలపించే విధంగా నీరు ప్రవహిస్తుంటుంది. కొన్ని కాలనీల్లో వర్షానికి విద్యుత్, వైర్లు తెగిపోవడంతో గత రెండు రోజుల నుండి నగరంలోని కాలనీలు అందకారంలో ఉన్నాయి. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం నగరంలోని పలు ప్రాంతాలను సందర్భించి బాదితులను ఓదార్చి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు.

## SINGAM KUIL VIOLET THURSDAY

DrawDate on:27/07/23

DAY - SINGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 679579
2nd Prize Rs.7000/- 09338
3rd Prize Rs.3500/-
04916 27887 43260 52055 63444
64974 74433 75112 78638 98051
4th Prize Rs.200/-
0564 1552 2219 3106 6896 7925 7988
8485 8741 8913
5th Prize Rs.100/-
0714 0741 2028 3366 4279 5789 6121
6132 7298 9541
6th Prize Rs.50/-
0207 1623 3202 4458 5843 7388 9031
0214 1772 3284 4638 5992 7757 9091
0237 2313 3328 4774 6164 7835 9482
0304 2481 3344 4867 6215 7920 9497
0457 2505 3402 4970 6225 8006 9514
0519 2606 3436 5101 6310 8177 9666
0526 2640 3534 5145 6365 8181 9697
0695 2860 3595 5176 6494 8303 9724
0710 2869 3655 5296 6679 8315 9795
0874 2926 3668 5359 6795 8414 9958
0904 2937 3789 5437 6903 8528
1063 2939 3839 5464 6921 8591
1150 2976 3876 5498 7061 8739
1250 3023 3949 5552 7133 8796
1320 3142 4072 5600 7169 8859

DAY - KUIL SERIES Dr No:197
1st Prize Rs.100000/- 147992
2nd Prize Rs.7000/- 92314
3rd Prize Rs.3500/-
07705 22239 25512 26076 38490
44377 57982 58555 67077 67431
4th Prize Rs.200/-
0692 3608 4524 4982 5387 7372 7512
8015 8082 9326
5th Prize Rs.100/-
1099 2909 4685 5242 6104 7281 7761
8267 9095 9491
6th Prize Rs.50/-
0056 1790 3896 5260 6582 7671 9010
0165 1854 3993 5267 6818 7748 9021
0367 2246 4024 5464 6839 7867 9037
0537 2295 4037 5493 6904 7919 9492
0768 2312 4256 5510 6928 8118 9547
0784 2480 4322 5584 6982 8259 9555
1113 2630 4351 5631 6994 8471 9612
1172 2847 4519 5796 7096 8479 9674
1238 3060 4694 5887 7112 8558 9772
1274 3104 4968 5939 7148 8638 9822
1275 3159 4976 6003 7179 8798
1339 3193 5081 6009 7272 8866
1502 3266 5178 6139 7367 8926
1578 3389 5196 6189 7461 8955
1689 3429 5228 6418 7610 9003

## ROSA DEAR PLATINUM THURSDAY

DrawDate on:27/07/23

DAY - ROSA SERIES Dr No:197
1st Prize Rs.100000/- 838741
2nd Prize Rs.7000/- 97405
3rd Prize Rs.3500/-
12537 19422 19500 36040 38536
49589 50560 53700 87932 93613
4th Prize Rs.200/-
1730 2219 3288 4776 6701 7463 8174
8456 9396 9764
5th Prize Rs.100/-
2398 3483 4423 4936 5740 6572 6945
7780 8726 9653
6th Prize Rs.50/-
0105 1564 2669 4518 5994 7081 8959
0120 1662 2690 4859 6082 7111 9041
0150 1688 2971 5096 6132 7174 9124
0185 1721 3020 5105 6212 7225 9389
0269 1817 3211 5173 6229 7511 9429
0325 1825 3216 5252 6265 7605 9636
0357 1850 3264 5345 6279 7810 9677
0427 1869 3266 5461 6328 7933 9718
0430 1898 3540 5575 6536 8290 9897
0489 1930 3547 5625 6679 8309 9907
0608 2060 3556 5717 6780 8388
0716 2309 3797 5839 6843 8442
0830 2321 4003 5869 6864 8487
1007 2497 4025 5897 6930 8555
1195 2547 4138 5990 6956 8641

DAY - DEAR SERIES Dr No:197
1st Prize Rs.100000/- 516628
2nd Prize Rs.7000/- 84427
3rd Prize Rs.3500/-
08617 16245 17095 19267 71676
74370 78120 82598 97396 97939
4th Prize Rs.200/-
1896 2076 2425 4060 4134 5309 5876
6338 6589 7320
5th Prize Rs.100/-
0211 2218 3007 3187 5987 8001 8514
8863 8904 9125
6th Prize Rs.50/-
0081 1422 3093 4834 6206 7261 8837
0152 1623 3123 4954 6323 7266 8908
0194 1726 3129 5247 6378 7296 8952
0433 1789 3284 5268 6414 7404 9079
0516 1916 3371 5324 6463 7427 9092
0556 2051 3483 5414 6476 7468 9149
0594 2111 3651 5434 6601 7580 9184
0786 2367 3818 5566 6622 7587 9414
0801 2379 3979 5691 6644 7646 9609
0812 2413 4145 5754 6646 7671 9918
0869 2420 4190 5760 6672 8146
0892 2438 4405 5790 6750 8226
1100 2979 4514 5928 6890 8696
1151 2983 4623 6046 7058 8700
1366 3055 4641 6088 7243 8719

## THANGAM VAIRAM GAME THURSDAY

DrawDate on:27/07/23

DAY - THANGAM SERIES Dr No:197
1st Prize Rs.100000/- 429263
2nd Prize Rs.7000/- 71538
3rd Prize Rs.3500/-
11714 21185 23028 46085 48046
67795 71568 91353 93188 96779
4th Prize Rs.200/-
0184 0932 2211 2529 2640 4018 4490
6284 8569 8669
5th Prize Rs.100/-
2535 3601 4115 4155 4614 5494 5615
6005 7300 7610
6th Prize Rs.50/-
0050 1747 3522 4630 6145 7326 8715
0071 1772 3553 4678 6188 7432 8857
0166 1795 3650 4981 6267 7475 8865
0437 1916 3677 5050 6396 7589 9016
0691 2092 3749 5179 6437 7688 9032
0863 2100 3849 5191 6515 7744 9041
0946 2357 3919 5266 6692 7771 9132
0955 2874 3933 5282 6719 7828 9390
1190 2915 4011 5360 6773 7869 9875
1211 2924 4158 5446 6948 8081 9911
1288 3060 4222 5765 7076 8099
1319 3294 4233 5772 7166 8322
1461 3314 4282 5880 7213 8370
1502 3371 4392 5988 7216 8538
1574 3455 4462 5995 7262 8608

DAY - VAIRAM SERIES Dr No:56
1st Prize Rs.50000/- 376485
2nd Prize Rs.7000/- 86199
3rd Prize Rs.3500/-
03820 08102 08331 11007 26725
47204 48274 58418 62783 96551
4th Prize Rs.200/-
0733 1168 1966 2951 4954 7194 7786
8413 8596 9365
5th Prize Rs.100/-
0887 2309 3172 4057 4547 4818 5774
6146 6777 7139
6th Prize Rs.50/-
0005 1908 3115 5340 6540 8205 9585
0029 1934 3179 5404 6664 8261 9613
0159 2033 3386 5704 6722 8359 9614
0458 2067 3705 5724 6784 8527 9680
0574 2076 4007 5852 6978 8614 9684
0708 2275 4167 5867 7159 8635 9787
0737 2490 4312 5869 7241 8789 9791
0786 2626 4653 5879 7348 8866 9858
0797 2681 4656 5942 7439 8909 9866
0850 2701 4906 6088 7584 8922 9875
0853 2842 4910 6106 7695 8996
0991 2857 4955 6129 7717 8997
1004 2873 4984 6246 7764 9041
1453 2877 5169 6348 7778 9100
1802 2908 5189 6526 7979 9368

## NALLANERAM MANI GAME THURSDAY

DrawDate on:27/07/23

DAY - NALLANERAM SERIES Dr No:197
1st Prize Rs.50000/- 684253
2nd Prize Rs.7000/- 96719
3rd Prize Rs.3500/-
18083 21274 25829 31474 38862
43141 45035 47428 65044 91246
4th Prize Rs.200/-
0003 1208 1849 2970 3075 3967 5022
7290 7863 9436
5th Prize Rs.100/-
1727 3433 3633 4018 6463 6952 7320
7962 9074 9660
6th Prize Rs.50/-
0077 1171 2945 5229 5869 7224 8870
0082 1413 2955 5280 5870 7277 8901
0191 1435 3093 5294 5891 7340 8927
0281 1491 3279 5331 6020 7529 8929
0355 1694 3294 5371 6058 7695 9030
0358 1996 3711 5401 6291 7851 9075
0461 2056 3718 5458 6341 8105 9126
0485 2161 3942 5469 6431 8124 9219
0757 2341 4093 5481 6564 8144 9574
0761 2359 4237 5608 6802 8150 9841
0870 2372 4252 5730 6811 8352
0906 2412 4500 5779 6835 8672
0922 2551 4711 5843 6894 8707
1093 2740 4839 5848 7172 8763
1120 2746 5110 5868 7198 8803

DAY - MANI SERIES Dr No:56
1st Prize Rs.50000/- 578860
2nd Prize Rs.7000/- 30666
3rd Prize Rs.3500/-
08334 21119 44331 47901 50460
91828 94245 96152 97621 98485
4th Prize Rs.200/-
0177 1606 3192 3216 3734 4026 4543
8386 8687 9682
5th Prize Rs.100/-
0763 0779 0930 1549 2860 3314 5822
8320 8376 9803
6th Prize Rs.50/-
0081 1197 2066 3707 5029 7149 9045
0107 1231 2078 3728 5218 7293 9099
0218 1286 2298 3755 5221 7401 9390
0221 1321 2478 3758 5313 7687 9455
0244 1376 2511 3787 5552 7926 9528
0295 1389 2615 3994 5581 8005 9572
0349 1521 2642 4199 5667 8129 9839
0525 1522 2791 4223 5930 8315 9895
0733 1584 2949 4354 6513 8349 9971
0857 1618 3205 4773 6575 8477 9997
0868 1689 3226 4775 6583 8542
1019 1865 3234 4788 6695 8608
1129 1980 3350 4836 6832 8628
1161 1987 3380 4872 7009 8778
1192 2052 3502 4956 7127 8876

## KUMARAN VISHNU FIRE THURSDAY

DrawDate on:27/07/23

DAY - KUMARAN SERIES Dr No:197
1st Prize Rs.50000/- 333704
2nd Prize Rs.7000/- 57811
3rd Prize Rs.3500/-
37333 38714 49267 50589 55726
58402 73507 75613 84198 96969
4th Prize Rs.200/-
0385 5619 5894 6708 7220 7261 7346
7860 8267 8407
5th Prize Rs.100/-
2215 2569 4004 5399 5646 5908 7330
8740 8775 9671
6th Prize Rs.50/-
0062 1158 2796 4441 5657 7508 9496
0075 1190 2815 4476 5798 7644 9497
0175 1252 3047 4487 5892 8046 9542
0226 1278 3215 4561 5959 8053 9670
0314 1314 3240 4570 6052 8324 9673
0380 1492 3284 4707 6122 8381 9699
0415 1563 3299 4836 6337 8460 9807
0421 1680 3324 4891 6444 8498 9912
0430 1730 3400 5197 6676 8726 9914
0436 1768 3550 5241 6761 8851 9934
0465 1877 3866 5268 7227 9108
0518 2017 3926 5288 7262 9161
0598 2055 3984 5309 7284 9243
0764 2514 4087 5459 7370 9309
0934 2741 4177 5576 7502 9434

DAY - VISHNU SERIES Dr No:197
1st Prize Rs.50000/- 234417
2nd Prize Rs.7000/- 67206
3rd Prize Rs.3500/-
05395 16233 35526 45517 47302
55180 67159 76650 89266 98542
4th Prize Rs.200/-
0084 0456 1912 2626 3539 3679 4617
8500 9854 9925
5th Prize Rs.100/-
0271 0722 1419 1995 2969 4870 6166
7463 8187 8255
6th Prize Rs.50/-
0075 2039 3323 5183 6504 7642 8965
0301 2203 3455 5190 6606 7650 9048
0339 2241 3617 5392 6609 7712 9153
0399 2262 3623 5503 6828 7899 9213
0464 2322 3692 5521 6958 7913 9561
0650 2456 3752 5573 7039 7969 9628
0783 2506 3876 5665 7045 8090 9647
0883 2569 4002 5711 7158 8092 9685
1042 2695 4032 5823 7241 8232 9802
1214 2832 4063 5931 7303 8443 9966
1326 2837 4127 5949 7375 8487
1375 2953 4370 5955 7402 8613
1470 3040 4747 6228 7481 8674
1553 3153 4774 6413 7530 8836
1836 3318 4989 6428 7542 8903

## SWARNALAXMI LION SILVER THURSDAY

DrawDate on:27/07/23

SWARNALAXMI SERIES Dr No:197
1st Prize Rs.50000/- 351210
2nd Prize Rs.7000/- 84840
3rd Prize Rs.3500/-
16274 27548 38410 38744 49323
51645 62827 73710 84549 95425
4th Prize Rs.200/-
1134 1756 3610 3918 6491 8462 8900
8947 9064 9769
5th Prize Rs.100/-
0636 1444 1746 1793 3857 4501 4538
5430 7712 8239
6th Prize Rs.50/-
0028 2042 3437 4708 6480 7584 8936
0036 2077 3616 4710 6515 7636 9143
0294 2097 3693 4813 6547 7680 9147
0475 2148 3728 5135 6695 7971 9461
0935 2243 3843 5435 6890 7992 9471
1024 2251 3866 5512 6903 8019 9507
1078 2449 3915 5616 6944 8181 9699
1305 2563 3923 5650 6974 8250 9760
1362 2584 4265 5675 7045 8299 9848
1393 2708 4269 5704 7228 8304 9945
1518 2978 4377 5782 7267 8403
1549 3001 4513 5793 7337 8506
1596 3268 4599 5872 7388 8748
1679 3335 4680 6374 7441 8763
1842 3336 4692 6419 7528 8832

DAY - LION SERIES Dr No:56
1st Prize Rs.50000/- 672912
2nd Prize Rs.7000/- 94743
3rd Prize Rs.3500/-
15472 26487 37822 48457 48700
59232 59767 61729 72415 83660
4th Prize Rs.200/-
2756 3095 3733 5028 6999 7153 7434
7782 8423 9376
5th Prize Rs.100/-
0707 0987 3865 6379 6681 8129 8987
9007 9683 9724
6th Prize Rs.50/-
0018 1596 3141 4790 6815 8166 9282
0055 1605 3193 4796 6947 8201 9367
0190 1645 3207 4840 7146 8257 9394
0235 1649 3260 5086 7177 8321 9422
0274 1721 3322 5183 7180 8345 9482
0297 1733 3742 5577 7186 8404 9521
0335 1851 4060 5738 7221 8724 9786
0489 1874 4289 6102 7509 8896 9842
0495 1875 4293 6136 7560 8926 9853
0546 2192 4316 6141 7603 8958 9995
0878 2417 4504 6142 7621 9003
0913 2454 4606 6207 7714 9161
0962 2556 4628 6567 7867 9170
1204 2757 4667 6585 7893 9192
1312 2816 4759 6768 8061 9213

# విద్యాసంస్థలకు నేడు కూడా సెలవు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై27:** తెలంగాణలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ,అతిభారీ వర్షాల నేపథ్యంలో విద్యాసంస్థలకు ప్రభుత్వం శుక్రవారం కూడా సెలవును ప్రకటించింది. ఇందుకు సంబంధించి తక్షణమే ఉత్తర్వులు జారీ చేయాలని మంత్రి సబితాని సిఎం కెసిఆర్ ఆదేశించారు.

మరో రెండు రోజుల పాటు వర్ష సూచన ఉందని వాతావరణ శాఖ హెచ్చరించిన నేపథ్యంలో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఇప్పటికే అన్ని విద్యాసంస్థలు బుధ,గురువారాలు సెలవు ప్రకటించాయి. తాజాగా ఆ సెలవులను శుక్రవారం వరకూ పొడిగించారు.

# అమిత్‌షా తెలంగాణ పర్యటన వాయిదా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూలై27:** కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా తెలంగాణ పర్యటన వాయిదా పడింది. భారీ వర్షాల కారణంగా ఆయన రాష్ట్ర పర్యటనను వాయిదా వేసినట్లు పార్టీ శ్రేణులు తెలిపాయి. తిరిగి ఆయన పర్యటన ఎప్పుడు ఉంటుందో పార్టీ త్వరలో వెల్లడించే అవ కాశం ఉంది. ఇం తకు ముందు ప్రకటించిన దాని ప్రకారం, ఈ నెల 29న అమిత్ షా తెలంగాణకు రావాల్సి ఉంది. అయితే రాష్ట్రంలో కొన్ని రోజు లుగా భారీ వర్షాలు కురుస్తుండటంతో ఆయన పర్యటన వాయిదా పడింది.



గురువారం సిరిసిల్లలో జలమయమైన రోడ్లు

# తెగిపోయిన బోనాల చెరువు

**సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త:** జిల్లాలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో వాగుల వంకలు పోంగి పొర్లుతున్నాయి. భారి వర్షాలతో లోతట్టు ప్రాంతాలు జలమయంగా మారాయి. జిల్లా కేంద్రంలో వర దలతో లోతట్టు ప్రాంతాలు జలయమయం కాగా ఇండ్లలోకి నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందు లకు గురియ్యారు. ఎగువ మానేరు జలాశయం నిండి ఉదృతంగా ప్రవహిస్తుండడంతో మానేరు నది ప్రరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. వెములవడా మూల వాగు జోరుగా ప్రవహిస్తుంది. భారి వర్షాలు కురుస్తుడంతో జిల్లాలో పలు చోట్ల రోడ్లు తెగి పోయి రాక పోకలు బంద్ అయ్యాయి. అతి భారీ వర్షం కారణంగా ఏ క్షణంలోనైన మద్యమానేరు గేట్లు ఎత్తి వేయ డం జరుగుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బోనాల చెరువు తెగిపోవడంతో సిరిసిల్లలోని వేంకంపేట, అశోక్‌నగర్, సంజీవయ్యనగర్, అంబిక నగర్, పద్మనగర్, పాత బస్టాండ్, అటో నగర్ ప్రాంతాలన్ని జలదిగ్బందం కావడంతో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతలకు పోలీస్ అధికారులు, రెవెన్యూ అదికారులు తరలించడం జరుగుతుంది. ప్రజలందరు అత్యవసరం సమయంలో బయటకు రావాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ప్రజలకు విజప్తి చేశారు. జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలకు లోతట్టు ప్రాంతాలలో జిల్లా పోలీసుల యంత్రంగం ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలిస్తున్నారు. నర్మాల ఎగువ మానేరు నీటి ఉదృతంగా ప్రవహించడంతో రోడ్డు మార్గలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారు. మానేరు పరివాహక ప్రాంతాలలో ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని అన్నారు. బోనాల చేరువు తెగిపోవడంతో జిల్లా ఎస్పి అఃల్ మహాజన్ ట్రాక్టర్‌పై వెళ్లి క్షేత్ర స్థాయిలో పరిశీలిస్తున్నారు.



నల్లగొండ జిల్లాలోని కేతేపల్లి ప్రాజెక్టు వద్ద వరద ఉధృతి

# మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద

**కేతేపల్లి, జులై 27, ప్రభాతవార్త:** ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ తర్వాత పెద్దదైన మూసీ ప్రాజెక్టుకు భారీగా వరద వచ్చి చేరుతుంది. హైదరాబాద్, భువనగిరి, ఆలేరు, జనగాం తదితర ప్రాంతాలలో భారీగా మెరిసిన వర్షానికి ప్రాజెక్టుకు వరద తాకిడి పెరిగింది. దాంతో ప్రాజెక్టు అధికారులు 8 క్రస్ట్ గేట్లను 5ఫీట్ల మేర లేపి నీటిని నదిలోకి వదులుతున్నారు. ప్రాజెక్టు ప్రస్తుతం ఇన్‌ఫ్లో 25489 ఉండగా అవుట్‌ఫ్లో 25489 క్యూసెక్కులు గేట్ల ద్వారా 25207 క్యూసెక్కులను కుడి ఎడమ కాలువల ద్వారా 282 క్యూసెక్కులను మొత్తం 25489 క్యూసెక్కుల నీటి విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు నీటిమట్టం 645 అడుగులు కాగా 642.30 ఫీట్లు నీటి మట్టం ఉండేలా చూస్తున్నామని ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్యం 4.46 టియంసి ఉండగా ప్రస్తుతం 3.89 టిఎంసిల నీటి నిల్వ ఉంటుందని డ్యామ్ అధికారులు వివరించారు.

## వారం - వర్జ్యం

**28-7-2023 శుక్రవారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, అధిక శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె పుష్యమి

దశమి ఉ.09-22; అనూరాధ రా.09-02

వర్జ్యం రా.02-30 ల 04-03

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**వృషభం:** బంధు, మిత్రులను కలుసుకుంటారు. పనులు పూర్తవుతాయి.

**మిథునం:** రుణాలు మంజూరవుతాయి. కుటుంబ సమస్యలు పరిష్కారం.

**కర్కాటకం:** పేరు ప్రతిష్టలు లభిస్తాయి. ఉద్యోగులకు పదోన్నతి లభిస్తుంది.

**సింహం:** వృత్తి రంగాల్లోని వారికి బాగుంటుంది. విద్యార్థులకు విజయం.

**కన్య:** సామాన్య ధన లాభం. విద్యార్థులకు ఉన్నత విద్యావకాశాలు లభిస్తాయి.

**తుల:** దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**వృశ్చికం:** వృథా కాలక్షేపం చేస్తారు. కుటుంబంతో ఉత్సాహంగా గడుపుతారు.

**ధనుస్సు:** వృత్తి వ్యవహారాలు సానుకూలంగా ఉంటాయి. ఆర్థికంగా బాగుంటుంది.

**మకరం:** సమస్యలు తీరి ప్రశాంతత లభిస్తుంది. శుభ వార్తలు వింటారు.

**కుంభం:** సాహస యాత్రలు చేస్తారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మీనం:** ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది.

-పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# వనమా వెంకటేశ్వరరావుకు హైకోర్టులో మళ్లీ చుక్కెదురు

## ఎన్నిక చెల్లదంటూ ఇచ్చిన తీర్పు నిలిపివేతకు నిరాకరణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** వనమా వెంకటేశ్వరరావుకు హైకోర్టులో మళ్లీ చుక్కెదురైంది. ఎమ్మెల్యేగా ఆయన ఎన్నిక చెల్లదంటూ ఇచ్చిన తీర్పు నిలిపివేతకు హైకోర్టు నిరాకరించింది. ఈమేరకు వనమా దాఖలు చేసిన మధ్యంతర పిటిషన్‌ను గురువారం కొట్టివేసింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు ఎన్నికల చెల్లదంటూ హైకోర్టు ఈ నెల 25న తీర్పు ఇచ్చిన సంగతి తెలిసిందే. తప్పుడు వివరాలతో వాస్తవాలను దాచి ఎన్నికల అఫిడవిట్ సమర్పించినందుకు ఆయనకు రూ. 5లక్షల జరిమానాతోపాటు పిటిషనర్ జలగం వెంకట్రావు కోర్టు ఖర్చులను కూడా చెల్లించాలని ఆదేశించింది. వెంకట్రావు 2018 డిసెంబర్ 12 నుంచి కొత్తగూడెం ఎమెల్యేగా కొనసాగుతారని ప్రకటించింది. 2018 ఎన్నికల్లో కొత్తగూడెం నుంచి కాంగ్రెస్ తరఫున పోటీచేసి గెలిచిన వనమా వెంకటేశ్వరరావు(అనంతరం కాలంలో ఆయన బిఆర్ఎస్‌లో చేరారు) ఎన్నికను రద్దు చేయాలని కోరుతూ టిఆర్ఎస్ తరఫున పోటీచేసిన జలగం వెంకట్రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ జి.రాధారాణి సుదీర్ఘ విచారణ చేపట్టి మంగళవారం 84 పేజీల తీర్పును వెలువరించారు. అయితే, ఈ తీర్పుపై స్టే ఇవ్వాలని బుధవారం వెంకటేశ్వరరావు లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టుకు వెళ్లేందుకు తనకు సమయం ఇవ్వాలని కోరారు. ఈ మేరకు అత్యవసర పిటిషన్‌పై బుధవారం వాదనలు విన్న న్యాయస్థానం... తీర్పును రిజర్వు చేసింది. తాజాగా ఆ తీర్పును నిలిపివేసేందుకు నిరాకరిస్తూ వనమా పిటీషన్‌ను కొట్టివేసింది.





గురువారం కురిసిన భారీ వర్షానికి హైదరాబాద్‌లోని మల్కాజిరిలో నీట మునిగిన కాలనీలు

# డేంజర్ జోన్‌లో కడెం ప్రాజెక్ట్

## చేతులెత్తేసిన అధికారులు, నాయకులు

## భయం గుప్పెట్లో 12 గ్రామాల ప్రజలు



**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** మొగులకు చిల్లి పడిందా అనే చందాన విస్తారంగా కురుస్తున్న వర్షాలకి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. ఎగువన ఇచ్చోడ, బోథ్, ఉట్నూర్ ప్రాంతాలలో ఎన్నడూ లేని విధంగా గరిష్ట స్థాయిలో వర్షం కురుస్తుంది. ఇన్‌ఫ్లో ఎక్కువ అవడం, నాలుగు గేట్లు మొరాయించడం, అవుట్ ఫ్లో తక్కువ ఉండ ం అనుకున్నంత నీటిని దిగువకు పంపించే ప్రయత్నం చేయలేకపోతున్నారు. కడెం ప్రాజెక్ట్ డేంజర్ జోన్‌లోకి వెళ్ళనుందా.? అవుననే సంకేతాలు కనిపిస్తుఆన్నాయి. ఇప్పటికే వాతావరణ శాఖ రెడ్ అల్టర్‌ను ప్రకటించింది. ఇదే స్థాయిలో గనుక ఎగువ ప్రాంతాలలో వర్షపాతం నమోదైతే కడెం ప్రాజెక్ట్‌కు ముప్పు తప్పదు. కొద్దిసేపటి క్రితమే మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ వరుణ్ రెడ్డి, ఎస్పీ ప్రవీణ్ కుమార్, ఎమ్మెల్యే రేఖాశ్యామ్ నాయక్ సందర్శించడం జరిగింది. ఇన్‌ఫ్లో ఎక్కువై డేంజర్ లేవల్‌కు చేరడంతో చేసేదేమీ లేక అక్కడి నుండి వెళ్లిపోయారు. నాయకులు ప్రభుత్వ అధికారులు సహాయక చర్యలు చేపట్టారు. ప్రజలే అప్రమత్తంగా ఉండి, లోతట్టు ప్రాంతాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని కోరారు. కడెం ప్రాజెక్ట్ లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలకు మరోసారి వణుకు పుట్టిస్తుంది. ప్రాజెక్ట్ దిగువన ఉన్న గ్రామాలు బిక్కుబిక్కుమంటూ గడపాల్సి న పరిస్థితి నెలకొంది. ఎగువ ప్రాంతాల నుంచి ప్రాజెక్ట్‌లోకి భారీగా వరద నీరు చేరడంతో జలాశయం పూర్తిస్థాయి నీటి మట్టానికి(700 అడుగులు) దాటిపోయింది. ప్రాజెక్ట్ పై నుంచి వరద పొంగిపొర్లుతుంది. ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కడెం పెద్దూరు మండల కేంద్రంలోని కడెం నారాయణ రెడ్డి ప్రాజెక్ట్‌కు వరద నీరు పోటెత్తడంతో రికార్డు స్థాయిలో 3లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుంది. ఉదయం 8 గంటలకు నీటిపారుదల శాఖ విడుదల చేసిన బులెటిన్ ప్రకారం ప్రాజెక్ట్‌కు 8,82,583 లక్షల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదైంది. నీటి నిల్వ సామర్థ్యం 7.60 టీఎంసీలకు గాను 8.324 టీఎంసీలకు చేరుకుంది. మొత్తం 18 గేట్లలో 14 గేట్లను ఎత్తి 2.36 లక్షల క్యూసెక్కుల మిగులు జలాలను దిగువకు వదులుతున్నారు. నాలుగు గేట్లు పనిచేయకపోవడంతో స్థానికులు, అధికారులు ఆందోళన చెందుతున్నారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి, ఖానాపూర్ ఎమ్మెల్యే ఎ.రేఖాశ్యామ్ నాయక్, కలెక్టర్ వరుణ్ రెడ్డిపరిస్థితిని పర్యవేక్షిస్తున్నారు. ఏడు గ్రామాల్లో నివసిస్తున్న 7వేల మందిని వీలైనంత త్వరగా పునరావాస శిబిరాలకు తరలించాలని ఇప్పటికే అధికారులను ఆదేశించారు. ప్రాజెక్ట్ పొంగిపొర్లడంతో దేవుని గూడెం, రాంపూర్, మున్యాల, గోదావరిఖని గ్రామాలు భయాందోళనకు గురువుతున్నాయి. గురువారం ఉదయం నెలకొన్న పరిస్థితి పరిశీలిస్తే ప్రాజెక్ట్‌కు మొత్తంగా 18 వరద గేట్లు ఉండగా అందులో నాలుగు గేట్లు తెరుచుకుకోకుండా ఇంకా మొరాయిస్తున్నాయి. ప్రస్తుతం 14 గేట్ల ద్వారా నీటిని వదులుతున్నా వచ్చే వరద నీరు భారీగా చేరడంతో గేట్ల పై నుంచి నీరు ప్రవహిస్తుంది.

### ఎల్లంపల్లికి పోటెత్తిన వరద

ఎగువ ప్రాంతం నుంచి మంచిర్యాల జిల్లాలోని ఎల్లంపల్లి జలాశయానికి భారీగా వరద నీరు వచ్చి చేరుతుంది. కడెం జలాశయం నుంచి 31,638 క్యూసెక్కులు, గోదావరి పరీవాహక ప్రాంతంలోని వాగులు వంకలు ఉప్పొంగి ఎల్లంపల్లిలోకి 1.21 లక్షల క్యూసెక్కుకల వరద నీరు వస్తుంది.

# పరవళ్లు తొక్కుతున్న వాగులు, వంకలు

## చేర్యాల నుంచి జనగాం; హన్మకొండ నుంచి సిద్ధిపేట దాకా రహదారులపై నిలిచిపోయిన వాహనాలు

## చెరువులను తలపిస్తున్న పంట పొలాలు..

## స్తంభించిన జనజీవనం

**సిద్ధిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** సిద్దిపేట జిల్లాలో ఎడతెరిపిలేకుండ కురుస్తున్న వర్షాలతో చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నిండు కుండాళ్ల దర్శనిమిస్తు జలపరవళ్లు తొక్కుతున్నాయి. చెరువులు, కుంటలు, చెక్ డ్యాంలు నిండి అలుగులు పారుతుండడంతో జనజీవనం పూర్తిగా స్తంభించిపోతుంది. చెరు వులు, కుంటలు అలుగులు పారుతుండడంతో జిల్లాలోని పలు రహదారులపై గ్రామాల రాకపోకలు నిలిచిపోయాయి. పంట పొలాల్లో వరద నీరు చేరతుం డంతో చెరువుళ్ల దర్శనమిస్తున్నాయి. భారీ వర్షాలతో వరి, పత్తి, కూరగాయల తోటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని రైతులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. వాగులు,వంకలు పొంగి పోర్లుతుండడంతో ఎలాంటి నష్టం జరగకుండ ఇటు పోలీసులు, అటు రెవెన్యూ అధికారులు తగు చర్యలు చేపడుతున్నారు. వాగులు ప్రవహించే దారుల్లో ప్రజలు అటు వైపు వెళ్లకుండా పోలీసులు దారులను మూసి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. చేర్యాల మండలం వీరన్నపేట స్టేజి వద్ద జనగాం-సిద్దిపేట వెళ్లే ప్రధాన రహదారిపై వరద ఉధృతికి కల్వర్టు కొట్టుకపోవడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించిపోయాయి. హన్నకొండ-సిద్దిపేట రహదారిపై కొహెడ మండలం బస్వాపూర్ వద్ద మోయతుమ్మెద వాగు గత నాలుగు రోజుల నుంచి ప్రవహిస్తుండడంతో రాకపోకలను పూర్తిగా నిలిపి వేసి ప్రమాద హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేసి అటు వైపు ఎవరూ వెళ్లకుండా పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. నంగునూర్ మండలం అక్కనపల్లి బ్రిడ్జిపై వాగు ప్రవహిస్తుండడంతో రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. దీంతో అక్కనపల్లి, ఘనపూర్, గట్లమల్యాల, కొండంరాజుపల్లి, ఖాతా తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. బెజ్జంకి ఎక్స్ రోడ్డు, దాచారం రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండడంతో రోడ్డును మూసి వేశారు. అలాగే మిరుదొడ్డి మండల పరిధిలోని కూడవెల్లి వాగు అలుగు పారుతుండడంతో ఘనపూర్-అల్వాల రోడ్డును మూసి వేశారు. హుస్నాబాద్ పట్టణంలో వరద నీరు వచ్చి చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఎవరు ప్రయాణం చేయొద్దని అధికారులు సూచిస్తున్నారు. జిల్లాలో బుధవారం ఉదయం నుంచి గురువారం ఉదయం వరకు 9.01 సెంటిమీటర్ల వర్షం కురువగా హుస్నాబాద్‌లో మండలంలో అత్యధిక వర్షపాతం నమో దైనట్లు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్ బస్వాపూర్ వద్ద పారుతున్న మోయతుమ్మెద వాగు పరిస్థితిని పరిశీలించి ఎలాంటి ప్రమాదాలు జరగకుండ తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదేశించారు. కాగా మంత్రి హరీశ్‌రావు సైతం జిల్లాలో వర్షం పరిస్థితిని ఎప్పటికప్పుడు అడిగి తెలుసుకుంటున్నారు.



వీరన్నపేట స్టేజి వద్ద జనగామ-సిద్దిపేట రహదారిపై కొట్టుకుపోయిన కల్వర్టు

# అప్రమత్తంగా నీటిపారుదల శాఖ

## నీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** తెలంగాణలో ఇటీవల కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర నీటి పారుదలశాఖ యంత్రాంగం అప్రమత్తంగా వుందని రాష్ట్రనీటిపారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజిత్‌కుమార్ తెలిపారు. అత్యధిక వర్షాపాతం నమోదు కావడంతో ఆదిలాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలో నీటి ప్రాజెక్టులకు వరద నీటి ప్రవాహం పెరుగుతుందని ఆయన తెలిపారు. రాష్ట్రంలో 19 ప్రాదేశిక ప్రాంతాలలో చీఫ్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో నీటి పారుదల శాఖ ఆపరేషన్ బృందాలు పనిచేస్తున్నాయనీ ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నాయని ఆయన తెలిపారు. కడెం ప్రాజెక్టుకు భారీ ఇన్‌ఫ్లో ఉందని గురువారం ఉదయంతో పోల్చితే తగ్గిందని పేర్కొన్నారు. మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి ప్రత్యక్షపర్యవేక్షణలో జిల్లాయంత్రాంగం కడెం వద్ద పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారని ఆయన వివరించారు.

భద్రాచలంలో వరదను కట్టడి చేయడానికి భారీ మోటర్లను పెట్టి తోడెస్తున్నారని రజత్ తెలిపారు. పోలవరం గేట్లు ఎత్తి వుంచాలని నిరంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో చర్చలు చేస్తున్నామని ఆయనతెలిపారు. రెండు హెలికాప్టర్లు కూడా సిద్దంగా వుంచామని రజత్ చెప్పారు.

మిషన్ కాకతీయ ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని 46వేల చెరువులు జలకళ సంతరించుకున్నాయని ఆయన పేర్కొన్నారు. కేవలం వందలోపు చెరువులకు గండ్లు పడ్డాయని ఆయన చెప్పారు.

# వర్షాలతో నిండుకుండలా లక్ష్మీనారాయణ చెరువు

## తూముకు మరమ్మతు పనులు: ఎస్ఇ

**ఘట్‌కేసర్, జులై 27, ప్రభాతవార్త:** మేడ్చల్ జిల్లా ఘట్‌కేసర్ మండలం ఎదులాబాద్ లక్ష్మినారాయణచెరువు తూముకు గురువారం ఇరిగేషన్ అధికారులు మరమ్మత్తు పనులు చేపట్టారు. భారీవర్షాలతో ఎరుమల్లెవాగు, నారాయణరావుచానల్ కాలువ ద్వారా వరదనీరు వచ్చి లక్ష్మినారాయణచెరువు పూర్తిగా నిండి అలుగు పారుతున్నది. చెరువు తూము పక్క నుంచి నీరు లీకేజ్ అవుతుందనే సమాచారంతో రాష్ట్ర నీటిపారుదలశాఖ ఎస్ఈ ఖాధర్‌ఖాన్ చేరుకొని తూమును పరిశీలించి తగిన మరమ్మత్తు పనులు చేయించారు. వర్షానికి సైతం లెక్కచేయకుండా అధికారులను అప్రమత్తం చేసి లీకేజ్ అయిన స్థలాన్ని గుర్తించి ఇసుక నింపిన బస్తాలను కూలీలతో వేసి లీకేజీని పూడ్చివేయించారు. చెరువు నుంచి నీరు వృధాగా బయటకు వెళ్లకుండా తూము వద్ద గట్టి భద్రత చర్యలు చేపడుతామని ఎస్ఇ తెలిపారు.

# నీటి ఉధృతిలో అన్నదమ్ములు మృత్యువాత

## దశదినకర్మకు హాజరై తిరిగొస్తూ రోడ్డు దాటుతుండగా మృతి

**ప్రభాతవార్త ప్రతినిధి, మహబూబాబాద్:** మహబూబాబాద్ జిల్లాలో కురుస్తున్న వర్షాలతో చెరువులు,కుంటలు నిండి జలకళ నెలకొన్న వేళ మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలంలోని పోచంపెల్లి గ్రామానికి చెందిన అన్నదమ్ములు ఇద్దరు దశధిన ఖర్మకు హాజరై తిగిరివస్తున్న క్రమంలో రోడ్డు దాటే ప్రయత్నంలో రోడ్డుపై వస్తున్న నీటి ఉదృతిలో ఇద్దరు వ్యక్తులు గల్లంతు,మృత్యువాతపడగా,బుధవారం రాత్రి జరుగగా, గురువారం మృతిచెందిన ఇద్దరు శవాలను వెలికితీసిన విషాద సంఘటన చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. పెద్దవంగర మండలం పోచంపెల్లి గ్రామానికి చెందిన పిండి శ్రీను తండ్రి బుచ్చాలు (35),పిండి యాకయ్య తండ్రి సోమనర్సయ్య (40) మృతులు సూర్యాపేట జిల్లా తిరుమలగిరికి తమ బంధువైన కడారి యాకయ్య ఇటీవల మృతి చెందగా,10వ రోజు కార్యక్రమం (దశధిన ఖర్మకు) తన కుటుంబాలతో సహా వెళ్ళారు. దశధిన కార్యక్రమం ముగిసిన తరువాత తమతో వచ్చిన మృతుల బార్యలు ఇద్దరు ఇంటివద్ద పని ఉందని వెంటనే ఇంటికి పోచంపెల్లికి తిరిగిరాగ, మృతులు మాత్రం అక్కడే ఉండి కొద్ది సమయం తరువాత వస్తామని ఉండి ఆలస్యంగా ఇంటికి పోచంపెల్లికి తిరుగు ప్రయాణంలో తిరుమలగిరిలో జగద్దరిగుట్టనుండి తొర్రూరుకు వస్తున్న బస్సులో ఎక్కి వస్తున్నారు.ఈ క్రమంలో పోచంపెల్లికి వచ్చే దారిలో ఉన్న గంట్లకుంట గ్రామం దాటిన తరువాత కోళ్ళఫారం వద్దకు బుధవారం రాత్రి అందదా 7గంటల సమయంలో అప్పటికే భారీగా కురుస్తున్న వర్షంతో రోడ్డుతెగి బస్సువెళ్ళలేని స్థితిని గమనించిన సదరు బస్సు డ్రైవర్ బస్సును వెనుకకు తిప్పుకుని వెళ్ళిపోవడంతో,అన్నదమ్ములు ఇరువురు అక్కడే దిగి రోడ్డుపైనుండి నీరు ప్రవహిస్తున్న నీటి ఉదృతిని అంచనవేయలేక రోడ్డును దాటే ప్రయత్నంలో ప్రమాధవశాత్తు వారు ఇరువురు నీటిలో కొట్టుకుపోయారు.కాగ గురువారం పోచంపెల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి తన పోలం వద్దకు వెళ్ళగా రోడ్డుకు కొంత దూరంలో తాటి చెట్టుకు ఓ మృతదేహం,తాటి చెట్టుకు కొద్ది దూరం మరో మృతదేహంలను కనిపించాయి. అప్పటికే సమాచారం అందిన పోలీసులు సంబందిత మృతదేహాలు బైటకుతీసి తల్లితండ్రులను పిలిపించి పరిశీలించగా మృతులు పిండి శ్రీను,పిండి యాకయ్యలుగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.కాగ మృతుల తండ్రులు పిండి బుచ్చాలు, పిండి సోమనర్సయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# మోరంచపల్లిలో 70 మందిని రక్షించాం

## అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** విపత్తు నిర్వహణ, అగ్నిమాపక తరఫున వరద సహాయక చర్యలు ముమ్మరంగా కొనసాగిస్తున్నట్లు విపత్తు నిర్వహణ, అగ్నిమాపక శాఖ డిజి నాగిరెడ్డి తెలిపారు. ప్రజలకు వరదల వల్ల ఎక్కడ ఇబ్బంది ఏర్పడినా డయల్ 100,101కు ఫోన్ సమాచారం అందించాలని డీజీ సూచించారు. అత్యవసరమైతే తప్ప ఎవరూ బయటికి రావద్దని సూచించారు. ఇలాంటి పరిస్థితుల్లో సెల్ఫీలు,ఫోటోలు దిగడానికి నీళ్ల వద్దకు... ఎవ్వరూ వెళ్లవద్దని అన్నారు.భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామస్తులను సురక్షితంగా బయటికీ తీసుకొచ్చామని డిజి నాగిరెడ్డి వివరించారు. వరదనీటిఇలో చిక్కుకున్న 70 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చి, గ్రామాని ఖాళీ చేయించినట్లు వెల్లడించారు. వరంగల్ పట్టణంలో సైతం బోట్‌ల సాయంతో లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపడుతున్నామని తెలిపారు.

# 30న జరగాల్సిన ప్రియాంకగాంధీ సభ వాయిదా

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీలో జూపల్లి కృష్ణారావు చేరిక మరింత ఆలస్యమవనుంది. కొల్లాపూర్‌లో జులై 30న నిర్వహించ తలపెట్టిన ప్రియాంక గాంధీ సభ పాలమూరు ప్రజాభేరి మరోసారి వాయిదా పడింది. భారీ వర్షాల ప్రభావంతో ఈ సభను వాయిదా వేస్తున్నట్లు కాంగ్రెస్‌పార్టీ ప్రకటించింది. ఈ నెల 20న మొదట ఈ సభను జరపతలపెట్టారు. తర్వాత సభను 30వ తేదీకి వాయిదా వేశారు. అయితే రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు సభకు ఆటంకం కలిగించే అవకాశం ఉండటంతో పార్టీ ఈ నిర్ణయం తీసుకుంది. మరోరెండు రోజులు రాష్ట్రానికి భారీ వర్ష సూచన ఉండటంతో కాంగ్రెస్ నేతలు ఈ నిర్ణయం తీసుకున్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టినాక సభ తేది ప్రకటిస్తారు.


తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్రకటన

E-in-C (R&B), స్టేట్ రోడ్స్ & CRN, "e" నిట్ నం. 11/E-in-C (R&B), SR & CRN/CRN/ 2022-23 తేది: 20.07.2023 ప్రకారం నాన్ ప్లాన్ క్రింద రంగారెడ్డి జిల్లాలో ఒక రోడ్ పనికి, మరియు మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో ఒక రోడ్ పనికి టెండర్ కోరుతున్నారు. టెండరుదారులు టెండర్ షెడ్యూల్స్ డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. మరియు తదుపరి వివరాలు www.tender.telangana.gov.in వద్ద. టెండర్‌ల స్వీకరణకు చివరి తేది: 08.08.2023 సా.4.00గం.వరకు.

సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), తరపున.
DIPR.No. 1127-DP/CL/Advt/1/2023-24
తేదీ: 27.07.2023


# ఉప్పొంగే నదుల జీవజలాలు ఉప్పుసముద్రం పాలు

## పక్షం రోజుల్లో సముద్రుడిని చేరిన 507.34 టిఎంసిలు గోదావరి జలాలు

## కృష్ణా జలాలు 9.09 టిఎంసిలు సముద్రుడికి సమర్పయామి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** సస్యశ్యామల దేశం అయినా నిత్యం క్షామం ఉప్పొంగే నదుల జీవజలాలు ఉప్పు సముద్రం పాలు అంటూ కవి ఆరుద్ర 1973లో ప్రభుత్వాల చేతగాని తనం ప్రశ్నించినా నేటికి పరిస్థితిలో మార్పులేదు. ఆలమట్టి ఎత్తు పెంచొద్దని, బాబ్లీ నిర్మించొద్దని నీళ్ళతోనే మంటలు పుట్టిస్తూ పొరుగువాడిపై ద్వేషం పెంచుతున్నారే కానీ నీటి



సద్వినియోగం కోసం సద్బుద్ధితో పాలకులు ఆలోచించడంలేదు. దక్షిణభారత దేశంలోని జంట నదులనుంచి నీరు దండిగా సముద్రగర్భంలోకి చేరుతోన్నది. గోదావరినది పరిధిలో ప్రాజెక్టుల గేట్లు ఎత్తడం వల్ల గత పక్షం రోజుల్లోనే 507.34 టిఎంసిల నీరు సముద్రంలో కలిసింది. కృష్ణానదిలో సహజంగానే నీటిలభ్యత గోదావరితో పోల్చితే తక్కువగా వుంటుంది. అయినప్పటికి ఈ సంవత్సరం గేట్లు ఎత్తకపోయినా ఇప్పటి వరకు 9.09 టిఎంసిల నీరు సముద్రుడిని ఆలింగనం చేసుకొంది. గోదావరి నదినుంచి ఇరిగేషన్ అధికారులు గేట్లు ఎత్తి 2022- 23లో 6250 టిఎంసిలు, 2013- 14 నీటి సంవ త్సరంలో 5827.50 టిఎంసిల నీరు రికార్డుస్థాయిలో సము ద్రంలోకి వదిలినారు. తదనంతరం 2019 -20 నీటి సంవత్స రంలో 3797 టిఎంసిల నీటిని సముద్రంపాలు చేశారు. గోదావరినదికి మహారాష్ట్ర,తెలంగాణ, చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, కర్నాటక,ఒడిశా ఏడు రాష్ట్రానుంచి వాగులు, ఉపనదులు వంటి నీటి వనరులు వున్నాయి. గోదావరి నదిపై 350 వరకు డ్యాములు, బ్యారేలు ఉన్నాయి. గోదావరి బేసిన్‌లో వాగులు, ఉపనదులపై కూడా 926 వరకు ప్రాజెక్టులలో వందల టి ఎం సి నీటిని నిలిపి వుంచే ప్రాజెక్టులు ఉన్నప్పటికి గోదావరి నుంచి కనిష్టంగా వెయ్యి టిఎంసి లనీరు సముద్రంలో కలవని సంవత్సరం లేదు. సగటున 2000వేల టి ఎం సి లనీరు ప్రతి యేడు గోదావరి నుంచి సముద్రంలో కలుస్తుంటాయి. 2017-18 నీటి సంవత్సరంలో అత్యల్పంగా 1025.66 టి.ఎం. సి ల నీరు సముద్రంలో కలిసింది. 2015-16లో 1614.49 టిఎంసిలు గోదావరి నుంచి సముద్రంలో కలిసింది. ఇక కృష్ణ నదిలో ఈ యేడు వర్షాభావం వల్ల ఆలమట్టిలో ఇంకా నీరు చేరుకోలేదు. జూరాలకు నీటి కళ వస్తున్నా అంతంత మాత్రంగానే వుంది. 2015-16 సంవత్సరంలో అత్యల్పంగా కృష్ణా నది నుంచి 9.25టి ఎం సి నీరు సముద్రంలో కలిసింది. 2022-23 జలసంవత్సరంలో అత్యధికంగా 1331.55 టి ఎంసి నీరుకృష్ణా నది నుంచి సముద్రంలో కలిసింది.

మహారాష్ట్ర, కర్నాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి 100 కిలోమీటర్లు ప్రయాణం చేసే దేశంలోనే అతినాల్గవ పొడవైన నదిలో నీటి లభ్యత తక్కువ. అయితే ప్రాజెక్టులు భారీగానీటిని నిలుపుకునే సామర్థ్యం వుండటంతో 2018-19వరకు పదుల సంఖ్యల్లోనే టిఎంసి నీటి సముద్రంలో కలిసేది. 2017-18లో కృష్ణా నది నుంచి నీటి చుక్క సముద్రంలో కలువలేదు. 2019-20 జల సంవత్సరం నుంచి నీటి లభ్యతలో మార్పు కలిగింది, దీనితో కృష్ణ నది నుంచి సముద్రంలో సగటున వెయ్యి టి ఎంసిలు కలుసున్నాయి. అయి తే ప్రతి నదుల జీవజలాలు మొత్తానికి మొత్తం ఒడిసి పట్టాలని పర్యావరణ ప్రియులు కూడా కోరడం లేదు. అలా చేయడం వల్ల ప్రకృతి అసమతుల్యత, జీవవైవిధ్యం కూడా దెబ్బతినే అవకాశం వుంటంది.

**గోదావరి, కృష్ణా నదుల నుంచి సముద్రంలో కలిసిన నీటి వివరాలు టిఎంసిల్లో**

| సంవత్సరం | కృష్ణా | గోదావరి |
|---|---|---|
| 2012-13 | 55.58 | 2969.24 |
| 2013-14 | 399. 60 | 5827.50 |
| 2014-15 | 73.34 | 2006.20 |
| 2015-16 | 9.26 | 1614.49 |
| 2016-17 | 55.21 | 2895.49 |
| 2017-18 | 00.000 | 1025,66 |
| 2018-19 | 39.30 | 2446.86 |
| 2019-20 | 797.12 | 3797.31 |
| 2020-21 | 1278.12 | 3481.88 |
| 2021-22 | 501.31 | 2427.29 |
| 2022-23 | 1331.55 | 6250.60 |
| 2023-24 | 9.09 | 507.34(ప్రస్తుతం) |


ప్రకటన

ఆకాశవాణి, హైదరాబాద్

***

ఆకాశవాణి, హైదరాబాద్ కేంద్రం (ప్రాంతీయ వార్తల యూనిట్), పార్ట్‌టైమ్ కరస్పాండెంట్‌ల (PTCల) నియామకానికి తెలంగాణ రాష్ట్రంలోని క్రింద పేర్కొన్న జిల్లాలలో దరఖాస్తులు కోరుతోంది. 1. హైదరాబాద్ 2. భద్రాద్రి కొత్తగూడెం. 3. జయశంకర్ భూపాలపల్లి. 4. జోగులాంబ గద్వాల్ 5. కొమరం భీం అసిఫాబాద్ 6. మహబూబ్‌నగర్. 7. మెదక్ 8. ములుగు 9. నాగర్‌కర్నూలు 10. నారాయణ్‌పేట. 11. నిర్మల్ 12. నిజామాబాద్ 13. పెద్దపల్లి 14. రంగారెడ్డి 15. వికారాబాద్. 16. వరంగల్ (అర్బన్)/హనుమకొండ 17. యాదాద్రి భువనగిరి. 18. కామారెడ్డి.

అభ్యర్థులు 24-45 సంవత్సరాల వయస్సు గ్రూప్‌లో వుండవలెను మరియు PG డిప్లమా/ జర్నలిజంలో డిగ్రీ/మాస్ మీడియా లేదా గ్రాడ్యుయేట్ కలిగి జర్నలిజంలో కనీసం రెండు సంవత్సరాల అనుభవంతో వుండవలెను వారు జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో లేదా సంబంధిత జిల్లా మునిసిపాలిటీకి 10 కిమీ యొక్క రేంజ్‌లోపల నివసించవలెను.

పూర్తి వివరాలు మరియు దరఖాస్తు ఫారం, NSD వెబ్‌సైట్ : www.newson-air.gov.in పై పొందవచ్చును. పూర్తి వివరాల దరఖాస్తుతో స్వయం ధృవీకరణ చేసిన సర్టిఫికెట్‌ల కాపీలతో మరియు రెండు పాస్ పోర్ట్ ఫోటో గ్రాఫ్‌లతో సహా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ (E), ఆకాశవాణి, సైఫాబాద్, హైదరాబాద్-500004కు పంపవలెను. దరఖాస్తు ఫారాల దాఖలుకు చివరి తేది: 31.07.2023.

cbc 22409/12/0001/2324

వార్త

ప్రజలు విధానాలను విడనాడినప్పుడు రాజులు నియంతలుగా మారుతారు.

-ఎడ్మండ్ బర్క్

# వణుకుతున్న జనం!

అయితే అతివృష్టి లేకుంటే అనావృష్టి అన్నట్టుగా ఉంది ప్రకృతి వ్యవహరిస్తున్న తీరు. అంతేకాదు రైతుపచ్చగా ఉంటే చూసి ఓర్వలేక పగబట్టి, పంతంబూని విరుచుకుపడుతున్నదేమోననిపిస్తున్నది. కనీవిని ఎరుగని రీతిలో వరుణదేవుడు ప్రతాపాన్ని చూపించడంతో తెలుగు రాష్ట్రాల్లో వేలాది కుటుంబాలు నిరాశ్రయులయ్యాయి. కోట్లాది రూపాయల విలువ చేసే పంటలు దెబ్బతిన్నాయి. గోదావరితోపాటు ఉపనదులు, వాగులు, వంకలు, పొంగి పొర్లడంతో వందలాది గ్రామాలు జలమయమయ్యాయి. అనేక ప్రాంతాల్లో నిన్న,మొన్నటివరకు నీటి తడి ఎరుగక రాష్ట్రంలో బీటలు వారిన చెరువులు రాత్రికిరాత్రే నిండి పొంగిపొర్లి కాలనీలకు కాలనీలనే ముంచెత్తాయి. కోట్లాది రూపాయల విలువ చేసే రహదారులు కూడా దెబ్బతిన్నాయి. తెలంగాణ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా భూపాలపల్లి జిల్లాలో వర్షాలు ఒకేరోజు నలభై నుంచి అరవైరెండు సెంటిమీటర్లు పడినట్లు అధికారవర్గాలే వెల్లడిస్తున్నాయి. భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో అరవైరెండు సెంటిమీటర్లు వర్షపాతం నమోదుకావడంతో గ్రామానికి గ్రామమే మునిగిపోయింది.చెట్లపైన,ఎత్తు ప్రదేశాల్లో ఉండి ప్రాణాలు కాపాడుకుంటున్న ప్రజలను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధప్రాతిపదికపైన చర్యలుచేపట్టింది. ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అటు డిజిపికి, ఇటు ప్రధాన కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తున్నారు. సివిల్ హెలికాప్టర్లతో మోరంచపల్లి గ్రామస్తులను రక్షించడం కష్ట సాధ్యమవుతుందని అధికారులు వివరించడంతో సికింద్రా బాద్‌లోని కంటోన్మెంట్‌కు చెందిన మిలిటరీ అధికారులతో సంప్రదించి అక్కడికి రెండు సైనిక హెలికాప్టర్లను పంపారు.గ్రామంలో కొందరు వరదలో కొట్టుకపోయినట్లు ధృవీకరించని వార్తలు వెలువడుతున్నాయి. ఇక గోదావరికి వరద ఉధృతి బాగాపెరిగింది. ఎగువన ఉన్న ఎల్లంపల్లి, మానేరు, ప్రాణహిత నుంచి వస్తున్న వరదలతో భద్రాచలం వద్ద గోదావరి ఉధృత రూపం దాల్చింది.నదినీటిమట్టం నలభైఎనిమిది అడుగు లకు చేరడంతో రెండో ప్రమాదహెచ్చరికలు జారీ చేశారు. లోతట్టు ప్రాంతవాసులను పునరావాస కేంద్రాలకు తరలిస్తున్నట్లు అధికారవర్గాలు చెబుతున్నాయి. ఇక కడెం ప్రాజెక్టు పరిస్థితి ఆందోళనకరంగాఉంది. పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులు కాగా ప్రస్తుతం 699.5 అడుగులకు చేరుకున్నది. ఇన్‌ఫ్లో మూడు లక్షల ఎనభైవేల క్యూ సెక్కులకుపైగా ఉంది. ఈ పరిస్థితుల్లో మొత్తంగేట్లను ఎత్తి నీటిని బయటకు వదిలేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలు పూర్తిగా ఫలించలేదు. రెండు గేట్లు సాంకేతిక కారణాలతో లేపలేకపోయారు. దీంతో రెండులక్షల యాభైవేల క్యూసెక్కులకు మించి నీరు వదల్లేకపోతున్నారు. ప్రమాదపు అంచుల్లో ప్రాజెక్టు ఉండడంతో ముంపునకు గురయ్యేప్రాంతాల గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. పాండవాపూర్ వద్ద వంతెనపై నుంచి వరద ప్రవహించడంతో దెబ్బతినే ప్రమాదం ఉందని ముందు జాగ్రత్త చర్యలుగా మంచిర్యాల, నిర్మల ప్రాంతాలకు రాకపోకలను నిలిపి వేశారు. వాస్తవంగా కడెం ప్రాజెక్టుకు సంబంధించి గత యేడాది జూన్ రెండోవారంలో కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది.అప్పుడు రెండు గేట్లు మొరాయించాయి.ఇన్‌ఫ్లో ఆరులక్షల ఎనభైవేల క్యూసెక్కులు దాటి, పూర్తిస్థాయి నీటిమట్టం ఏడువందల అడుగులకు మించి ఐదారు అడగులుపెరిగింది.అదృష్టవశాత్తు గండంతప్పింది. వెంటనే మరమ్మతులు చేసేందుకు చేసినహడావుడి అంతా ఇంతాకాదు. కానీ ఈసారికూడా రెండు గేట్లు మొరాయించడం అధికారుల సామర్థ్యానికి, శ్రద్ధకు,నిర్లక్ష్యానికి సాక్ష్యంగా నిలిచిందని చెప్పొచ్చు. ఇక రాష్ట్రవ్యాప్తంగా రోడ్లు నదులను తలపిస్తున్నాయి.కొన్ని చోట్ల ఆరోడ్లను దాటేందుకుప్రయత్నించి వరదలో కొట్టుకుపోయిన సంఘటనల గూర్చి సమాచారం అందుతుంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మొలకపల్లి మండలం పాములేరువాగు దాటేక్రమంలో సీతమ్మ అనే మహిళ కొట్టుకపోగా ఆమె కుమార్తె చెట్టు కొమ్మను పట్టుకొని ప్రాణాలను కాపాడుకుంది.అదే జిల్లాలో దుప్పితోగు వాగు దాటేందుకు ప్రయత్నిస్తూ ఒక ఆటోడ్రైవర్ ఆటోతోసహా వరదలో కొట్టుకుపోయాడు. మొత్తంమీద బుధవారం ఆకాశం చిల్లులు పడినట్లుగా ఒక్కసారిగావర్షాలు విరుచుకుపడ్డాయి. అయితే ఈ వర్షాలు కొన్ని ప్రాంతాలకే పరిమితమవుతున్నాయి.ఒక జిల్లాలో కొన్ని గ్రామాల్లో కుంభవృష్టి కురిస్తే మరికొన్ని గ్రామాల్లో చిరుజల్లులకే పరిమితమవుతున్నాయి. ఇందుకు కారణాలు ఎల్‌నినో వల్లేనని శాస్త్రజ్ఞులు స్పష్టం చేస్తున్నారు. పసిఫిక్ మహాసముద్ర ఉపరితల జలాలు వేడెక్కడం మూలంగా ఉద్భవించే ఎల్‌నినోతో ప్రపంచవ్యాప్తంగాఉష్ణోగ్రతలు, వర్షపాతాల తీరుతెన్నులు మారిపోతాయి. కొన్నిచోట్ల కుంభవృష్టి కురిస్తే మరికొన్ని ప్రాంతాల్లో అనావృష్టి పరిస్థితులు కోరలు చాస్తాయి. ఇండియాలో 2001 నుంచి 2020 మధ్యకాలంలో తొమ్మిది ఎల్‌నినో సంవత్సరాలను ఎదుర్కొంటే వాటిలో నాలుగేళ్ల కరవులు కాగా మిగిలినవి అతివృష్టికి కేంద్రాలయ్యాయి. మరో రెండు రోజులపాటు ఈఅతివృష్టి కొనసాగే అవకాశాలున్నట్లు వాతావరణ శాస్త్రజ్ఞులు చేస్తున్న హెచ్చరికలు జనాన్ని వణి కిస్తున్నాయి. ఇప్పటికే నిండుకుండల్లా ఉన్న చెరువులు కుంభవృష్టి సంభవిస్తే ప్రాజెక్టుల పరిస్థితి ఎలా ఉంటుందోననే ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ పరిస్థితుల్లో అవసరమైన అన్ని చర్యలకు రాజకీయాలకు అతీతంగా నేతలు నడుంకట్టాలి. ఆ బాధ్యతను పాలకులపైనే వదలిపెట్టకుండా స్థానిక ప్రజలు, స్వచ్ఛందసంస్థలు ముందుకువచ్చి ఆపదలో ఉన్నవారికి సహాయసహకారాలు అందించాలి.

వినోదం కోసం కొంత సమయాన్ని కేటాయించలేని వ్యక్తి త్వరలో అనారోగ్యానికి సమయాన్ని కేటాయించవలసి వస్తుంది.



సామ్ లెవెన్సన్

తమకు సంబంధించిన విషయాల నుంచి ప్రజలను పక్కదారి పట్టించే కళే రాజకీయాలు.



పాల్ వాలేరి

## ప్రజావాక్కు



### దౌర్జన్యాలకు స్వస్తి పలకాలి

ఎక్కడైనా, ఎప్పుడైనా హింసను ప్రోత్సహించే రాజకీయాలు ఎల్లకాలం సాగవని గతంలో జరిగిన కొన్ని సంఘటనలు నిరూపించాయి. చరిత్రలో ఎంతోమంది హింసామార్గాన్ని అవలంబించి కొంతకాలంపాటు ఎదురులేకుండా తమ పలుకుబడిని పెంచుకున్నా, చివరికి ఘోర పరాజయం పాలుకావడం ఎన్నో చోట్లమనకు కనిపిస్తుంది. దౌర్జన్యాలకు పాల్పడుతూ హింసను ప్రోత్సహించే వారివల్ల ప్రజలు భయాందోళనలకు గురవుతారు. స్వల్పకాలిక ప్రయోజనాల కోసం రాజకీయవాదులు ఆడే నాటకం ఎంత దారుణంగా ఉంటుందో స్పష్టమవుతుంది. వీరి వల్ల దేశానికి కలిగేనష్టం అపారమైనది.ఇప్పటికైనా గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని హింసారాజకీయాలకు స్వస్తి చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### సృజనాత్మకతను పెంపొందించాలి

సృజనకూ,చదువుకూ అవినాభావ సంబంధంఉంది. సృజననుపెంచేదే చదువు.కాబట్టి రెండూ ఏకకాలంలో సాగాలి. పూర్వకాలంలో గురుకుల విద్యా విధానంలో ఈ విధమైన విద్యావ్యవస్థ ఉండగా బ్రిటిష్ వారి కాలంలో వారి అవసరాలకోసం భారతీయులను గుమాస్తాలుగా తయారు చేయడానికి అనువైన విద్యావిధానాన్ని ప్రవేశపెట్టారు. ప్రస్తుతం కొద్ది మార్పులతో అదే విద్యావిధానం కొనసాగుతుండడం దురదృష్టకరం. ఎల్‌కెజి నుండి ఐఐటి, మెడికల్ ఎంట్రన్స్ పరీక్షలే లక్ష్యంగా విద్యాబోధన సాగుతోంది. ఆటపాటలకు, సృజనాత్మకతకు, నాయకత్వ లక్షణాలు వంటి సాఫ్ట్ స్కిల్స్‌కు తిలోదకాలిచ్చి ర్యాంకులు, మార్కులు తెచ్చిపెట్టే బట్టి విద్యావిధానం అమలులో ఉన్నంతవరకు విద్యార్థులకుఎటువంటి ప్రయోజనంకలగదు.పరిశ్రమల్లో నైపుణ్యం కావాలంటున్నారు.ఐఐటి,ఎన్ఐటివంటి ఉన్నతవిద్యాసంస్థలో తప్పితే నైపుణ్యం పెంచేచదువులు కానరావడం లేదు.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### జాబ్ క్యాలెండర్‌లోనే ఉద్యోగాలు!

ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా విడుదల చేసిన ఆ జాబ్ క్యాలెండర్ చూసిన నిరుద్యోగులు నిర్ఘాంతపోయారు. ఉద్యోగాలు వేలల్లో ఉంటాయనుకున్నారు. కనీసం పదులసంఖ్యలో కూడా ఆ జాబ్ ఉద్యోగాలు లేవు. నేటికీ ఆ జాబ్ క్యాలెండర్‌లో ఉన్న ఉద్యోగాలు విడుదల చేయలేదు.మరి ఆరు లక్షల ఉద్యోగాలు ఎక్కడినుంచి వచ్చాయో ఇప్పటివరకు అర్థంకాలేదు.

-పి. శ్రీరాములనాయుడు, కర్నూల్

### ఆలులేదు చూలు లేదు..

తెలంగాణ శాసనసభ ఎన్నికలలో బిఆర్ఎస్ గెలిస్తే, కెసిఆర్ ముఖ్యమంత్రి అవుతారు. ఇందులో ఏ అనుమానం లేదు. ఒకవేళబిజెపి గెలిస్తేఅధిష్టానంఅందరికి ఆయోగ్యమైనవారిని ముఖ్యమంత్రి అభ్యర్థిగా ఎంపికచేస్తుంది. అందుకు ఎమ్మెల్యేలు, కార్యకర్తలు ఎదురు చెప్పరు. అయితే ఓ.కె అంటారు. ఈ రెండు పార్టీల్లో ఏదో ఒకటి గెలిస్తే ఏ గొడవా ఉండదు. అదే కాంగ్రెస్ గెలిస్తే ముఖ్యమంత్రి పదవిని నాక్కావాలంటే నాకావాలని పదిమంది పరిగెత్తుకు వస్తారు. వారిలో ఒకరిని ఎంపిక చేయడానికి అధిష్టానానికి ఎంతకాలం పడుతుందో తెలియదు.ఎంపిక చేసిన అభ్యర్థి కొందరికి నచ్చదు. దాంతో అసమ్మతి, అసంతృప్తి విమర్శలు షరా మామూలుగా మొదలవుతాయి. ఈ గొడవలతో పాలన గాడి తప్పుతుంది. రాజకీయసంక్షోభం తలెత్తుతుంది. యేడాది తిరిగేసరికి ముఖ్యమంత్రి మార్పు జరుగుతుంది. కాంగ్రెస్ గెలిచి అధికారంలోకి వస్తే ఇంత కథ ఉంటుంది. అయినా ఇప్పుడే ఎందుకు ఈ చర్చ.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### వర్షాలు.. జాగ్రత్తలు

కాలానుగుణంగా దేశవ్యాప్తంగా వర్షాలు ఆరంభమయ్యాయి. వర్షాకాలం ఎంత ఆహ్లాదకరంగా ఉంటుందో అదే రీతిలో ఇబ్బందులూ చూస్తాం.ఏ పని ప్రారంభించాలన్నా అవాంతరాలు ఎదురవుతాయి. ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. రోజూ విద్యుత్ అంతరాయాలుఏర్పడతాయి.ఇక ముఖ్యంగా చెప్పాలంటే విద్యుత్‌స్తంభాలతో ప్రమాదాలు జరుగుతాయి. ఏదో చోట విద్యుద్ఘాతాలు సంభవిస్తుంటాయి.వాన నీటిలో నడుస్తూ వెళ్తున్నప్పుడు కరెంటు స్తంభాలు అనుకోకుండా తాకినప్పుడు, విద్యుత్ తీగల కింద నిల్చున్నప్పుడు తెగిపడి ప్రమాదాలు చోటు చేసుకుంటాయి.ఇందులో జనం నిర్లక్ష్యం,అశ్రద్ధ, చిన్నపిల్లల ఆటలు, తప్పిదాలు, ఇతర కారణాలతో అవి ప్రాణాలు బలి తీసుకునే యమపాశాలవుతున్నాయి. ఈ సమయాల్లో జాగ్రత్తలు పాటించాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### అన్ని పాఠశాలలను అభివృద్ధి చేయాలి

మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా తెలంగాణలో మూడోవంతు ప్రభుత్వ పాఠశాలలు మాత్రమే అభివృద్ధి చేస్తున్నారు. మొత్తం పాఠశాలలను అభివృద్ధి చేయాలి. ప్రభుత్వరంగంలో మరిన్ని ఐఐటి, ఇతర పరిశోధన సంస్థలు, ఉన్నత విద్యాసంస్థల ఏర్పాటుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు చొరవ చూపాలి. విద్యారంగంలోని ఖాళీలన్నిటినీ భర్తీ చేసి తగిన మౌలిక సదుపాయాలు కల్పించాలి.

-పి. బాలాజీరావు, హనుమకొండ

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ప్రకృతి సహజత్వాన్ని కాపాడలేమా?

ఎన్ని విపత్తులు సంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టిపీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్య వసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమాన వాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి.



సుంకవల్లి సత్తిరాజు

శాస్త్రవేత్తలు ఇతర గ్రహాలపై ఎన్ని పరిశోధనలుచేసినా, ఆయా గ్రహాలపై జీవముందో లేదో భవిష్యత్తులో మానవాళి ఆవాసానికి ఇతర గ్రహాలు అనుకూలమో కాదో ఇంతవరకు సరైన నిర్ధారణకు రాలేకపోయారు.మానవ మనుగడకు ఆధారమైన భూగ్రహాన్ని కాదని,గాలి, నీరు లేని గ్రహాలపై పరిశోధనలకు ఇప్పటికే ప్రపంచ దేశాలు ముఖ్యంగా అగ్రరాజ్యాలు ఎన్నో బిలియన్ల డాలర్లను ఖర్చుచేయడం జరిగింది. మానవ నివాసయోగ్యమైన భూమిని వదలిపెట్టి, జీవరాశుల ఉనికికి ప్రతికూలమైన ఇతర గ్రహాలపై, నిజమో కల్పితమో తెలియని గ్రహాంతర వాసుల గమనంపైన దృష్టి సారించడం హాస్యాస్పదమే కాగలదు. ఇంకా ఈ భూ ప్రపంచంలో ఎన్నో దేశాలు ఆకలి, దరిద్రం, అనారోగ్యం వంటి సమస్యలతో అలమటిస్తున్నాయి. ఒకవైపు భూమి కలుషితాలతో నిండిపోతున్నది.భూవాతావరణంలో అనేక మార్పులు సంభవిస్తున్నాయి. గాలిలో నాణ్యత తగ్గిపోతున్నది. ప్రకృతిలో అనేక అవాంఛనీయ పరిణామాలు సంభవిస్తున్నాయి. పర్యావరణం ఛిద్రమైపోతున్నది. మానవ ప్రేరిత తప్పిదాలతో భూగోళం భగభగమండుతున్నది. ఇలాంటి భయంకరమైన పరిస్థితులను చక్కదిద్దకుండా, అంతరిక్షంలో నివాసాలు ఏర్పటు చేసుకోవాలని ఆరాటపడడం, ఊహల్లో తేలియాడడం నేల విడిచి సాము చేయడమే. త్రిశంకు స్వర్గంలో ఊగిసలాడటమే కాగలదు. భూగోళం మానవాళికే కాకుండా సకల జీవరాశులకు ఒక వరం. చుట్టూ కొండలు, కోనలు, సెలయేళ్లు, నదీ నదాలు, సముద్రాలు, అడవులు, గాలి, నీరు వీటిమధ్య వేలాది జీవరాశులు తమ మనుగడ సాగిస్తున్నాయి. ఈ భూమిపై అనేక వనరులున్నాయి. జీవించడానికి తగిన పరిస్థితులున్నాయి. ఈ భూమిపై సహజ సిద్ధంగా ఏర్పడిన ఒక అద్భుతమైన ఏర్పాటు ఉంది. ఇది ప్రకృతిలో ఒక భాగం. మనం నివసిస్తున్న భూగోళం ఇతర గ్రహరాశుల కంటే విభిన్నమైనది. విశిష్టమైనది. ఇతర గ్రహాల్లో లేని వాతావరణ అనుకూలతలు భూమిపై ఉన్నాయి. జీవరాశుల మనుగడకు భూమి ఆధారం. కోటాను కోట్ల జీవులతో, అనేక భౌతిక, రసాయనిక పదార్థాలతో నిండు కుండలా అగుపించే ప్రకృతిని కాపాడుకుంటేనే మానవ మనుగడ సాధ్యం. అలాకాకుండా ప్రకృతిని విధ్వంసం చేసి, ఏదో సాధించాలని తపనపడితే అది ప్రళయానికి మూలకారణమవుతుంది. ఈ సువిశాలమైన ధరిత్రిపై కేవలం 0.01 శాతం మాత్రమే మానవ సమూహాముంది. ఇంత స్వల్పస్థాయిలో ఉన్న మనం ప్రకృతిలో 90 శాతంపైగా ఇమిడి ఉన్న ఇతర జీవరాశులను, సహజ వనరులను వాటి మనుగడకు అవసరమైన పరిస్థితులను నాశనం చేస్తూ భూగోళంపై ఆధిపత్యం చెలాయించడానికి ప్రయత్నించడం చూస్తున్నాం. ప్రకృతిలో జీవవైవిధ్యం నాశనం చేయడం వలన అడవులను, నరికివేయడంవలన, మానవ అవసరాల కోసం ప్రకృతిలోని సహజ సిద్ధమైన రక్షణను విచ్ఛిన్నం చేయడం వలన భూతలం వేడెక్కి అనేక జీవరాశులు నశించిపోతున్నాయి. చెరువులను విధ్వంసం చేయడం, ఆకాశాన్నంటే భవనాలను నిర్మించడం వలన వివిధ రకాల కాంక్రీటు నిర్మాణాల వలన చినుకుపడితే చాలు నీరుపోయే మార్గం లేక మహానగరాలు మునిగిపోతున్నాయి. చెట్లను నరికేయడం, చెరువులను ధ్వంసం చేయడం, అవసరం లేకపోయినా ఆర్భాటం కోసం ఆకాశ హర్మ్యాలను నిర్మించడం, భూమిని క్రమక్షయానికి గురిచేయడం వంటి విధ్వంస చర్యలను నిలువరించకపోతే రాగల విపత్కర పరిణామాలు వర్ణనాతీతంగా ఉంటాయి. మానవ ఆధిక్యత, ఆధిపత్యం బయోడైవర్సిటీని నాశనం చేస్తున్నది. ప్రకృతి ప్రసాదించిన వనరులను విచ్చలవిడిగా వినియోగించడం, మానవ ఆవాసాలకు పచ్చని పుడమిని విధ్వంసం చేయడం అజ్ఞానం. ప్రకృతి ఒక అక్షయపాత్ర లాంటిది. బంగారు బాతు లాంటిది. ఎన్నో సహజ సంపదలను స్వార్థబుద్ధితో ఒకేసారి కబళించాలని యోచన చేయడం వినాశనానికి హేతువు. ప్రకృతి సమతుల్యతను కాపాడాలంటే మనతోపాటు అన్ని జీవరాశులు మనుగడ సాగించాలి. ఈ ప్రకృతిలో ప్రతీ




జీవరాశికి ఒక ప్రత్యేకత ఉంది. అయితే మానవ విధ్వంస కార్యకలాపాల వలన, కాలుష్య కారకాల వలన అనేక జీవరాశులు అంతర్థానమైపోయాయి. మరికొద్ది సంవత్సరాల్లో మిగిలిన జీవజాలం కూడా ఈ భూమిపై మనుగడ సాగించే పరిస్థితులుండవు. మనం నివసించే భూమి పర్యావరణ, వాతావరణ మార్పుల ఫలితంగా మానవ నివాసానికి ప్రతికూలంగా మారే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రకృతిపై, పర్యావరణంపై, భూగ్రహ పరిరక్షణపై అవగాహన పెంపొందించి రాబోవు విపత్తును నిలువరించాలనే ఉద్దేశ్యంతో పలు అంతర్జాతీయ సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇందులో భాగంగా ఆరోగ్యకరమైన ప్రపంచం కోసం ప్రతి యేటా జులై 28వ తేదీన ప్రపంచ ప్రకృతి పరిరక్షణ దినోత్సవం జరుపుకుంటున్నాం. జీవ వైవిధ్యానికి, అటవీ సంరక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా పలు సంస్థలు పనిచేస్తున్నాయి. ప్రకృతి పరిరక్షణకు కృషి చేస్తున్నాయి. ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ వంటి సంస్థలు ప్రకృతి పరిరక్షణ కోసం పటిష్టమైన చర్యలు తీసుకోవడానికి సంకల్పించడం హర్షదాయకం. దీనితోపాటు అన్నిదేశాల ప్రభుత్వాలు ప్రకృతి పరిరక్షణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలి. అందమైన ప్రకృతిలో మమేకమైన మనం ప్రకృతి పట్ల నిర్లక్ష్యం ప్రదర్శిస్తూ పర్యావరణాన్ని కలుషితం చేయడం పచ్చదనాన్ని నిర్వీర్యంచేస్తూ, హానికారక రసాయనాల మధ్య అత్యంత సౌకర్యవంతంగా జీవిస్తున్నామనే భ్రమలో ఉన్నాం. కోట్ల సంఖ్యలో రోడ్లపై తిరిగే వాహనాలు బిలియన్ టన్నుల కర్బన ఉద్గారాలను వెదజల్లుతున్నాయి. శిలాజ ఇంధనాల వాడకం మానవ జీవితాలకు మరణశాసనం లిఖిస్తున్నాయి. శాస్త్ర విజ్ఞానం వలన రూపొందించబడ్డ అనేక యంత్రాలు, ఎలక్ట్రానిక్ గృహోపకరణాలు, వ్యవసాయంలో, పరిశ్రమల్లో వినియోగించే రసాయనాలు అత్యంత హానికరమైన కాలుష్యాన్ని వెదజల్లుతూ, వాతావరణాన్ని కలుషితం చేస్తూ, పర్యావరణానికి, ప్రకృతికి చేటు తెస్తున్నాయి. ఆరోగ్యవంతమైన ప్రకృతిలో అనారోగ్యవంతమైన కాలుష్యాన్ని నింపి స్వీయ వినాశనాన్ని కొనితెచ్చుకుంటున్నమానవ ఆలోచనల్లో మార్పురావాలి. ప్రస్తుతం ఎనిమిది బిలియన్ల జనాభాకు సరిపడా వనరులను ప్రకృతి నుండి వినియోగించడం వలన వనరుల కొరత ఏర్పడుతుంది. మానవ విజ్ఞానమే ఇందుకు తగిన పరిష్కారం అన్వేషించాలి. ప్రకృతికి హానికలిగించని రీతిలో సైన్స్ పరిశోధనలు సాగాలి. అనవసరమైన,కృత్రిమమైన జీవన పద్ధతులకు స్వస్తి చెప్పాలి. ప్రకృతికి హాని కలిగించని సహజ సిద్ధమైన జీవన శైలిని ప్రతి ఒక్కరూ స్వాగతించాలి.ప్లాస్టిక్ వినియోగాన్ని రూపుమాపి, సముద్ర జీవులను రక్షించడంద్వారా జీవ వైవిధ్యాన్ని కాపాడుకోవాలి. అలాగే మానవాళికి శాపంలా మారిన కాలుష్య భూతాన్ని నిలువరించాలి. మానవ చర్యల వలనే అధిక శాతం కాలుష్యం ఏర్పడుతున్నది. మనం వినియోగించే శిలాజ ఇంధనాల వలన విపరీతమైన కాలుష్యం ఏర్పడుతున్నది.ప్రకృతిలో సహజంగా లభించే గాలి,సూర్యకాంతిని వినియోగించి ప్రజల అవసరాలను తీర్చవచ్చు. పునరుత్పాదక శక్తివనరులు ఎప్పటికీ తరగవు. పునరుత్పాదక శక్తివనరులను వినియోగించి అతి తక్కువఖర్చుతో ఎక్కువ ప్రయోజనాలు పొందవచ్చు. పచ్చని ప్రకృతి జీవకోటి మనుగడను, జీవజాతికి నెలవైన ధరిత్రిని పదికాలాలపాటు పదిలంగా కాపాడగలదు. కాలుష్య కోరల్లో చిక్కుకుని విలవిల్లాడుతున్న మానవాళిని కాపాడాలంటే విరివిగా మొక్కలను పెంచాలి. అడవులను సంరక్షించాలి.ప్రపంచంలో సుమారు పదిబిలియన్ల ఎకరాల అటవీప్రాంతం ఉంది. భారతదేశ భూభాగంలో సుమారు 25శాతం అటవీ విస్తీర్ణం కలదు. ప్రతిసంవత్సరం ప్రపంచంలో పది మిలియన్ల హెక్టార్లలో అడవులను నరికివేయడం వాటిస్థానంలో సగం అడవులను పెంచడం జరుగుతున్నది. అంటే యేటా సగం అడవులను విధ్వంసం చేస్తున్నాం.ఇలాంటి ప్రకృతి విధ్వంస కార్యకలాపాలను అరికట్టాలి. మనం సైన్స్‌అందించిన ఫలితాలను ఆస్వాదిస్తూ, ప్రకృతిలో నిక్షిప్తమైన జ్ఞానాన్ని తృణీకరిస్తున్నాం. దాని ఫలితమే కృత్రిమ జీవన విధానం. స్వార్థం, సమూహం కోసం కాకుండా వ్యక్తిగత ప్రయోజనాల కోసంవినియోగపడితే అలాంటి స్వార్థంఇతర మానవ జాతికిఉపద్రవంగా మారడంఖాయం.ఎన్ని విపత్తులుసంభవిస్తున్నా, ప్రకృతి పట్ల ప్రదర్శిస్తున్న నిర్లిప్తత,నిర్లక్ష్యం మారని మానవ నైజం మూర్ఖత్వానికి పరాకాష్టగా చెప్పవచ్చు. ప్రస్తుత ప్రపంచాన్ని అనేక సమస్యలు పట్టి పీడిస్తున్నాయి. మానవాళినే కాకుండా ఈ సమస్త సృష్టిలోని సకల జీవరాశులను అంతంచేసే మానవతప్పిదాల పర్యవసానమే ప్రకృతివిలయాలకు మూలకారణం. ఇకనైనా మన దృక్పథంమారాలి. విజ్ఞతతో ఆలోచించి, బాధ్యతతో మెలగి, సర్వమానవాళి మనుగడకు చేయూతనివ్వాలి. ప్రకృతి పరిరక్షణ విషయంలో ప్రపంచప్రజలంతా సమిష్టిబాధ్యతతో మెలగాలి. ప్రకృతిని పచ్చదనంతో నింపాలి. అడవులను నరకడం ఆపాలి. ప్రకృతిని విధ్వంసం చేసే మానవ దుశ్చర్యలకు చరమగీతం పాడాలి. ●

# కాలేయ వ్యాధి పట్ల అవగాహన అవసరం

రామ కిష్టయ్య సంగనభట్ల

కాలేయం మెదడు తరువాత శరీరంలో రెండో అతి పెద్ద, రెండో అత్యంత క్లిష్టమైన అవయవం. కాలేయం జీవక్రియలను, జీర్ణవ్యవస్థను నియంత్రించడంలో, శరీరంలోని వ్యర్థపదార్థాలను తొలగించుటలో ఎంతగానో సహాయం చేస్తుంది. రోగ నిరోధక శక్తి, జీర్ణక్రియ, జీవక్రియ, గ్రహించిన పోషకాల నిల్వ, విసర్జనకు సంబంధించిన కీలకమైన విధులను నిర్వహించడానికి ఇది బాధ్యత వహిస్తుంది. ప్రపంచ కాలేయ వ్యాధి దినోత్సవం ప్రతి యేటా జులై 28న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు.వైరల్ హైపటైటిస్ గురించి అవగాహన పెంచడం, హైపటైటిస్ నిర్మూలించేలా ప్రపంచ నలుమూలల ఉన్న ప్రజలను ప్రోత్సహించడం, అలాగే హైపటైటిస్‌తో బాధపడుతున్న లక్షలాది మందిని గుర్తించే లక్ష్యంతో ఈ రోజును ఏర్పాటు చేశారు. హైపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్ బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజు జులై 28 నాడు జరుపబడుతుంది. ప్రతి సంవత్సరం 100కిపైగా దేశాలలో ప్రదర్శనలు,ప్రచారాలు, కచేరీలు, టాక్‌షోలు, ఫ్లాష్‌మాబ్స్, టీకా డ్రైవ్‌లు వంటి కార్యక్రమాలు నిర్వహించబడుతాయి. 2004 అక్టోబరు 1న యూరోపియన్, మిడిల్ ఈస్టర్న్ పేషెంట్ గ్రూప్స్,బేబీ మురియెల్ సమన్వయంతో అంతర్జాతీయ హైపటైటిస్ సి అవగాహన దినోత్సవం జరిగింది. వేర్వేరు సమూహాలు వేర్వేరు తేదీలలో ఈ దినోత్సవాన్ని జరుపుకున్నాయి. ఈ కారణంగా 2008లో వివిధ ప్రాంతాలలోని రోగులసమూహాల సహకారంతో ప్రపంచ హైపటైటిస్ అలయన్స్ సంస్థ మే 19ను మొదటి ప్రపంచ కాలేయవ్యాధి దినోత్సవంగా ప్రకటించింది.కాలేయవ్యాధి దినోత్సవం నిర్వహించాలన్న ఆలోచన కటక్‌లో వచ్చింది. హెపటైటిస్-బి వైరస్‌ను కనుగొన్న నోబెల్‌బహుమతి గ్రహీత శాస్త్రవేత్త బారుచ్ శామ్యుల్ బ్లూమ్‌బర్గ్ గౌరవార్థం ఆయన పుట్టిన రోజైన జులై 28న ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని కటక్ గ్యాస్ట్రో ఎంటరాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎన్.పి.సింగ్ ప్రతిపాదించాడు. 2010 మే నెలలో జరిగిన 63వ ప్రపంచ ఆరోగ్య సభలో ఈ ప్రతిపాదన ఆమోదించబడి, జులై 28న ప్రపంచకాలేయ వ్యాధి దినోత్సవంగా ప్రకటించబడింది.కాలేయ వ్యాధి ప్రపంచవ్యాప్తంగా వందల మిలియన్ల ప్రజలపై ప్రభావి తం చూపిస్తుంది. ఈ వ్యాధితీవ్రత వల్ల దీర్ఘకాలిక వ్యాధికిగురై ప్రతి సంవత్సరం 1.34 మిలియన్ల మంది చనిపోతున్నారు. బాధితుల్లో 12.22శాతం మంది 30 ఏళ్ల లోపు వారుంటే 40 యేళ్లలోపు వారు 25.8శాతం, 50 ఏళ్లలోపు వారు 28.10 శాతం, 60యేళ్లలోపువారు 21.74 శాతం ఉండడంగమనార్హం. సాధారణంగా మద్యం, మాంసం, ఆయిల్‌ఫుడ్ అతిగా తీసుకునేవారే ఎక్కువగా కాలేయ జబ్బుల బారిన పడుతుంటారు. ఆశ్చర్యకరమైన అంశమేమిటంటే కనీస బరువుతో ఉన్నవారు, ఎలాంటి దురలవాట్లు లేనివారు సైతం ప్రస్తుతం ఫ్యాటీ లివర్‌తో బాధపడుతున్నారు. ఇలా ప్రతి పది మందిలో ఐదారుగురు ఈసమస్యతో బాధపడుతుండడం ఆందోళన కలిగించే అంశం. కాలేయ మార్పిడి తప్పనిసరైన పరిస్థితుల్లో కుటుంబ సభ్యుల్లో ఎవరైనా అవసరమైన వారికి తమ కాలేయాన్ని దానం చేసేందుకు ముందుకు వచ్చినా,వయసు, బ్లడ్ గ్రూప్ మ్యాచింగ్ కావడం లేదు.ఒకవేళ మ్యాచ్ అయినాప్రభుత్వ ఆస్పత్రుల్లో ఎక్కడా లైవ్ డోనర్ సర్జరీలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు లేకపోవడంతో ఆశించినస్థాయిలో చికిత్సలు జరగడం లేదు. నిల్వఉంచిన ఆహారపదార్థాలలో ఎక్కువ శాతం కృత్రిమ కొవ్వులు, కృత్రిమ చక్కెరలుంటాయి. ఇవి ఆరోగ్యంపై పెను ప్రభావాన్ని చూపించగలవు. ఊబకాయం,అస్తవ్యస్త జీవక్రియలు, జీర్ణాశయ పనితీరు మందగింపు,మూత్రాశయ సంబంధిత సమస్యలు,రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు హెచ్చుమీరడం, రక్తపోటు,హృదయ సంబంధిత వ్యాధులు మొదలైన వాటికికారణం అవుతుంటాయి.ఉప్పు అధికంగా తీసుకోవడం కాలేయ కణాలకు కూడా అసౌకర్యాన్నికలిగించి ఫైబ్రోసిస్‌కుదారితీస్తుంది. ముఖ్యంగా డీప్‌ఫ్రైచేసిన నిల్వఉంచి ఆహార పదార్థాల కారణంగా శరీరంలో అధికకొవ్వులు పేర్కొనిపోవడం వంటి సమస్యలకు దారితీస్తుంది. నోటిద్వారా తీసుకున్న ఏఆహారమైనా అది ఖచ్చితంగా కాలేయానికి ఏదోఒక రూపంలో చేరుతుంది.కావున తీసుకునే ఆహార ప్రణాళికలో భాగంగా తృణధాన్యాలు,ప్రోటీన్లు,పాల పదార్థాలు, పండ్లు,కూరగాయలు,ఆరోగ్యకర కొవ్వుపదార్థాలు తీసుకోవడంతో కాలేయం ఆరోగ్యంగాఉండేలా జాగ్రత్త తీసుకోవచ్చు. ●

# పేదరిక నిర్మూలనకు ఎన్నో సవాళ్లు

డి.జె మోహనరావు

ప్రాచీన కాలంలో ప్రజల పేదరికాన్ని గణించడంలో కేవలం కూడు, గూడు, గుడ్డ అంటే పొట్ట నింపుకోవడానికి తిండి, తలదాచుకోవడానికి ఇల్లు, ఒళ్లు కప్పుకోడానికి బట్ట, ఈ మూడు కారకాలు మాత్రమే ప్రధాన భూమిక పోషించాయి. కాలక్రమేణా మనిషి అవసరాలు పెరగడం వలన ఆధునిక సమాజంలో పేదరికాన్ని అంచనా వేయడంలో మరికొన్ని పరిశీలనలను చేర్చవలసి వచ్చింది. ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న దేశాల పేదరికాన్ని లెక్కించడంలో 2010 సంవత్సరం నుండి యునైటెడ్ నేషన్స్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ (యు.యన్.డి.సి), ఆక్స్‌ఫర్డ్ పావర్టీ అండ్ హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇనిషియేటివ్ సంస్థలు సంయుక్తంగా బహుమితీయ పేదరిక సూచిక (గ్లోబల్‌మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ -యం.పి.ఐ) నివేదికలను ప్రతీ సంవత్సరం విడుదల చేస్తున్నాయి. 2023 సంవత్సరానికి గాను జులై 11వ తేదీన నివేదికను విడుదల చేశాయి. ఈ నివేదిక ప్రధానంగా ఒక కుటుంబ ఆరోగ్య, విద్య, జీవన ప్రమాణాలను కొలమానంగా తీసుకొని తయారు చేస్తారు. ఈ మూడింటిలో మరికొన్ని సూచికలు ఉన్నాయి. అవి ఆరోగ్య కొలమానంలో పిల్లల మరణాలు, పోషణ అనే రెండు సూచికలు, విద్యా కొలమానంలో పాఠశాల విద్యాసంవత్సరాలు, పాఠశాల హాజరు అనే రెండు సూచికలు, జీవన ప్రమాణ కొలమానంలో వంటచెరకు,పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్,గృహం, ఆస్తులు అనే ఆరు సూచికలు కలవు. మొత్తం 10సూచికలను ఆధారంగా చేసుకొని కుటుంబ పేదరికాన్ని లెక్కిస్తారు. ఈ పది సూచికాలలో మూడింట ఒక వంతు లేదా అంతకంటే ఎక్కువ కోల్పోయినట్లయితే వారు బహుమితీయంగా పేదవారిగా ఒక సగం లేదా అంతకంటే ఎక్కువ సూచికలను కోల్పోయిన వారు తీవ్ర బహుమితీయ పేదరికంలో జీవిస్తున్నారని లెక్కిస్తారు. ఈ సంవత్సరం ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న 110 దేశాలలో 92 శాతం అనగా 6.1 బిలియన్ల ప్రజల పేదరిక స్థితిగతులను గణించి నివేదికను విడుదల చేశారు.మొత్తం 6.1 బిలియన్ ప్రజల్లో 1.1 బిలియన్ల (18శాతం) మంది తీవ్ర పేదరికంలో జీవిస్తున్నారు. సబ్-సహారా ఆఫ్రికా దేశాలలో 534 మిలియన్లు (47.8 శాతం) మంది దక్షిణాసియా దేశాలలో 389 మిలియన్లు (34.9 శాతం) మంది, తూర్పు ఆసియా, పసిఫిక్ ప్రాంత దేశాలలో 106 మిలియన్లు,అరబ్ దేశాల్లో 53 మిలియన్లు, లాటిన్ అమెరికా, కరేబియాన్ దేశాలలో 33 మిలియన్లు,



యూరప్ మధ్య ఆసియా దేశాలలో రెండు మిలియన్ల మంది పేద ప్రజలు ఉన్నారు. ప్రతి ఆరుగురిలో ఐదుగురు పేదలు సబ్‌సహారా ఆఫ్రికా, దక్షిణాసియా దేశాలకు చెందినవారు. ఈ పేదలలో 387 మిలియన్ల మంది అల్పఆదాయ దేశాలకు, 730 మిలియన్ల మంది మధ్య ఆదాయ దేశాలలో ఉన్నారు.వీరిలో 566మిలియన్లు మంది 18 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలే! 84 శాతం మది పేదలు గ్రామీణ ప్రాంతానికి చెందిన వారు ఉన్నారు. 824 నుండి 991 మిలియన్ల మంది పేదలు తగినంత పారిశుధ్యం, వంటచెరకు లేకుండా జీవిస్తున్నారు. పేదరికం రేటు పిల్లల్లో 27.7 శాతం, పెద్దలలో 13.4 శాతం ఉంది. భారతదేశంతోసహా 25దేశాలు 15 సంవత్సరాలలో తమ గ్లోబల్ యం.పి.ఐ విలువలను విజయవంతంగా సగానికి తగ్గించాయి. ఈ దేశాల్లో కంబోడియా, చైనా, కాంగో, హోండురాస్, ఇండియా, ఇండోనేషియా, మొరాకో, సెర్బియా, వియత్నాం ఉన్నాయి. అయితే కోవిడ్-19 మహమ్మారి కాలంలో సమగ్ర డేటాలేకపోవడం తక్షణ అవకాశాలను అంచనావేయడంలో సవాళ్లను కలిగిస్తుంది. 2005-06, 2019-21 మధ్య 415 మిలియన్ల మంది భారతీయులు పేదరికం నుండి బయటపడ్డారు. బహుమితీయ పేదలు, పోషకాహారం లేని వ్యక్తుల శాతం 2005-2006లో 44.3శాతం నుండి 2019-2021 లో 11.8శాతానికి తగ్గింది. పిల్లల మరణాలు 4.5 శాతం నుండి 1.5శాతానికి తగ్గాయి. తాగునీటి సూచికలో బహుమితీయంగా పేదలు వెనుకబడిన వారిశాతం ఈకాలంలో 16.4 నుండి 2.7కి,విద్యుత్ (29 శాతం నుండి 2.1 శాతానికి), గృహ నిర్మాణ 44.9 శాతం నుండి 13.6 శాతానికి పడిపోయింది. పేదరికం తగ్గుదల సమానంగా ఉంది. ప్రాంతాలు,సామాజిక ఆర్థిక సమూహాలను తగ్గించింది. వెనుకబడిన కుల సమూహాలలో పిల్లలు, ప్రజలతోసహా పేద రాష్ట్రాలు, సమూహాలు అత్యంత వేగంగా సంపూర్ణ పురోగతిని కలిగి ఉన్నాయి. ఈ విధంగా మనదేశంలో పేదరికం తగ్గడానికి ప్రస్తుత కేంద్ర సామాజిక అభివృద్ధి పథకాలు అయిన మహాత్మాగాంధీ జాతీయగ్రామీణ ఉపాధి హామీ పథకం, జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్, గ్రామీణ కౌసల్య యోజన, ప్రధానమంత్రి ఆవాస్‌యోజన,ప్రధానమంత్రి గ్రామ్‌సడక్ యోజన, మొదలగు కేంద్ర ప్రభుత్వ పథకాలు, వివిధ రాష్ట్రాలలో అమలు చేస్తున్న పేదరిక నిర్మూలనా పథకాలు అమలు చేయడం ప్రధాన కారణాలుగా చెప్పొచ్చు. ఈ సంవత్సరంలోనే మనదేశ జనాభా చైనాను అధిగమించింది. పేదరికం పెరగకుండా ఉండాలంటే మన ముందు ఎన్నోసవాళ్లు ఉన్నాయి. 2030నాటికి ప్రతిచోటా పేదరికాన్ని అన్నిరకాలుగా అంతంచేయాలని నివేదికలో తెలిపారు. ●




## బెంగళూరు ఉగ్రవాదులను సిసిబికి అప్పగించాలి: ప్రత్యేక కోర్టు ఆదేశాలు

**బెంగళూరు, జులై 27:** బెంగళూరులో ఇటీవల జరిగిన వరుస బాంబు పేలుళ్ల కుట్రలో అరెస్టు అయిన ఐదుగురు అనుమానిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను 10 రోజుల పోలీసు కస్టడీకి తరలించాలని ఎన్ఐఏ ప్రత్యేక కోర్టు ఆదేశించింది. జూన్ 19న హెబ్బాల్ సమీపంలోని సుల్తాన్ పాళ్యకు చెందిన సయ్యద్ సుహైల్ ఖాన్ ఇంటిపై బెంగళూరు సిసిబి పోలీసులు దాడులు చేశారు. తర్వాత పులకేశి నగర్‌కు చెందిన సోహైల్, మహ్మద్ ఫైజల్ రబ్బానీ, కొడిగేహళ్లికి చెందిన మహ్మద్ ఉమర్, జహీద్ తబ్రేజ్, ఆర్‌టి నగర్‌కు చెందిన సయ్యద్ ముదసిర్ పాషాలను బెంగళూరు సిసిబి పోలీసులు అరెస్టు చేశారు. తదుపరి విచారణ నిమిత్తం బెంగళూరు సిసిబి అధికారులు అతడిని 7 రోజుల పోలీస్ కస్టడీకి తీసుకున్నారు. ఈ కేసులో విచారణ నిమిత్తం జైలులో ఉన్న 2008 బెంగళూరు వరుస బాంబు పేలుళ్ల కేసులో నిందితుడు నసీర్‌ను అరెస్టు చేసేందుకు బాడీ వారెంట్ జారీచేయాలని కోరుతూ బెంగళూరు సిసిబి పోలీసులు ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. ఈ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం నసీర్‌ను కోర్టు ముందు హాజరుపరచాలని పోలీసులను ఆదేశించింది. ఐటీహబ్ బెంగళూరును చాలాకాలం నుంచి ఉగ్రవాదులు టార్గెట్ చేసుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంతకుముందు కూడా బెంగళూరులో వరుస బాంబు పేలుళ్లు జరిగాయి. ఐటీహబ్‌ను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తే మన ఉనికినిచాటుకున్నట్లు అవుతుందని ఉగ్రవాదులు బెంగళూరును టార్గెట్ చేసుకునే అవకాశముందని గతంలో పోలీసు అధికారులు అనుమానం వ్యక్తంచేశారు.



## మణిపూర్ విద్యార్థులకు.. ఢిల్లీ పాఠశాలల్లో అడ్మిషన్లు!

**న్యూఢిల్లీ,జులై 27:** హింసతో మణిపూర్ అట్టుడుకుతోంది. ఈ నేపథ్యంలో అక్కడి పిల్లల భవిష్యత్తుపై ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలోని వివిధ పాఠశాలల్లో మణిపూర్ బాధిత పిల్లలకు తాత్కాలికంగా ప్రవేశాలు కల్పించాలని నిర్ణయించింది. ప్రవేశాలను సులభతరం చేసేలా విద్యాశాఖ సమగ్ర మార్గదర్శకాలను జారీచేసింది. ఒకటి నుంచి తొమ్మిదో తరగతి వరకు ఈ అడ్మిషన్లను ఇవ్వనున్నారు. పిల్లలకు ప్రవేశాలు కల్పించేందుకు సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇచ్చింది. అయితే మణిపూర్ ప్రభుత్వం లేదా సిడబిఎస్ఇ జారీ చేసిన మార్క్ షీట్ల ఆధారంగా ప్రవేశాలు కల్పించనున్నారు. దీంతోపాటు వారికి నివాస రుజువు పొందడానికి సహాయం చేయాలని పాఠశాల యాజమాన్యానికి సూచించింది. స్టూడెంట్ ఆర్గనైజేషన్ అడ్మిషన్ కోసం ఎన్‌సిఆర్, డిడిఇలలో సమన్వయం చేసుకోవాల్సి ఉంటుంది. అడ్మిషన్ డైరెక్టర్ నందిని మహారాజ్ అధ్యక్షతన జులై 5న జరిగిన సమావేశంలో విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో ప్రవేశం కల్పించాలని నిర్ణయించారు. పాఠశాలలకు అనుగుణంగా విద్యార్థులకు వారి కుటుంబాలకు సలహాదారుగా ఇవిజిసి సేవలు అందిస్తుంది. వీరితో పాటు సెకండరీ విద్యార్థులకు కూడా అడ్మిషన్ ఇవ్వనున్నారు. అవసరమైన పత్రాలు లేని విద్యార్థులతో ఫోన్‌లో సంప్రదించి అడ్మిషన్లు కల్పించాలని డిడిఇ, ఎన్ఐఒఎస్‌లను విద్యాశాఖ ఆదేశించింది. ఈ ప్రక్రియను పర్యవేక్షించేందుకు ప్రతి జిల్లాకు ఒక నోడల్ ఇంఛార్జి ఉంటారు.



## ఎట్టకేలకు ఇడి డైరెక్టర్ పదవీకాలం పెంచిన సుప్రీంకోర్టు

### సెప్టెంబరు 15దాకా కొనసాగనున్న సంజయ్ మిశ్రా

**న్యూఢిల్లీ, జులై 27:** ప్రజలు, దేశ ప్రయోజనాల దృష్ట్యా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) డైరెక్టర్ సంజయ్‌కుమార్ మిశ్రా పదవీకాలాన్ని సెప్టెంబరు 15 వరకు పొడిగించామని సుప్రీంకోర్టు గురువారం ప్రత్యేక విచారణ సందర్భంగా పేర్కొన్నది. అయితే..ఇడి డెరెక్టర్‌గా మిశ్రా కొనసాగడం చెల్లదని, అలాగే చట్టవిరుద్ధమని ఈ నెల11న కింది కోర్టు తీర్పు చెప్పింది. అంతేకాకుండా ఈనెల 31వ తేదీన పదవి నుంచి తప్పుకోవాలని కోర్టు ఆదేశించింది. అయితే..సరిగ్గా తుదిగడువుకు నాలుగురోజుల ముందు కేంద్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో అత్యవసర దరఖాస్తును దాఖలు చేసింది. దేశానికి కీలకమైన తరుణంలో ఇడి డైరెక్టరుగా మిశ్రా అవసరం ఎంతగానో ఉందని, ఫైనాన్సియల్ ఆక్షన్ టాస్క్‌ఫోర్సు (ఎఫ్‌ఎటిఎఫ్)ను సమర్థవంతంగా కొనసాగించడానికి ఆయన పదవిలో ఉండడంఅవసరమని కేంద్రప్రభుత్వం ఆ దరఖాస్తులో పేర్కొన్నది.ఆయన వచ్చే అక్టోబరు 15వరకు పదవిలో కొనసాగేలా సుప్రీంకోర్టు అనుమతించాలని కోరింది. మిశ్రా ఇప్పటికే మూడోసారి పొడగింపులో ఉండటమేకాక, ఇడి చీఫ్‌గా ఐదవ యేడాది కొనసాగుతున్నారు. ప్రస్తుతం దేశం అంతర్జాతీయ గౌరవం ప్రమాదంలో పడిందని కేంద్రం సుప్రీంకోర్టులో విజ్ఞప్తి చేసింది. సాధారణ పరిస్థితుల్లోనైతే ఒకసారి కోర్టు మిశ్రా కొనసాగింపు చట్టవిరుద్ధమని ప్రకటించిన తర్వాత కేంద్ర ప్రభుత్వ విజ్ఞప్తిని సుప్రీంకోర్టు స్వీకరించేది కాదన్నారు. కానీ, ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా జస్టిస్ బిఆర్ గవాయ్ నేతృత్వంలోని స్పెషల్ బెంచ్ మిశ్రాను వచ్చే సెప్టెంబరు 15వరకు ఇడి డైరెక్టరుగా కొనసాగేందుకు అనమతి ఇచ్చింది.ఈ బెంచ్‌లో జస్టిస్‌లు విక్రమ్‌నాథ్, సంజయ్ కరోల్ ఉన్నారు. మిశ్రాకు ఇడి డైరెక్టరుగా ఇదే చివరి అవకాశమని, ఇకనుంచి కేంద్రం నుంచి పొడిగింపుపై ఎటువంటి దరఖాస్తులను అనుమతించబోదని సుప్రీంకోర్టు స్పెషల్ బెంచ్ స్పష్టం చేసింది. అంతేకాకుండా వచ్చే సెప్టెంబరు 15-16 అర్ధరాత్రితో మిశ్రా పదవీకాలం ముగుస్తుందని పేర్కొన్నది.

## దేశంలో కరోనా తాజా కేసులు-42

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూలై27:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24గంటల్లో దేశవ్యాప్తంగా 42 కేసులు నమోదయ్యాయి.మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తంబాధితుల సంఖ్య 4,49,95,434కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమశాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,62,067 మంది కోలుకోగా 1452మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,915కు చేరినట్లు కేంద్రప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,70,101కి చేరగా,80,21,475మంది వరకు కోలుకున్నారు.1,48,556 మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసులసంఖ్య 69,07,095కిచేరింది.అందులో 68,34,137 మంది కోలుకున్నారు. 71,945మంది మరణించారు.

## శరణార్థులకు ఖలిస్థానీ ముసుగు.. శిక్షణనిస్తున్న యుకె న్యాయవాదులు

**లండన్, జులై 27:** భారత్ నుంచి అక్రమంగా యుకెలోకి ప్రవేశించిన శరణార్థులకు ఆ దేశంలో ఆశ్రయం కల్పించేందుకు స్థానిక న్యాయవాదులు ఖలిస్థానీ ముసుగు తొడుగుతున్నారని డెయిలీ మెయిల్ పత్రిక వెల్లడించింది. శరణార్థులకు ఆశ్రయం కల్పించేందుకు రూపొందించిన చట్టాల్లోని లొసుగులను తమకు అనుకూలంగా మార్చుకొని ఈ తరహా దర్యాప్తు పాల్పడుతున్నారని ఆరోపించింది. ఇందుకోసం డెయిలీ మెయిల్ పత్రిక ప్రత్యేకంగా రహస్య ఆపరేషన్ చేపట్టినట్లు తెలిపింది. సముద్రమార్గం ద్వారా చిన్న పడవల్లో యుకెకు చేరుకున్న భారతీయులకు స్వదేశంలో ప్రాణహాని ఉందని కోర్టులను నమ్మిస్తున్నట్లు తెలిపింది. 'భారత్ నుంచి యుకెలోకి అక్రమంగా ప్రవేశించిన వారికి వేర్వేరు కారణాలను సాకుగా చూపి, వారి ప్రాణాలకు భారత్‌లో ముప్పు ఉందని బ్రిటన్‌లోని న్యాయస్థానాలను నమ్మిస్తున్నారు. ఇందుకోసం కుల, మతాంతర ప్రేమ వ్యవహారాలు, ప్రభుత్వ వ్యతిరేక రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొనడం, స్వలింగ



సంపర్కులు కావడం, ఖలీస్థాన్‌కు మద్దతు పలకడం, రైతుఆందోళనల్లో పాల్గొనడం వంటి వాటిని కారణాలుగా చూపుతున్నారు. అక్రమంగా వలస వచ్చిన వారిని యుకె న్యాయస్థానంలో ప్రశ్నించినప్పుడు, పైన పేర్కొన్న వాటిలో ఏదో ఒక కారణం చెప్పాలని న్యాయవాదులు సూచిస్తున్నారు' అని సదరు పత్రిక తెలిపింది. ఇందుకోసం న్యాయవాదులు ఒక్కో శరణార్థి నుంచి 5వేల నుంచి 10వేల పౌండ్లు వసూలు చేస్తున్నారని వెల్లడించింది. యుకెలో ఆశ్రయం పొందాలంటే శరణార్థులు పైన పేర్కొన్న వాటిలో ఏదో ఒక కారణాన్ని న్యాయమూర్తి ఎదుట చెప్పేలా వారికి శిక్షణ కూడా ఇస్తున్నారు. ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడుతున్న సుమారు 40కిపైగా న్యాయ సంస్థలపై యుకె అధికారులు దర్యాప్తు చేపట్టినట్లు తెలిపింది. ఈ పత్రిక కథనాన్ని బ్రిటన్ ప్రధాని రిషి సునాక్ ట్విట్టర్‌లో షేర్‌చేశారు. 'లేబర్ పార్టీ, న్యాయవాదులు, క్రిమినల్ గ్యాంగ్‌లు అన్నీ ఒకవైపు ఉన్నాయి. చట్టవిరుద్ధంగా శరణార్థులను దేశంలోకి తీసుకొచ్చే వ్యవస్థను వారు ప్రోత్సహిస్తున్నారు' అని ట్వీట్ చేశారు. ఈ ట్వీట్‌పై బ్రిటన్ బార్ కౌన్సిల్ ఆగ్రహం వ్యక్తంచేసింది.'ప్రధాని వ్యాఖ్యలు యుకె న్యాయవాదులు, న్యాయవ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీసేలా ఉన్నాయి. బార్ కౌన్సిల్ పరిధిలోని న్యాయవాదులు ఎవరైనా ఇలాంటి చర్యలకు పాల్పడినట్లు ఆధారాలు లభిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటాం' అని బార్ కౌన్సిల్ వైస్ ఛైర్మన్ శామ్ టౌన్‌ఎండ్ తెలిపారు.

## 'గృహలక్ష్మి'కి పోటెత్తిన మహిళలు.. 6 రోజుల్లో 60 లక్షల దరఖాస్తులు

**బెంగళూరు, జులై 27:** కర్ణాటక ఎన్నికల హామీల్లో భాగంగా కాంగ్రెస్ ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చిన గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయి. సగటున రోజుకు 10 లక్షల మంది ఈ స్కీమ్‌కు దరఖాస్తు చేసుకొంటున్నారు. పథకాన్ని ప్రారంభించిన తొలి ఆరు రోజుల్లోనే 60లక్షల మందికి పైగా గృహలక్ష్మికి అప్లికేషన్లు సమర్పించారని రాష్ట్ర ప్రభుత్వం వెల్లడించింది. జులై 19న కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరా మయ్య గృహలక్ష్మి పథకాన్ని అధికారికంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా 1.28 కోట్ల మంది అర్హులైన మహిళలు ఈ పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చని సిఎం తెలిపారు. అర్హులైన వారికి ప్రతి నెలా రూ.2వేలను ఇవ్వనున్నారు. అంటే యేడాదికి రూ.24వేలను మహిళలకు అందించ నున్నారు. గతవారం ఈ పథకం ప్రారంభం కాగా, తొలి ఆరు రోజుల్లోనే 62 లక్షల మంది దీనికి దరఖాస్తు





చేసుకున్నట్లు ప్రభుత్వం తెలిపింది. 'ఈ పథకానికి విశేష స్పందన లభిస్తోంది. ఈ వారాంతానికి 70లక్షల అర్హులైన మహిళలు దరఖాస్తులు చేసుకుంటారని భావిస్తున్నాం' అని సీనియర్ అధికారి ఒకరు వెల్లడిచారు. అర్హులైన లబ్ధిదారులకు ఆగస్టు 16 తర్వాత నేరుగా వారి ఖాతాల్లోనే నగదు జమ కానుందని సిఎం ఇప్పటికే చెప్పారు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ ఐదుగ్యారెంటీలు ప్రకటించిన విషయం విదితమే. రాష్ట్రంలో ప్రతి కుటుంబానికి 200యూనిట్లు ఉచిత కరెంటు,మహిళలకు నెలకు రూ.2వేలు, బిపిఎల్ కుటుంబానికి ఉచితంగా పదికిలోలబియ్యం, నిరుద్యోగులకు రూ.3 వేలభృతి, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం వంటి హామీలు కీలకమైనవి.

## రాజస్థాన్ సిఎం అలక.. ఆపై ప్రధానికి అలా ఆహ్వానం

**జైపూర్,జులై 27:** ప్రధాని కార్యక్రమానికి సంబంధించిన కార్యక్రమంలో తన ఆహ్వాన ప్రసంగానికి సమయం ఇవ్వనందున తాను కార్యక్రమానికి హాజరకావడంలేదని ఈ విధంగా ట్విట్టర్‌లో మా ఆహ్వానాన్ని అందుకోండంటూ రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్ నరేంద్ర మోడీకి ఆహ్వానాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ అనారోగ్యం కారణంగా ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారని, ఆయన వీలైనంత తొందరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానన్నారు. శిఖర్ వేదికగా కిసాన్ సమ్మాన్ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు రాజస్థాన్ విచ్చేశారు ప్రధానమంత్రి నరేంద్రమోడీ. అంతకు ముందు ఈ కార్యక్రమానికి షెడ్యూలును విడుదల చేసింది ప్రధాని కార్యాలయం. కానీ అందులో రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ పేరు లేకపోవడంతో కోపగించి తాను కూడా ప్రధానిని ఆహ్వానించడానికి వెళ్లడం లేదని ట్విట్టర్ ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఇదే ట్విట్టర్ వేదికగా ప్రధానికి ఆహ్వానాన్ని తెలుపుతున్నానని అన్నారు.

అశోక్ గెహ్లాట్ తన సందేశంలో ఏమని రాశారంటే, గౌరనీయులైన ప్రధాన మంత్రి గారికి, మీ కార్యాలయం వారు కార్యక్రమానికి ముందుగా ఉండాల్సిన నా 3 నిమిషాల ఆహ్వాన ప్రసంగాన్ని తొలగించిన కారణంగా నేను స్వయంగా వచ్చి మీకు ఆహ్వానం తెలపలేకపోతున్నాను. అందుకే ఈ ట్విట్టర్ మాధ్యమం ద్వారా మీకు ఆహ్వానం తెలుపుతున్నానని, గడచిన ఆరు నెలల్లో ఏడో సారి పర్యటిస్తున్న మీరు అక్కడకు వచ్చి ఆహ్వానించి మీకు కొన్ని డిమాండ్లను తెలపాలని అనుకున్నాను. కానీ అది కుదరకపోవడతో ఈ



మాధ్యమం ద్వారా వాటిని మీ ముందుంచుతున్నానని ఐదు డిమాండ్లను రాశారు. దీనికి బదులుగా ప్రధాని కార్యాలయం స్పందిస్తూ, ప్రోటోకాల్ ప్రకారం మొదట షెడ్యూలులో మీ ఆహ్వాన ప్రసంగం చేర్చడం జరిగింది. కానీ మీ కార్యాలయం నుంచి మీరు కార్యక్రమానికి హాజరుకావడవం లేదని తెలిపారు. ప్రధాని గత పర్యటనల్లో మిమ్మల్ని ఆహ్వానించిన ప్రతిసారి మీకు హాజరయ్యారు. ఈ రోజు కార్యక్రమానికి కూడా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. అభివృద్ధి కార్యక్రమాల ఫలకాల మీద కూడా ఈ మీ పేరును చేర్చడంజరిగింది. మీకు తగిలిన గాయం మిమ్మల్ని ఇబ్బంది పెట్టనంతవరకు మీరు కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానిస్తున్నామని రాసింది.

## మోడీ 'రెడ్ డైరీ' విమర్శలు,'రెడ్ టమాటా' అంటూ కౌంటర్ ఇచ్చిన రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్

**జైపూర్, జులై 27:** ఇటీవల కాలంలో రాజస్థాన్ రాజకీయాల్లో రెడ్ డైరీ కలకలం సృష్టిస్తోంది. రాజస్థాన్ పర్యటనలో భాగంగా ప్రధాని మోడీ ఆ డైరీ ప్రస్తావన తెచ్చారు. అందులోని రహస్యాలు రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో అధికార పార్టీని నాశనం చేస్తాయని ఆయన విమర్శలు గుప్పించారు. ఆ వ్యాఖ్యలకు రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ కౌంటర్ ఇచ్చారు. ప్రధాని ఓ కల్పిత రెడ్ డైరీని చూడగలుగుతున్నారని, ఎరుపు రంగులో ఉన్న టమాటాలు, సిలిండర్లు



మాత్రం ఆయనకు కనిపించడంలేదని గెహ్లాట్ బదులిచ్చారు. రెడ్ డైరీ అనేది ఊహాజనితమైంది. అసలు అలాంటి డైరీ ఏది లేదు. ఆయన రెడ్ డైరీని చూడగలరు. కానీ రెడ్ సిలిండర్లు, రెడ్ టమాటాలను చూడలేరు. ధరల భారంతో ఎర్రగా మారిపోయిన ప్రజల ముఖాలు కనిపించడంలేదు. ఎన్నికల్లో ప్రజలు ఆయన రెడ్‌ఫ్లాగ్‌చూపిస్తారు అంటూ స్పందించారు. ఇటీవల కాలంలో టమాటా ధరలు ఆకాన్నంటిన సంగతి తెలిసిందే. దాంతో వాటిని కొనుగోలు చేయాలంటే ఆలోచించాల్సిన పరిస్థితి నెలకొంది. రాజస్థాన్ టూరిజం అభివృద్ధి కార్పొరేషన్‌లో అవకతవకలకు సంబంధించి చైర్మన్ ధర్మేంద్ర రాఠోడ్ ఇంట్లో ఇడి, ఆదాయ పన్నుశాఖ అధికారులు సోదాలు నిర్వహించిన వ్పుడు ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ సూచన మేరకు తాను రెడ్ డైరీని జాగ్రత్త పరిచానని రాజేంద్ర గుఢా తెలిపారు. అశోక్ గెహ్లాట్, ఆయన కుమారుడు వైభవ్ గెహ్లాట్‌ల సూచనలమేరకు డబ్బును ఎమ్మెల్యేలకు ఇచ్చానని రాఠోడ్ ఆ రెడ్ డైరీలో రాశారని వివరించారు. ఆ డైరీని రాఠోడ్ రాశారని, అందులో ముఖ్యమంత్రి ఆయన కుమారుడి పేర్లున్నాయని ఆరోపించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల గురించిఅసెంబ్లీలో సొంత ప్రభుత్వాన్నే లక్ష్యంగా చేసుకుని మాట్లాడిన రాజేంద్రసింగ్‌ను ఇటీవల గెహ్లాట్ కేబినెట్ నుంచి తొలగించారు.

పేదలపై పన్నిన కుట్రలను దాచిపెట్టేందుకు వారు తమ పేరును యూపిఎ నుంచి ఇండియాకు మార్చుకున్నారు. గతంలో అవక తవకలకు పాల్పడిన కంపెనీలు తమ పేర్లను మార్చినట్లుగా కాంగ్రెస్ దాని భాగస్వాములు పేరు మార్చుకున్నారు. ఉగ్రవాదం ముందు తలవంచుకున్నామనే మరకను తొలగించుకునేందుకు పేరు మార్చుకున్నారు. ఈ దేశ శత్రు వుల మాదిరిగా వారి తీరు ఉంది అని మోడీ ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## పరిశోధక నౌకలో సాంకేతిక లోపం, సముద్రంలో చిక్కుకున్న సిఎస్ఐఆర్ శాస్త్రవేత్తలు

**పనాజీ, జులై 27:** సముద్ర పరిశోధనల్లో భాగంగా కర్ణాటక తీరం నుంచి బయలుదేరి వెళ్లిన ఓ నౌక సాంకేతిక సమస్యతో మధ్యలో చిక్కుకుపోయింది. అందులో కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్‌కు చెందిన 8 మంది శాస్త్రవేత్తలు సహా మొత్తం 36 మంది ఉన్నారు. విషయం తెలిసిన తక్షణమే రంగంలోకి దిగిన ఇండియన్ కోస్ట్ గార్డ్ రెస్క్యూ ఆపరేషన్ చేపట్టింది. సిఎస్ఐఆర్‌కు చెందిన పరిశోధక నౌక ఆర్‌వి సింధూ సాధన 8 మంది ప్రముఖ శాస్త్రవేత్తలు, 26 మంది సిబ్బందితో పాటు విలువైన పరికరాలు, ఇతర సామగ్రితో కర్ణాటకలోని కార్వార్ తీరం నుంచి పరిశోధన కోసం బయలుదేరింది. సముద్రంలోకి వెళ్లిన అనంతరం నౌక ఇంజిన్ ఫెయిల్ అయినట్లు సిబ్బంది గుర్తించారు. భారీగా ఇంధనం



సముద్రంలో లీక్ అవడంతో నౌక కదిలే పరిస్థితి కనిపించలేదు. దీనిపై సమాచారం అందుకున్న ఇండియన్ కోస్ట్‌గార్డ్ తక్షణమే రంగంలోకి దిగింది. అత్యాధునిక సాంకేతికత కలిగిన నౌక సహాయంతో ఆ పరిశోధక నౌక ఉన్న ప్రాంతానికి చేరుకున్న ఇసిజి సహాయక చర్యలు చేపట్టింది. ప్రతికూల వాతావరణం ఉన్నప్పటికీ రెస్క్యూ కొనసాగించింది. పరిశోధక నౌకను గోవా తీరానికి తీసుకువస్తున్నామని అందులో ఉన్నశాస్త్రవేత్తలు, సిబ్బంది సురక్షి తంగా ఉన్నారని ఇండియన్ కోస్ట్‌గార్డ్ డిఐజి కెఎల్ అరుణ్ వెల్లడించారు.

## మణిపూర్ ఘటనలపై ప్రధానిని దుయ్యబట్టిన రాహుల్



**న్యూఢిల్లీ, జులై 27:** ప్రధాని నరేంద్ర మోడీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర విమర్శలుచేశారు. తన భావజాలమే మణిపూర్‌ను తగులబెడు తోందని ఆయనకు బాగా తెలుసని, అందుకే ఆయన నోరు విప్పడం లేదని ఆరోపించారు. మోడీ కేవలం అతి కొద్దిమందికే ప్రధానమంత్రి అని దుయ్య బట్టారు. ఓ రాష్ట్రం తగుల బడుతూ ఉంటే, దేశ ప్రధానమంత్రి ఏదైనా చెబుతారని భావించి ఉంటారు. ప్రధాని కనీసం ఇంఫాల్ వెళ్లి, ప్రజలతో మాట్లాడతారని భావించిఉంటారు. మణిపూర్ రాష్ట్రానికి ప్రధానమంత్రి ఎందుకు వెళ్లడం లేదు, ఎందుకు మాట్లాడటం లేదు తెలుసుకుంటే మీకు ఆశ్చర్యం కలుగుతుంది. ఎందుకంటే నరేంద్రమోడీ కేవలం కొందరికి మాత్రమే, ఆరెస్సెస్‌కు మాత్రమే ప్రధానమంత్రి. మణిపూర్ గురించి ఆయనకు పట్టదు.ఆయన భావజాలమే మణిపూర్‌ను తగులబెడుతోందని ఆయనకు తెలు సు అంటూ రాహుల్ వీడియో సందేశంలో ప్రధానిని దుయ్యబట్టారు. తాజాగా బిష్ణుపూర్ సమీపంలోని మొయిరంగ్‌లో రెండు వర్గాల మధ్యతుపాకులతో ఘర్షణ జరిగింది. కాల్పు ల శబ్దాలు వినిపించాయని స్థానికులుచెప్పారు. ఘర్షణ జరిగిన చోటుకు సమీపంలోని గ్రామస్థులు హుటాహుటిన వేరే చోటికి పరుగులు తీసి, ప్రాణాలు కాపాడుకున్నారని తెలిపారు.

## మణిపూర్‌కేసు సిబిఐకి!: విడియో తీసిన వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు

**న్యూఢిల్లీ, జులై 27:** మణిపూర్ మహిళల నగ్న వీడియో కేసును కేంద్ర దర్యాప్తుసంస్థ సిబిఐకి అప్పగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘనటపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తమయ్యాయి. ఇందుకు సంబంధించి వీడియో తీసిన వ్యక్తిని పోలీసులు అరెస్టుచేశారు. అతని మొబైల్ ఫోన్‌ను కూడా స్వాధీనం చేసుకున్నారు. అయితే ఈ కేసును సిబిఐకి అప్పగించాలని కేంద్ర హోం శాఖ నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. కేసు విచారణను కూడా మణిపూర్ బయట చేపట్టాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలుస్తోంది. అసోంలోని న్యాయస్థానంలో ఈ కేసు విచారణను చేపట్టాలని కోరనున్నట్లు తెలిపాయి. మరోవైపు మణిపూర్‌లో పరిస్థితిని సాధారణ స్థితికి తీసుకువచ్చేందుకు కేంద్ర హోంశాఖ మైతీలు, కుకీలతో సంప్రదింపులు పురోగతిలో ఉన్నట్లుగా తెలుస్తోంది.



## పుతిన్ కలల వంతెనపై దాడి చేసింది మేమే: అంగీకరించిన ఉక్రెయిన్

**కీవ్, జులై 27:** రష్యా-క్రిమియాను కలిపే కెర్చ్ వంతెనపై గత యేడాది భారీ పేలుడు జరిగింది. దాంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ కలల వంతెన కొంతభాగం కూలింది. అప్పట్లో దాడి చేసింది తామేనని మొదటిసారి ఉక్రెయిన్ అంగీకరించింది. ఈ మేరకు ఆ దేశ నిఘా సంస్థ బాధ్యత తీసుకుంది. ఉక్రెయిన్ నిఘా సంస్థ (ఎస్‌బియూ) చీఫ్ వాసిల్ మాల్యుక్ ఈ దాడి గురించి స్పందించారు. ఆయన మాటలు అక్కడి టివిలో ప్రసారం అయ్యాయి. 'మేం ఎన్నో ఆపరేషన్లు నిర్వహించాం. అందులో కొన్ని ప్రత్యేకమైన ఆపరేషన్లు ఉన్నాయి. వాటిలో మేం విజయం సాధించిన తర్వాత వాటి వివరాలు బహిరంగంగా చెప్పగలం. గత యేడాది అక్టోబర్ 8వ తేదీన క్రిమియా వంతెనపై జరిపిన దాడి అలాంటి వాటిలో ఒకటి. అలాగే మేం ఇతరుల చర్యల గురించి ఎట్టి పరిస్థితుల్లో మాట్లాడం' అని మాల్యుక్ వెల్లడించారు. గత యేడాది రష్యా అధ్యక్షుడు పుతిన్ 70వ పుట్టిన రోజు చేసుకున్న మరుసటి రోజే క్రిమియా వంతెనపై దాడి జరిగింది. ఆ వంతెనపై ట్రక్కు బాంబు పేలడంతో సమీపంలోని రైలు వంతెనపై చమురు ట్యాంకర్లు మంటల్లో చిక్కుకొన్నాయి. ఆ దాడి తీవ్రతకు వంతెన కొంతభాగం కూలిపోయింది. ఈ ఘటనలో ముగ్గురు మృతి చెందినట్లు అప్పట్లో అధికారులు వెల్లడించారు.అంతర్జాతీయ వాణిజ్యానికి కీలకమైన ఈ నల్ల సముద్రంపై ఆధిపత్యంకోసం తీవ్రంగా యత్నిస్తోన్న రష్యా, 2014లో క్రిమియా ద్వీపాన్ని స్వాధీనం చేసుకుంది.ఆ తర్వాత 2018లో 3బిలియన్ డాలర్లు వెచ్చించి కెర్చ్ జలసంధిపై రోడ్డు, రైలు వంతెనను నిర్మించింది. ఈ వంతెనపై దాడికి తాము కారణం కాదనిఇంతకాలం తోసిపుచ్చిన ఉక్రెయిన్,తాజాగా తొలిసారి బాధ్యతతీసుకుంది.

## క్విట్ 'ఇండియా' అంటూ విపక్ష కూటమిపై ప్రధాని మోడీ ఫైర్

**న్యూఢిల్లీ, జులై 27:** నేషనల్ డెవలప్‌మెంట్ ఇంక్లుజివ్ అలయన్స్ పేరిట తమకు వ్యతిరేకంగా కూటమి కట్టిన విపక్షాలపై ప్రధాని నరేంద్ర మోడీ మరోసారి విరుచుకుపడ్డారు. నాడు మహాత్మా గాంధీ క్విట్ ఇండియా నినాదం చేశారని, ఇప్పుటు అవినీతి, రాజకీయాలను దేశం నుంచి పారదోలేందుకు క్విట్ ఇండియా అనాల్సి వస్తోందని విమర్శించారు. రాజస్థాన్‌లోని సికార్‌లో ఏర్పాటు చేసిన ఓ భారీ సభలో మోడీ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇండియా అనే ముద్రవేసుకుని గతంలో యుపిఎ హయాంలో తాము చేసిన ఘనకార్యాలను కప్పిపుచుకునేందుకు ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు. వారు నిజంగా భారతదేశంపట్ల శ్రద్ధ ఉన్నవారైతే, మన వ్యవహారాల్లో జోక్యం చేసుకోవాలని విదేశీయులను కోరతారా? అని ప్రశ్నించారు. క్విట్ ఇండియా అన్నది మహాత్మాగాంధీ నినాదం, అవినీతిపరులు, బుజ్జగింపు రాజకీయాలు చేసేవారు, మందీమార్బలంతో రాజకీయాలు చేయాలకునేవారు దేశం విడిచిపోవాలంటే మేం ఇవాళ క్విట్‌ఇండియా అంటున్నాం. గతంలో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ఇండియా అంటే ఇందిరానే, ఇందిరా అంటే ఇండియానే అని ప్రచారం చేసుకున్నారు. కానీ ప్రజలు ఆమెను ఓడించారు. ఇప్పుడీ అహంకారులు మరోసారి అలాంటి నినాదమేచేస్తున్నారు. కాంగ్రెస్ ఒక దశాదిశ లేని పార్టీ. కుంభకోణాల్లో చిక్కుకున్న కంపెనీలు ఎలా పేర్లు మార్చుకున్నాయో, కాంగ్రెస్ పార్టీ మిత్ర పక్షాలు కూడా అలాగే కొత్త పేర్లతో వస్తున్నాయి అంటూ మోడీ ధ్వజమెత్తారు.

## ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది: ఖర్గే



**న్యూఢిల్లీ, జులై 27:** ఈశాన్య రాష్ట్రం మణిపూర్ అంశంపై ప్రధాని మోడీ మాట్లాడకపోవడంపై కాంగ్రెస్ జాతీయాధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే మరోసారి మండిపడ్డారు. గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ప్రధాని తీరుపై విమర్శలు గుప్పించారు. మణిపూర్ 85 రోజులుగా హింసతో మండిపోతోంది. పార్లమెంట్‌లో మణిపూర్ హింసపై ప్రధాని మోడీ మాట్లాడాలని కోరుతున్నా, అందుకు ఆయన సుముఖత చూపడంలేదు. ప్రస్తుతం రాజస్థాన్‌లో రాజకీయ ప్రసంగాలు చేస్తున్నారు. ప్రజలకు ప్రస్తుత రాజకీయాలపై అవగాహన ఉంది. ఈ విధమైన రాజకీయాలపై వారు పోరాటం చేస్తారు. ఈ పోరాటం కొనసాగుతూనే ఉంటుంది అని దుయ్యబట్టారు. దేశ చరిత్రలో ఇలాంటి రోజును ఎన్నడూ చూడలేదని ఖర్గే అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీరు మానవత్వానికి మచ్చగా మారుతోందని ఆరోపించారు. ఈ అంశంపై ప్రధాని పెదవి విప్పకపోవడం బాధాకరమన్నారు.మణిపూర్ ప్రజలు న్యాయం, గౌరవం, శాంతి పొందేందుకు అర్హులన్నారు. ఇద్దరు మహిళలను నగ్నంగా ఊరేగించిన అమానుష ఘటన యావత్ దేశాన్ని తీవ్రదిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ అంశంపై ప్రధాని వివరణ ఇవ్వాలని విపక్షాలు నిరసన తెలిపిన విషయం తెలిసిందే.

## జమిలి ఎన్నికల నిర్వహణ సాధ్యం కాదు.. పార్లమెంటులో తెలిపిన కేంద్రం



**న్యూఢిల్లీ, జులై 27:** గత కొన్నేళ్లుగా చర్చనీయాంశమైన జమిలి ఎన్నికల నిర్వ హణపై కేంద్ర ప్రభుత్వం స్పష్టత ఇచ్చింది. జమిలి ఎన్నికల నిర్వహణ కష్టమని పార్లమెంట్‌లో తేల్చి ప్రస్తుతం దేశమంతా ఒకేసారి ఎన్నికలు నిర్వహించడం సాధ్యంకాదని పేర్కొంది. ఈ మేరకు పార్లమెంట్‌లో కేంద్రన్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్వాల్ వెల్లడించారు. జమిలి ఎన్నికలపై పలువురు ఎంపిలు అడిగిన ప్రశ్నకు ఆయన లిఃతపూర్వక సమాధానం ఇచ్చారు. జమిలి ఎన్నికలతో లాభాలు ఉన్నప్పటికీ, ఒకేసారి లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నిర్వహణ సాధ్యమయ్యే పని కాదని మేఘ్వాల్ తెలిపారు. లాభాలున్నప్పటికీ అనేక అవరోధాలు కూడా ఉన్నాయి. జమిలి ఎన్నికలు జరపాలంటే కీలకమైన 5 రాజ్యాంగ సవరణలు అవసరం. అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు, పార్టీలు అందుకు సమ్మతించాలి. పెద్ద ఎత్తున ఇవిఎంలు, వివిప్యాట్‌ల అవసరం ఉంటుంది. ఒకే సారి అన్ని చోట్ల భద్రతా బలగాల మోహరింపు సాధ్యం కాకపోవచ్చు. జమిలి ఎన్నికలపై న్యాయశాఖ పార్లమెంటరీ స్థాయి సంఘం పరిశీలన చేసింది. సిఇసి సహా భాగస్వామ్య పక్షాలతో సంప్రదింపులు జరిపింది. తదుపరి విధాన రూపకల్పన జాతీయ లా కమిషన్ పరిశీలనలో ఉంది అని మేఘ్వాల్ లిఖిత పూర్వక సమాధానం ఇచ్చారు.

# నిజాం వారసుడు సిఎం కెసిఆర్



జైలుకు వెళ్లివచ్చిన మనోహర్‌యాదవ్, మహిపాల్‌తో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

- బిఆర్ఎస్‌లోని అక్రమార్కులను జైలుకు పంపాలి
- అక్రమ కేసులు బనాయిస్తే భయపడేది లేదు
- కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

**గజ్వేల్, జులై 27, ప్రభాతవార్త:** నిజాం పాలనకు కెసిఆర్ పాలన అద్దం పడుతుందని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. గురువారం గజ్వేల్ పట్టణంలో కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి పర్యటించి శివాజీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నెల రోజుల క్రితం ఇరువర్గాల ఘర్షణలో భాగంగా జైలుకు వెళ్లిన బిజెపి నాయకులను వారి ఇంటికి వెళ్లి పరామర్శించారు. ముట్రాజ్‌పల్లిలో బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్‌ను పరామర్శించి స్థానిక విలేకరులతో మాట్లాడారు. ప్రపంచంలోనే కోట్లాది హిందువులకు స్ఫూర్తినిచ్చే గొప్ప శక్తి ఛత్రపతి శివాజీ అని, శివాజీ విగ్రహం వద్ద హిందువులను కించపరిచేలా తప్పుడు పని చేసిన వ్యక్తిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సంఘ విద్రోహ శక్తులను వదిలి తప్పుడు పనులను అడ్డుకున్న వారిపై కేసులు నమోదు చేయడం ఏమిటని విమర్శించారు. గజ్వేల్‌లో జరిగిన కేసులు ఒక వర్గానికి కొమ్ముకాసే విధంగా ఉన్నాయని, హిందువులు లేకున్నా మజ్లీస్ పార్టీ మద్దతు ఉంటే చాలని బిఆర్ఎస్ భావిస్తుందన్నారు. తప్పు చేసిన వారిపై చర్యలు తీసుకోవాల్సిందిపోయి అడ్డుపడిన వారిపై కేసులు పెట్టడం బాధాకరమన్నారు. మజ్లీస్ పార్టీకి వ్యతిరేకంగా ఎన్నో ఏళ్ళుగా బిజెపి పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. బిజెపి కార్యకర్తలను నిర్బంధాలతో అణిచివేయాలనుకుంటే చూస్తూ ఊరుకోమన్నారు. బిజెపి పార్టీ సంఘ విద్రోహ శక్తులకు విరుద్ధంగా ఉంటుందని అన్నారు.

రాష్ట్రంలో మహిళలపై వేధింపులు చేసే వారిపై కేసులు ఉండవు, ఎఫ్ఐఆర్‌లు నమోదు కావు, సంఘ విద్రోహ శక్తులపై కేసులు ఉండవు, రైతుల కోసం, నిరుద్యోగుల కోసం పోరాటం చేసే వారిపై కేసులు నమోదు చేస్తున్నారని, సిఎం కెసిఆర్ అవినీతి పాలనకు అద్దం పడుతుందన్నారు. ఎన్ని కేసులు పెట్టినా భయపడేదిలేదని గజ్వేల్ గడ్డ నుండి కెసిఆర్‌కు సవాల్ చేస్తున్నా... దమ్ముంటే మీ పార్టీలో పనిచేస్తున్న అక్రమార్కులను జైలులో పెట్టాలని సవాల్ విసిరారు.

**కార్యకర్తల్లో భరోసా నింపడమే లక్ష్యం: ఎమ్మెల్యే రఘునందన్‌రావు**

నెల రోజుల క్రితం గజ్వేల్ పట్టణంలో జరిగిన ఇరువర్గాల ఘర్షణలో జైలుకు వెళ్ళిన పలువురు బిజెపి నాయకుల ఇంటికి వెళ్ళి పరామర్శించిన సందర్భంగా దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు మాట్లాడుతూ కార్యకర్తలకు భరోసా నింపడమే బిజెపి లక్ష్యమన్నారు. చిన్నచిన్న కేసులకు ఉద్దేశపూర్వకంగా కేసులు నమోదుచేసి నాన్‌బెయిలబుల్ కేసులతో జైలుకు పంపడం ఏమిటన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వెంటనే తప్పుచేసిన వ్యక్తిని రిమాండ్ చేస్తే ఇంత పరిస్థితి ఉండేది కాదన్నారు. ముఖ్యమంత్రి మెప్పు కోసమే పోలీసులు కేసులు నమోదు చేశారని, ఇలాంటి కేసులకు భయపడే తత్వం బిజెపి కార్యకర్తలకు ఉండదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా బిజెపి అధ్యక్షుడు దూది శ్రీకాంత్‌రెడ్డి, గడ్డం శ్రీనివాస్, సిద్దిపేట జిల్లా ఇన్‌ఛార్జి అంజన్‌కుమార్‌గౌడ్, బిజెపి రాష్ట్ర ఐటి సెల్ కన్వీనర్ వెంకటరమణ, మెదక్ పార్లమెంట్ కన్వీనర్ రాంమోహన్‌గౌడ్, రాష్ట్ర నాయకులు ఎల్లు రాంరెడ్డి, బిజెపి రాష్ట్ర యువజన నాయకుడు నందన్‌గౌడ్, గురువారెడ్డి, తెలంగాణ జర్నలిస్టు యూనియన్ అధ్యక్షుడు కప్పర ప్రసాద్‌రావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు నలగామ శ్రీనివాస్, బండారు మహేష్, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు మనోహర్‌యాదవ్, మహిపాల్ యాదవ్, శశిధర్‌రెడ్డి, రాజు తదితరులు పాల్గొన్నారు.



గురువారం రంగారెడ్డి జిల్లా పరిగిలో మీడియాతో మాట్లాడుతున్న ఈటల

## ఒక చేత్తో ఇస్తూ.. మరో చేత్తో దోచేస్తున్న కెసిఆర్

### బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్

**షాద్‌నగర్‌లో పిఎం కిసాన్ సమృద్ధి కేంద్రం ప్రారంభం**

**షాద్‌నగర్, జులై 27, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ రైతులను, కౌలురైతులను నిలువునా ముంచుతున్నాడని, ఒక చేత్తో ఇస్తూ... మరో చేత్తో ఉన్నదంతా దోచేస్తున్నాడని బిజెపి రాష్ట్ర ఎన్నికల నిర్వహణ కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సిఎం తీరుపై తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంత రాష్ట్రంలో కౌలు రైతును ఆదుకోవడానికి చేతకాదు కానీ పంజాబ్, హర్యానా రైతులకు పైసలు పంచడానికి వస్తుందా అని ఆయన మండిపడ్డారు. దేశవ్యాప్తంగా ప్రధాని నరేంద్రమోడీ 1.25 లక్షల పీఎం కిసాన్ సమృద్ధి కేంద్రాలను జాతికి అంకితం చేస్తున్న సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్‌లోని పరిగి రోడ్డులో ఉన్న గణేష్ ఆగ్రో ఏజెన్సీ ఎరువుల దుకాణంలో ప్రధాని మోడీ డిజిటల్ కార్యక్రమాన్ని ఆన్‌లైన్ ద్వారా వీక్షించే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ ముఖ్యఅతిథిగా రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు నర్సింహారెడ్డి తదితరులతో కలిసి హాజరయ్యారు. ప్రధానమంత్రి కార్యక్రమాన్ని ఆన్‌లైన్‌లో వీక్షించి కిసాన్ సమృద్ధి కేంద్రాన్ని ప్రారంభించారు. మోడీ పాలన సుపరిపాలన అని నేడు దేశంలో ప్రతి రైతుకు ఉపయోగపడే విధంగా కిసాన్ సమృద్ధి కేంద్రాలను ఏర్పాటుచేసి ఒకేసారి 1.25 లక్షల కేంద్రాలను దేశానికి అంకితం ఇచ్చారని ఆనందం వ్యక్తం చేశారు.

**రాష్ట్రంలో ముఖ్యమంత్రి దుర్మార్గమైన పాలన**

ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన చేస్తున్నారని, ఆయన తీరుతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఈటల రాజేందర్ మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం ఫసల్ భీమా యోజన పథకాన్ని రూపొందిస్తే ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర వాటాను ఇవ్వకుండా పథకాన్ని నిర్వీర్యం చేశారని ఆయన ఆరోపించారు. కేసీఆర్ తీరుతో నేడు రైతులు ప్రకృతి వైపరీత్యాల నేపథ్యంలో ఎన్నో కష్టాలు, నష్టాలు చవిచూస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.



డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేసి మాట్లాడుతున్న డిజిపి అంజనీకుమార్

## అత్యవసరమైతే తప్ప ప్రజలెవరూ బయటకు రావొద్దు

### డిజిపి కార్యాలయంలో ఫ్లడ్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు

### 2900 మందిని కాపాడి, పునరావాస కేంద్రానికి తరలించాం: డిజిపి అంజనీకుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** తెలంగాణ వ్యాప్తంగా జోరు వర్షాలు కురుస్తున్నాయి. ఈ నేపథ్యంలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షించి తగు సహాయ పునరావాస కార్యక్రమాలపై సలహాలు, సూచనలు, సహాయాన్ని అందించేందుకు డిజిపి కార్యాలయంలో ప్రత్యేకంగా ఫ్లడ్ మానిటరింగ్ సెంటర్ ఏర్పాటు చేశారు. వివిధ జిల్లాల్లోని పరిస్థితులు, సహాయ కార్యక్రమాలను డిజిపి అంజనీకుమార్‌తో సహ అదనపు డీజీలు శివధర్‌రెడ్డి, సంజయ్‌కుమార్ జైన్, విజయ్‌కుమార్‌లతో పాటు పలువురు సీనియర్ పోలీసు అధికారులు ఈ కేంద్రం ద్వారా పర్యవేక్షిస్తున్నారు. డిజిపి కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా రాష్ట్రంలో ఏ ప్రాంతంలోనైనా రహదారులు, దెబ్బతిని రాకపోకలకు అంతరాయం ఏర్పడితే సెటిలైట్ ద్వారా పరిశీలించి సంబంధిత పోలీస్ అధికారులకు వెంటనే పునరుద్ధరణ చర్యలు చేపట్టేందుకే తగు ఆదేశాలు చేస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పతి జిల్లాలోనూ పోలీసులకు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు అంజనీకుమార్ పేర్కొన్నారు. అడిషనల్ డీజీ లా అండ్ ఆర్డర్, గ్రేహౌండ్స్, ఇతర అధికారులతో కలిసి డిజిపి కార్యాలయం నుంచి పర్యవేక్షిస్తున్నామని వివరించారు. ఇప్పటి వరకు 2900 మందిని రెస్క్యూ చేసి పునారావాస కేంద్రాలకు తరలించినట్లు అంజనీకుమార్ తెలిపారు. మోచన్‌పల్లిలో వరదలో చిక్కుకున్న వారిని 6 ఎన్డీఆర్ఎఫ్ బృందాల సహాయంతో రక్షించినట్లు అంజనీకుమార్ తెలిపారు. అత్యవసర సమయాల్లో మాత్రమే ప్రజలకు బయటకి రావాలని సూచించారు. మరోవైపు హైదరాబాద్ పరిధిలోని... మూడు కమిషనరేట్‌లలో పరిస్థితి అదుపులో ఉందని పేర్కొన్నారు. ముసారంబాగ్ వంతెనపై కూడా వరదనీరు అదపులోనే ఉందని చెప్పారు. ఈ క్రమంలో పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని వివరించారు. కొంత మంది వరద ప్రవాహం వద్ద సెల్ఫీలు తీసుకునేందుకు వచ్చి ప్రమాదానికి గురవుతున్నారని... ఎట్టి పరిస్థితుల్లోనూ ఆలాంటి పనులు చేయవద్దని అన్నారు. ఈ నేపథ్యంలోనే విద్యుత్ స్తంభాల వద్ద అప్రమత్తంగా ఉండాలని వివరించారు. 24 గంటలపాటు డిజిపి కార్యాలయంలో రాష్ట్రవ్యాప్తంగా పరిస్థితిని సమీక్షిస్తున్నామని తెలియజేశారు.

## వనమా ఎమ్మెల్యేగా అనుభవించిన హోదా, జీతభత్యాలకు బాధ్యులెవరు?

**అన్నింటినీ లెక్కగట్టి వసూలు చేయాలి**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు వివిఎస్ బోస్**

**హైదరాబాద్ (సైఫాబాద్), జులై 27, ప్రభాతవార్త:** కొత్తగూడెం నియోజకవర్గంలో వనమా వెంకటేశ్వరరావు ఎమ్మెల్యే ఎన్నిక చెల్లదని నాలుగున్నర సంవత్సరాల తరువాత హైకోర్టు తీర్పు ఇచ్చిందని, ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఎమ్మెల్యే హోదాను అనుభవించి తీసుకున్న జీత భత్యాలకు ఎవరు భాద్యులని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు వి.ఎస్.బోస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ఆయన హోదా కోసం రాష్ట్ర ప్రభుత్వం ఖర్చుపెట్టిన డబ్బులు, జీతభత్యాలు లెక్కగట్టి వసూలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సందర్భంగా ఎన్నికల్లో నిలబడుతున్న అభ్యర్థులు నామినేషన్ పత్రంతోపాటు వారి ఆస్తులు, ఆదాయ వివరాలు ఎన్నికల అధికారికి తెలియజేయాలనేది ఎన్నికల చట్టప్రకారం నిబంధన, ఆ నిబంధనను అనుసరించి రాజకీయ నాయకులు నామినేషన్లు వేస్తున్నారని, రెండు రోజుల తరువాత ఎన్నికల అధికారులు నామినేషన్‌లు పరిశీలించి నామినేషన్లు చెల్లుబాటుపై ప్రకటన చేస్తున్నారని, ఎన్నికల అధికారులు కేవలం నామినేషన్ పత్రాన్ని మాత్రమే పరిశీలించి ఎన్నికల్లో నిలబడే అర్హత ప్రకటిస్తున్నారని ఆయన చెప్పారు. అభ్యర్థులు ఇచ్చిన ఆస్తులు, ఆదాయాలపై ఏలాంటి చర్యలు లేకుండా భద్రపరచడమే అధికారుల పని అయితే వివరణ అడగడం ఎందుకని ప్రశ్నించారు. ఎన్నికల కమీషన్, ఎన్నికల అధికారులు యాంత్రికంగా కాకుండా చట్టబద్ధంగా విధులు నిర్వహించాలని, అలా నిర్వహించకపోవడం నేరమని, ఇలాంటి చర్యలపై ఎవరిని శిక్షించాలని గురువారం నాడిక్కడ పత్రికలకు విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన ఎన్నికల కమీషన్‌ను ప్రశ్నించారు. ఎన్నికల్లో అభ్యర్థుల ఖర్చులపై పరమితి విధించడం జరిగిందని, అయినా అభ్యర్థులు కోట్లు ఖర్చుచేస్తున్నారని ఎన్నికల అధికారులు పట్టించుకోవడం లేదని, దీనికి భాద్యులెవరన్నారు. అభ్యర్థుల ఖర్చులో నల్లధనం ఏరులై పారుతున్నా ఇటు ఎన్నికల కమీషన్ పట్టించుకోవడం లేదని, అటు నల్లధనాన్ని రూపుమాపుతామన్న ప్రధాని మంత్రి పట్టించుకునే దాఖలాలు కనిపించడం లేదన్నారు. ఇది మన సమాజంలో నడుస్తున్న ధనవంతుల రాజకీయ చదరంగమని ఆరోపించారు. రాజకీయ చరిత్రను మార్చడానికి యువకులు, సామాజికవాదులు, ప్రజా రాజకీయ నాయకులు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. వనామా లాంటి అక్రమార్కులను ఏరివేయడానికి నామినేషన్లు వేసే సమయంలో అభ్యర్థులు ఇచ్చిన ఆస్తులు, అదాయపత్రాలను వెంటనే విజిలెన్స్ శాఖకు ఇచ్చి ఎన్నికలలోపు ఆ పత్రాలపై విచారణ చేసి కమీషన్‌కు నివేదికను అందజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఎమ్మెల్యేల ప్రమాణస్వీకారానికి ముందే అలాంటి నేరస్తులపై చర్యలు తీసుకునే విధానాన్ని రూపకల్పన చేయాలని కోరారు.

## శంషాబాద్ ఎయిర్‌పోర్టులో బంగారం, సిగరెట్లు స్వాధీనం

### స్మగ్లర్ల ఆటకట్టించిన కస్టమ్స్ అధికారులు



పట్టుబడిన విదేశీ సిగరెట్లు, స్వాధీనం చేసుకున్న బంగారం

**శంషాబాద్, జులై 27, ప్రభాతవార్త :** మలేషియా నుండి వచ్చిన ఇద్దరు ప్రయాణికులు సినీ పక్కిలో బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా శంషాబాద్ ఎయిర్‌పోర్టు కస్టమ్స్ అధికారులు వారిని గుర్తించి దాదాపు కోటి రూపాయల విలువైన బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. మరో కేసులో 35 లక్షల రూపాయల విలువైన విదేశి సిగరెట్లను కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఈ రెండు వేరు వేరు కేసుల్లో నలుగురు నిందితులను అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. మలేషియా నుండి వచ్చి ఇద్దరు వ్యక్తులు బంగారాన్ని పేస్టు రూపంలోకి మార్చి తమ జీన్‌ప్యాంట్లు అండర్ వేయార్లలో దాచుకొని శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు వచ్చారు. కస్టమ్స్ అధికారుల కళ్లు కప్పి బంగారాన్ని స్మగ్లింగ్ చేస్తుండగా పసిగట్టిన అధికారులు వారి ఆట కట్టించారు. అనుమానాస్పందంగా ఉన్న ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకొని సోదా చేయగా వారి దుస్తులు లోదిస్తులలో పేస్టు రూపంలో ఉన్న బంగారం లభించింది. ఒక్క కిలో 545 గ్రాముల ఈ బంగారం విలువ అంతర్జాతీయ మార్కెట్లో 95 లక్షల రూపాయల విలువ ఉంటుందని తెలిపారు. మరో సంఘటనలో దుబాయ్ నుండి హైదరాబాద్ వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద పెద్ద ఎత్తున విదేశీ సిగరెట్లు కస్టమ్స్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇద్దరు ప్రయాణికులు దాదాపు 35 వేల రూపాయల విలువైన సిగరెట్లను తీసుకొని వస్తుండగా అధికారులు వాటిని సీజ్‌చేసి ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

### బిఆర్ఎస్ కబ్జాలు, అక్రమ నిర్మాణాలతో

## హైదరాబద్‌కు ఈ దుస్థితి

- పోటీపడి విశ్వనగరం సెల్ఫ్ డబ్బాలు కొట్టుకోవడమే
- నేడు జిహెచ్ఎంసి ముట్టడి
- మంత్రి కెటిఆర్‌కు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్ లేఖ



**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** గ్రేటర్ హైదరాబాద్‌లో వర్షంతో వరదలు వస్తే ప్రజల గోసను పట్టించుకోవాల్సిన మీరు పత్తాలేకుండా పోయారని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మునిసిపల్ పరిపాలన రాష్ట్రమంత్రి కెటిఆర్‌కు లేఖ రాసి విమర్శించారు. లోతట్టు ప్రాంతాలు దయనీయంగా మారడనికి బిఆర్ఎస్ నేతలు అడ్డగోలుగా కబ్జాలు చేయడం అక్రమ నిర్మాణాలు చేపట్టడమే కారణమని ఆయన ఆపాదించారు. పుట్టిన రోజు పండగలపై ఉన్న ఆసక్తి ప్రజలపై లేదని ఆయన నిందించారు. విశ్వనగరంగా తీర్చిదిద్దామని సెల్ఫ్‌డబ్బాకొంటుకుంటూ పోటిపడి తిరుగుడే తప్ప చేసినది అంతా డొల్లా అని ప్రజల అనుభవాలు చెబుతున్నాయని ఆయన విమర్శలు చేశారు.

ప్రజలు బయటికి స్వేచ్ఛగా రాలేక పోయే దుస్థితి హైదరాబాద్‌కు కల్పించారు. మీ మూలంగా ప్రజలు అరచేతిలో ప్రాణాలు పెట్టుకొని బ్రతుకుతున్నారు. ట్రాఫిక్ సమస్యతో నగరం నరకం చేశారు. అడ్డగోలు అక్రమనిర్మాణాలు చేసిన బిఆర్ఎస్ నేతలపై చర్యలు లేవని ఆయన నిందించారు. హైదరా బాద్ లో ఇటువంటి పరిస్థితి రాబోతుందని మేం హెచ్చరించినా పట్టించుకోలేదు. నగరంలో వరద బీభత్సం సృష్టిస్తున్నా కనీసం సమీక్ష చేసే సమయం మీకు లేదు. వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ ప్రకటించైనా ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. గతంలో వరదల సమయంలో మీరు చేసినప్రకటనలు కాగితాలకే పరిమితమయ్యాయి. అప్పట్లో ప్రకటించిన పదివేల సాయం ఎన్నికల పథకంగా మిగిలింది.

ప్రభావిత ప్రాంతాలకు పదివేల సహాయం ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. మీచేతగానితనాన్ని ఎండగట్టి తగిన బుద్ది చెబుతాం. శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని ఆయన చెప్పారు.

## వివేకానంద విదేశీవిద్యా పథకం దరఖాస్తులకు ఆహ్వానం

### ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థికసాయం ప్రకటించిన తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు

**హైదరాబాద్ (నాంపల్లి), జులై 27, ప్రభాతవార్త :** తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వివేకానంద విదేశీ విద్యాపథకం; ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ఆర్థిక సహాయం పథకం క్రింద నూతన అర్హులైన బ్రాహ్మణుల నుండి నూతన దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు కార్యనిర్వహణాధికారి యు.రఘురాంశర్మ తెలిపారు. వివేకానంద విదేశీ విద్యాపథకం క్రింత 2023-24 విద్యా సంవత్సరానికిగాను అర్హులైన బ్రాహ్మణ విద్యార్థుల నుండి కొత్తగా దరఖాస్తులను ఈ నెల 28 శుక్రవారం నుండి ఆగస్టు 31 గురువారం వరకు ఆన్‌లైన్ ద్వారా ఆహ్వానించాలని పరిషత్తు నిర్ణయించిందన్నారు. విద్యార్థులు తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బ్రాహ్మిణ్‌పరిషత్. తెలంగాణ. జీఓవి. ఇన్ ను సందర్శించి, పథకానికి సంబంధించిన మార్గదర్శకాలను క్షుణ్ణంగా చదివి, సరైన ధృవపత్రాలను జతపరచి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాల్సి ఉంటుందని, ఈ పథకానికి సంబంధించి మార్గదర్శకాల మేరకు గరిష్టంగా 20లక్షల రూపాయలకు మించకుండా బోధనా రుసుమును (ట్యూషన్ ఫీజు) పొందవచ్చునని తెలిపారు.

ఈ సదుపాయం జూలై 28 నుండి ఆగస్టు 31వరకు అందుబాటులో ఉంటుందని, ఈ సదవకాశాన్ని అర్హులైన తెలంగాణ బ్రాహ్మణ విద్యార్థులందరూ సద్వినియోగం చేసుకోవలసిందిగా పరిషత్తు ఛైర్మన్, తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి విజ్ఞప్తి చేశారు. అలాగే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ఆర్థిక సహాయం పథకంనకు ప్రభుత్వం ఆమోదించిన అర్హుల నుండి 2023-24 ఆర్థిక సంవత్సరానికిగాను ఈ నెల జూలై 28 నుండి ఆగస్టు 31 వరకు కొత్తగా దరఖాస్తు లను ఆన్‌లైన్‌లో పరిషత్తు వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు. బ్రాహ్మిణ్‌పరిషత్. తెలంగాణ. జీఓవి. ఇన్ ద్వారా తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్తు స్వీకరించ చనున్నట్లు తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వి నియోగించుకుని గురువారం 31 ఆగస్టు 2023 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవలసినదిగా డా. కె.వి.రమణాచారి మనవి చేశారు.

## తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ప్రతినిధి కరవు**

**40 వేల నూతన ఉద్యోగాలు కనుమరుగు**

**కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్‌రెడ్డి**

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త :** రాష్ట్రంలో సిఎం కెసిఆర్ నియంత పాలనతో అసమర్థ నిర్ణయాలతో నిరుద్యోగులకు అన్యాయం జరగడంతో పాటు తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థ నిర్వీర్యం అవుతుందని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి పేర్కొన్నారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరాభవన్‌లో గురువారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాల్లో ప్రజలకు తోడుగా నిలిచే విఆర్ఓ, విఆర్ఏ వ్యవస్థ రద్దుతో రెవెన్యూ వ్యవస్థను నిర్వీర్యం చేశారని, రెవెన్యూ వ్యవస్థ ప్రభుత్వానికి రెండు కండ్లు, చెవులు అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, వివరాల సేకరణ, కులం, నివాస, కుటుంబ సర్టిఫికేట్, కళ్యాణలక్ష్మి పథకాలు, అమలులో క్షేత్రస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ కీలకమన్నారు. ఎన్నికల నిర్వహణలో అధికారులకు గ్రామ స్థాయిలో తోడుగా నిలిచేది విఆర్‌వోలు, విఆర్ఏలు ఎంతో అవసరం అన్నారు. అదనంగా ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పి, కనీసం ఖాళీగా ఉన్న ఉద్యోగాలను కూడా భర్తీ చేయడం లేదని, ఉన్న ఉద్యోగాలను రద్దు చేసి నిరుద్యోగుల పొట్ట గొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేషనలైజేషన్ నెపంతో ఉపాధ్యాయుల పోస్టులు భర్తీ చేయడం లేదు. కనీసం పాఠశాలల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు కూడా భర్తీ చేయడం లేదని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉండగా, వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న ఉద్యోగాల్లో వీఆర్వో పోస్టులు 18 వేలు, విఆర్‌ఏ పోస్టులు 22 వేలు సర్దుబాటు చేసి 40 వేల ఉద్యోగాలు కనుమరుగు చేశారని ఆరోపించారు. ధరణితో సామాన్యులపై మరింత భారం వేస్తున్నారని, ధరణికి రైతుబంధుకు సంబంధం ఏమిటని ప్రశ్నించారు.

వీఆర్వో, విఆర్ఏ ఉద్యోగులు రెవెన్యూ రికార్డుల పరిశీలనకు పరిమితం అయిన వారు మాత్రమే కాదు. రికార్డుల పరిశీలన ఒక భాగం మాత్రమేనన్నారు. విఆర్‌ఏలను లష్కర్, జూనియన్ అసిస్టెంట్, రికార్డు అసిస్టెంట్‌లుగా నియమించనుండడంతో తహశీల్దార్‌గా పదోన్నతి పొందే అవకాశాలు కోల్పోతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేస్తామని అన్నారు. క్షేత్రస్థాయిలో రెవెన్యూ రేషన్‌కార్డు జారీ నిరంతర ప్రక్రియ చేస్తామని, కళ్యాణలక్ష్మితో పాటు రేషన్‌కార్డు జారీ చేస్తామని, ఇళ్లులేని వారికి అర్హత ప్రాతిపదికన ఇళ్లు కేటాయిస్తామని అన్నారు. విఆర్ఏ, విఆర్వో రెవెన్యూ శాఖలో తిరిగి కొనసాగించడం కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి అమలు చేస్తామని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి స్పష్టం చేశారు. కార్యక్రమంలో పిసిసి కార్యదర్శి బండ శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెపల్లి దుర్గయ్య, మాజీ కౌన్సిలర్ గాజుల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## మణిపూర్ మాదిరిగా తెలంగాణ రావణకాష్టం చేస్తారా?

### మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** మణిపూర్ రీతిగా తెలంగాణను కూడా రావణకాష్టం చేయాలని బిజెపి కుట్రపన్నుతోందని కాంగ్రెస్ నాయకులు మాజీ ఎమ్మెల్సీ రాములునాయక్ దుయ్యబట్టారు. గాంధీభవన్‌లో విలేఖరులతో గురువారం మాట్లాడుతూ లంబాడీలను ఎస్టీజాబితా నుంచి తొలగించాలని బిజెపి ఎంపి సోయం బాబురావు అడనం ఆయన ఖండించారు. రెండు తెగల మధ్య చిచ్చుపెట్టే విధంగా సోయంబాబురావు వ్యాఖానించారని ఆయన ఎంపి సభ్యత్వం రద్దుచేయాలని ఆయన డిమాండ్ చేశారు. సోయంబాబు వ్యాఖ్యలకు బిజెపి కట్టుబడి వుంటుందా అని ఆయన అడిగారు. సోయం బాబుపై రాష్ట్రపతికి లోక్‌సభ స్పీకర్‌కు ఫిర్యాదు చేస్తామని ఆయన చెప్పారు సోయం బాబురావు వెనుక కెసిఆర్ ఉన్నారని ఆయన నిందలు వేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడు చామల కిరణ్ కుమార్‌రెడ్డి వరద సహాయం 10వేలు వరదబాదితులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఆకాశవాణిలో పార్టుటైం కరస్పాండెంట్ల నియామకాలకు నోటిఫికేషన్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 18 జిల్లాల్లో పార్టుటైం కరస్పాండెంట్ల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఆకాశవాణి హైదరాబాద్ ప్రాంతీయ వార్త విభాగం ఉపసంచాలకులు ఎం ఎస్ మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్, భద్రాది కొత్తగూడెం, జయశంకర్‌భూపాలపల్లి, జోగులాంబ గద్వాల్, కొమరం భీమ్ ఆసిఫాబాద్, మహబూబ్‌నగర్, మెదక్, ములుగు, నాగర్‌కర్నూల్, నారాయణపేట, నిర్మల్, వికరాబాద్, వరంగల్ అర్బన్ హన్మకొండ, యాదాద్రి భువనగరి, కామారెడ్డి జిల్లాలో ఆకాశవాణి పార్ట్‌టైం కరస్పాండెంట్లను నియమిస్తున్నామన ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఔత్సాహికులు 24-25 సంవత్సరాల మధ్య వయస్సులో వుండాలని ఆయన సూచించారు. ఆకాశవాణి వేకన్సీ విభాగంలో పూర్తి వివరాలు పొందవచ్చని ఆయన తెలిపారు. దరఖాస్తును సెల్ఫ్ అటెస్టెడ్ రెండు ఫోటోలు జతపరచాలని ఆయన కోరారు. డైరెక్టర్ జనరల్, (ఇ) ఆకాశవాణి సైఫాబాద్ హైదరాబాద్ 500004కు పంపాలని మహేశ్ తెలిపారు.



గురువారం ముసారాంబాగ్ ప్రాంతంలో పర్యటించి వరద పరిస్థితిని పరిశీలించిన మంత్రి కెటిఆర్

## వరద ముంపు ప్రాంతాల్లో అప్రమత్తంగా ఉండండి

వర్షాలు, వరదల పరిస్థితులపై సిఎం కెసిఆర్ ఆరా

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయి, వర్షాలు,వరదలపై ప్రగతి భవన్ నుంచే ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సమీక్ష నిర్వహిస్తున్నారు. గురువారం సమీక్షలో భాగంగా పూర్తిగా నీట మునిగిన భూపాలపల్లి జిల్లా మోరంచపల్లి గ్రామంలో సహాయక చర్యల కోసం హెలికాప్టర్లను పంపాలని సిఎస్ శాంతికుమారిని ఆదేశించారు. ఈ మేరకు ముంపునకు గురైన మోరంచపల్లి గ్రామానికి రెండు సైనిక హెలికాప్టర్లను పంపుతున్నట్లు సిఎస్ తెలిపారు. సహాయక చర్యల్లో సాధారణ హెలికాప్టర్ల వినియోగం ఇబ్బందిగా మారుతున్నాయని ఆలోచనతో సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లోని మిలటరీ అధికారులతో రాష్ట్ర ప్రభుత్వం సంప్రదింపులు జరిపి... ఈ నిర్ణయం తీసుకుంది. సిఎం ఆదేశాలతో ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రంగంలోకి దిగాయి. ముంపు ప్రాంతంను నుంచి మోరంచపల్లి గ్రామస్తులను సురక్షిత ప్రాంతానికి తరలించారు. బోట్లలో పునరావాస కేంద్రానికి తరలించారు. వరదలో చిక్కుకున్న ఆరుగురిని హెలికాప్టర్ ద్వారా కాపాడారు. ఎలాంటి ప్రాణనష్టం సంభవించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. ఈ నేపథ్యంలోనే ఇతర వరద ముంపు ప్రాంతాల్లో కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని అధికారులను సిఎం కెసిఆర్ ఆదేశించారు.

## భూపాలపల్లి వరద బీభత్సంపై కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చొరవ

కలెక్టర్‌తో మాట్లాడి కేంద్రానికి వివరించిన మంత్రి

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత నాలుగు రోజులుగా భూపాలపల్లి జిల్లాలో భారీ వర్షాల కారణంగా వరద బీభత్సంపై కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పందించారు. వరదల్లో చిక్కుకుపోయిన వారి నుంచి తనకు గురువారం ఫోన్‌లో రావడంతో వెంటనే స్పందించి స్థానిక కలెక్టర్‌తో ఫోన్ చేసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరదలో చిక్కుకుపోయిన వారిని కాపాడేందుకు అన్ని రకాల ప్రయత్నాలు చేయాలని కలెక్టర్‌లను ఆదేశించారు. అనంతరం కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర హోం శాఖ కార్యదర్శి అజయ్ భల్లాతో ఫోన్‌లో మాట్లాడి పరిస్థితిని వివరించారు. భూపాలపల్లి జిల్లాలో మోరంచపల్లి ఊరంతా మునిగిపోయిందని, రెండు ఇండ్లపైకి స్థానికులు చేరుకుని సహాయం కోసం ఎదురుచూస్తున్నారని వారికి వీలైనంత త్వరగా సహాయం అందించేందుకు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను పంపించాలని కోరారు. రెండు హెలికాప్టర్లు, ఐదు ఎన్‌డిఆర్ఎఫ్ బృందాలను రంగంలోకి దించారు. భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండన్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, బిజెపి కార్యకర్తలు అందుబాటులో ఉండాలన్నారు.



డా. సుద్దాల అశోక్‌తేజకు డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారాన్ని ప్రదానం చేస్తున్న రమణాచారి, శివారెడ్డి, చెన్నయ్య, సినారె కుమార్తెలు తదితరులు

## సుద్దాల అశోక్‌తేజకు సినారె పురస్కారం

తెలుగుజాతికి స్ఫూర్తిప్రదాత నారాయణరెడ్డి: డా. కెవి రమణాచారి

ఘనంగా సినారె 92వ జయంతి ఉత్సవం

**హైదరాబాద్ (రవీంద్రభారతి), జులై 27, ప్రభాతవార్త :** డా. సి.నారాయణరెడ్డి అంతర్జాతీయస్థాయిలో ప్రఖ్యాతిపొందిన తెలుగుకవి, ఆయన ఊహల్లో, మాటల్లో, పాటల్లో, రచనల్లో లయ, లయాత్మకం ఆయన ప్రత్యేకతని, ఆయనొక కారణజన్ముడని ఉద్ఘాటించిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు, తెలంగాణ సారస్వత పరిషత్తు ఉపాధ్యక్షుడు డా. కె.వి.రమణాచారి అన్నారు. నారాయణరెడ్డి నడిపిన బాటలో నడిచిన పరిషత్తును ఎక్కువగా సాహిత్య కార్యక్రమాలకే వాడుకోవాలని సూచిస్తూ నేడు సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు తరఫున కవయిత్రులు, రచయిత్రులకు జరిగిన సన్మానం సినారె సాహితీ పురస్కారంతో సమానమన్నారు. డా. సి.నారాయణరెడ్డి పేరున నెలకొల్పిన సాహితీ పురస్కారాన్ని డా. సుద్దాల అశోక్‌తేజకు ఇవ్వడం సినారె పూనుకొని ఇచ్చినట్లుందన్నారు. యాస అన్నది అమ్మశ్వాసలాంటిదని, తాను వ్రాసిన సినిమా పాటల్లో యాసలను జొప్పించారని, అంతర్జాతీయస్థాయిలో తెలుగుజాతి అభిమానం పొంది జాతీయకవిగా గుర్తింపు పొందారని రమణాచారి అశోక్‌తేజకు శుభాశీస్సులందజేశారు.

తెలంగాణ సారస్వత పరిషత్తు, శ్రీమతి సుశీలా నారాయణరెడ్డి ట్రస్టు సంయుక్త ఆధ్వర్యంలో బొగ్గులకుంట తెలంగాణ సారస్వత పరిషత్తులోని డా. దేవులపల్లి రామానుజరావు కళామందిరంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మభూషణ్, రాజ్యసభ పూర్వ సభ్యుడు, మహాకవి డా. సి.నారాయణరెడ్డి 92వ జయంతి మహోత్సవం సందర్భంగా ప్రముఖ జాతీయకవి డా. సుద్దాల అశోక్‌తేజకు డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కార ప్రదానం, నారాయణరెడ్డి ట్రస్టు ముద్రించిన 10మంది రచయిత్రుల, కవయిత్రుల గ్రంథావిష్కరణలు వైభవంగా జరిగాయి. సారస్వత పరిషత్తు అధ్యక్షుడు ఆచార్య ఎల్లూరి శివారెడ్డి సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులు సారస్వత పరిషత్తు, నారాయణరెడ్డి ట్రస్టుల ప్రధాన కార్యదర్శి డా. జె.చెన్నయ్య, కోశాధికారి మంత్రి రామారావు, ఉపాధ్యక్షురాలు వసుంధరారెడ్డి, కార్యవర్గ సభ్యుడు రింగు రామమమూర్తి, సినారె కుమార్తెలు గంగ, యమున, సరస్వతి, కృష్ణవేణి తదితరులతో కలిసి ముందుగా డా. సినారె చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులర్పించి డా. సినారె 92వ జయంతిని పురస్కరించుకుని ప్రముఖ సినీ గీతరచయిత, జాతీయ అవార్డు గ్రహీత, కవి డా. సుద్దాల అశోక్‌తేజను శాలువ, ప్రశంసాపత్రం, జ్ఞాపిక, 25వేల రూపాయల నగదు బహుమతితో ఘనంగా సత్కరించి డా. సి.నారాయణరెడ్డి సాహితీ పురస్కారం ప్రదానం చేశారు. అనంతరం అతిథులు ట్రస్టు తరఫున పరిషత్తు ముద్రించిన ఉభయ తెలుగురాష్ట్రాలకు చెందిన 10మంది రచయిత్రులు, కవయిత్రులను ఘనంగా సత్కరించి వారి తొలి పుస్తకాలను ఆవిష్కరించారు.

# ఇక నిజమైన రైతు సంక్షేమ ప్రభుత్వం అవసరం

రైతాంగానికి శాపంగా మారిన ధరణి పోర్టల్

రైతుల సంక్షేమానికే ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాలు ఏర్పాటు

కేంద్రమంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి

శామీర్‌పేటలోని ఎరువుల షాప్‌లో ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి సేవా కేంద్రం ప్రారంభం

**శామీర్‌పేట,(మేడ్చల్ జిల్లా ప్రతినిధి), జులై 27, ప్రభాతవార్త:** తెలంగాణలో ఇక నిజమైన రైతు సంక్షేమ ప్రభుత్వం ఏర్పాడాల్సిన అవసరం ఉందని, ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో తెలంగాణలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రానుందని, కేంద్ర ప్రభుత్వం రైతులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తూ రైతు సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కేంద్ర మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ధరణి పోర్టల్ తెచ్చి రైతాంగాన్ని భూసమస్యలతో ఇబ్బందులకు గురిచేస్తుందని, కలెక్టరేట్‌ల చుట్టు తిరుగుతున్నారని, ధరణి రైతులకు ఓ శాపంగా మారిందని, రైతులను నిండా ముంచుతుందని ఆయన ఆరోపించారు. బిఆర్‌ఎస్‌ది అబద్దాల మోసపూరిత ప్రభుత్వమని కిషన్‌రెడ్డి విమర్శించారు. బిజెపి అధికారంలోకి వచ్చాక ప్రగతిభవన్‌ను ప్రజా ప్రగతిభవన్‌గా మారుస్తామని ఆయన అన్నారు. గురువారం మేడ్చల్ జిల్లా శామీర్‌పేటలోని గ్రోమోర్ ఎరువుల దుఖాణం (పిఎంకె సేవాకేంద్రం)లో నుంచి రాజస్థాన్‌లో ప్రధానమంత్రి నరేంద్రమోదీ లక్షా 25వేల ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి సేవా కేంద్రాలను దేశవ్యాప్తంగా ప్రారంభించి దేశానికి అంకితం చేసే కార్యక్రమాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పాల్గొని ప్రత్యక్షంగా వీక్షించారు. శామీర్‌పేటలో ఏర్పాటు చేసిన ప్రధానమంత్రి కిసాన్ సేవా కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో కేంద్ర మంత్రి, రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 9ఏళ్లుగా రైతాంగం కోసం కేంద్ర ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రధానమంత్రి కిసాన్‌సేవా కేంద్రాల ద్వారా ఎరువులు, మందులు,విత్తనాలు, వ్యవసాయ పరికరాలు రైతులకు అందిస్తారన్నారు. రైతు పరిష్కార కేంద్రాలుగా అవి పని చేస్తాయన్నారు.

కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్తంగ 17,500కోట్ల రూపాయలు 8కోట్ల 50లక్షల మంది రైతులకు ప్రధానమంత్రి కిసాన్ సమృద్ధి కింద రైతుల ఖాతాలో రూపాయలు జమ చేస్తున్నట్లు, తెలంగానలో 39లక్షల మంది రైతుల ఖాతాలోనూ రూపాయలు జమ కానున్నట్లు, ఏడాదికి 6వేల రూపాయల చొప్పున ప్రభుత్వం పంటలకు పెట్టుబడిగా అందజేస్తుందన్నారు.

రైతులకు రుణం మాఫీ చేస్తామని మరిచిందని, దీంతో రైతులు కొత్తగ రుణాలు పొందలేకపోతున్నారని, బ్యాంకు రుణాలు చెల్లించక, విద్యుత్ సమస్యతో పంటలకు నీరు అందక రైతులు ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు ఉన్నాయని ఆయన విమర్శించారు. కల్వకుంట్ల కుటుంబం గొంతులు కోసే కుటుంబంగా మారిందని, ప్రగతిభవన్,ఫామ్‌హౌజ్ పాలన సాగిస్తున్నారన్నారు. రాష్ట్రంలో సమర్దవంతమైన పాలన అవసరమని, ఇక కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాల్సిన అవసరం ఉందని, తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు అవసరమని,అన్ని వర్గాల వారికి కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు అభివృద్దిని అందజేస్తున్నట్లు కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదర్శ రైతులను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు, మాజీ ఎమ్మెల్యే కూనశ్రీశైలంగౌడ్, మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు పి.విక్రమ్‌రెడ్డి,రాష్ట్ర నాయకులు కొంపల్లి మోహన్‌రెడ్డి, డాక్టర్ మల్లారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు బుద్ది శ్రీనివాస్, కోరమండల్ సంస్థ నుంచి ప్రతినిధులు సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, పాల్గొన్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు, కోరమండల్ ప్రతినిధులు, నాయకులు తదితరులు

## వచ్చే నెల 2న మరో అల్పపీడనం

రాష్ట్రానికి మరో రెండు రోజులు రెడ్‌అలర్ట్

తెలంగాణ చరిత్రలో తొలిసారి అత్యంత భారీ వర్షపాతం

ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట్‌లో 640 మిల్లీ మీటర్లు నమోదు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** బంగాళాఖాతంలో వచ్చే నెల 2వ తేదీన మరో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇది ఉత్తరాంధ్ర, ఒడిశా తీరం మధ్య కేంద్రీకృతమయ్యే వీలుంటుందని వెల్లడించింది. మరోపక్క రాష్ట్రంలో రెండు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. హైదరాబాద్‌తో సహ రాష్ట్రంలోని 8 జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. మరో 10 జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్, ఇంకో 15 జిల్లాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించింది. కాగా తెలంగాణ చరిత్రలో తొలిసారిగా అత్యంత భారీ వర్షపాతం నమోదైంది. ములుగు జిల్లా లక్ష్మీదేవిపేట్‌లో రికార్డు స్థాయిలో 640 మిల్లీ మీటర్ల వర్షపాతం చోటు చేసుకుంది. 2013 సంవత్సంలో 510.75 మిల్లీ మీటర్లు వర్షపాతం నమోదు కాగా ఇప్పుడు ఆ రికార్డును అధికమించింది. 2013 జూన్ 19వ తేదీన ములుగు జిల్లా వాజేడులో 510.75 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డు అయింది. ఇప్పుడు దానికి మించి భారీగా వర్షపాతం నమోదు కావడం విశేషం. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్ర వ్యాప్తంగా 7.1 మిల్లీ మీటర్ల సాధారణ వర్షపాతానికి గాను భారీ ఎత్తున 97.7 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది. రాష్ట్ర ప్రణాళికా సంఘం వెల్లడించిన వివరాల ప్రకారం జిల్లాల వారీగా వర్షపాతం చూస్తే ఆదిలాబాద్ జిల్లాలో 154.9 మిల్లీ మీటర్లు, ఆసిఫాబాద్‌లో 91 మిల్లీ మీటర్లు, మంచిర్యాలలో 82.9 మిల్లీ మీటర్లు, నిర్మల్‌లో 109.6 మిల్లీ మీటర్లు, నిజామాబాద్‌లో 74.8 మిల్లీ మీటర్లు, జగిత్యాలలో 137 మిలీనమీటర్లు, పెద్దపల్లిలో 124.1 మిల్లీ మీటర్లు, భూపాలపల్లిలో 264.6 మిల్లీ మీటర్లు, కొత్తగూడెంలో 165.6 మిల్లీ మీటర్లు, మహబూబాబాద్‌లో 194.1 మిల్లీ మీటర్లు, వరంగల్‌లో 214.6 మిల్లీ మీటర్లు, హన్మకొండలో 275.9 మిల్లీ మీటర్లు, కరీంనగర్‌లో 201 మిల్లీ మీటర్లు, సిరిసిల్లాలో 109.9 మిల్లీ మీటర్లు, కామారెడ్డిలో 44.7 మిల్లీ మీటర్లు, సంగారెడ్డిలో 29.7 మిల్లీ మీటర్లు, మెదక్‌లో 46 మిల్లీ మీటర్లు, సిద్దిపేట్‌లో 91.3 మిల్లీ మీటర్లు, జనగామలో 143 మిల్లీ మీటర్లు, భువనగిరిలో 78.7 మిల్లీ మీటర్లు, మల్కాజిగిరిలో 53.8 మిల్లీ మీటర్లు, హైదరాబాద్‌లో 44.9 మిల్లీ మీటర్లు, రంగారెడ్డిలో 36.6 మిల్లీ మీటర్లు, వికారాబాద్‌లో 34 మిల్లీ మీటర్లు, మహబూబ్‌నగర్‌లో 39.9 మిల్లీమీటర్లు, గద్వాల్‌లో 46.8 మిల్లీ మీటర్లు, వనపర్తిలో 50.6 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూల్‌లో 35.7 మిల్లీ మీటర్లు, నల్లగొండలో 36 మిల్లీ మీటర్లు, సూర్యాపేట్‌లో 68 మిల్లీ మీటర్లు, ఖమ్మంలో 94.9 మిల్లీ మీటర్లు, ములుగులో 193.7 మిల్లీ మీటర్లు, నారాయణ్‌పేట్ జిల్లాలో 37.5 మిల్లీ మీటర్ల వర్షపాతం రికార్డయింది.

## వరద ప్రాంతాల్లో ముందుజాగ్రత్త చర్యలు తీసుకోవాలి

సహాయ, పునరావాస చర్యలపై కలెక్టర్లతో సిఎస్ శాంతికుమారి సమీక్ష

తక్షణమే స్పందించిన అధికారులకు అభినందనలు



**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు వరద బాధిత ప్రాంతాలలో ముమ్మరంగా సహాయ, పునరావాస కార్యక్రమాలు చేపట్టాలని ప్రభుత్వం ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు భారీ వర్షాలు, వరదల జిల్లాల్లో చేపట్టిన సహాయ, పునరావాస చర్యలు ముందు జాగ్రత్త చర్యలపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కలెక్టర్‌లతో గురువారం టెలికాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ టెలికాన్ఫరెన్సులో డిజిపి అంజనీకుమార్, ప్లానింగ్, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటి పారుదల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రజత్‌కుమార్,వ ఇపత్తుల నిర్వహణ శాఖ కార్యదర్శి రాహుల్‌బొజ్జ, ఫైర్ సర్వీసులు శాఖ డిజి నాగిరెడ్డి ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా సిఎస్‌శాంతికుమారి మాట్లాడుతూ ఖమ్మం పట్టణానికి వెంటనే ఒక ఎన్‌డిఆర్ఎఫ్ బృందాన్ని బూరుగుంపాడుకు హెలికాప్టర్‌ను వెంటనే పంపించాలని సిఎం ఆదేశాల మేరకు వెంటనే ఈ బృందాలను పంపిస్తున్నామన్నారు. వరద పీడిత ప్రాంతాలతో పాటు ప్రయాణికులు చిక్కుకున్న రైల్వే స్టేషన్‌లు, బస్టాండులు, రహదారులలోనూ సహాయ కార్యక్రమాలను చేపట్టాలని స్పష్టం చేశారు. జిల్లాలకు అవసరమైన బ్లాంకెట్లు, దుప్పట్లు, అదనపు మందులను పంపించడం జరుగుతుందన్నారు. గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షల నేపథ్యంలో ఇప్పటి వరకు జిల్లా కలెక్టర్లు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం మొత్తం సమిష్టిగా కృషిచేశారని అభినందించారు. అదేవిధంగా రానున్న రోజుల్లో కూడా జిల్లాల్లో అన్ని శాఖల అధికారులతో టీమ్ వర్క్ చేయాలని కోరారు.

జిల్లా కలెక్టర్లు, సిపి,ఎస్‌పిలు జిల్లా కేంద్రంలో ఉండి పరిస్థితులను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశంచారు. భారీ వర్షాలు, వరదల వల్ల చేపట్టాల్సిన ముందు జాగ్రత్త చర్యలపై,న ప్రధానంగా జలపాతాలు, మత్తడి పోసేచెరువులు నీరు పారే కాజ్‌వేల వెళ్లకుండా ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పరచాలన్నారు. జిల్లాల్లోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, కమ్యునిటీ హెల్త్ సెంటర్లు, జిల్లా ఆసుపత్రులు, ప్రైవేటు ఆసుపత్రులన్ని 24గంటలు తెరిచి ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో 108 గ్రామాల నుంచి 10,696 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలమన్నారు.

వివిధ జిల్లాల కలెక్టర్ల నుంచి వచ్చిన విజ్ఞాపనల మేరకు ఎన్‌డిఆర్ఎఫ్‌తో పాటు ఇతర సహాయ బృందాలను పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. డిజిపి అంజనీకుమార్ మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం సహాయ సహకారాలతో ఇప్పటి వరకు ఏడు వేల మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. జాతీయ రహదారులు, ఇతర రహదారులు మొత్తం 85 ప్రాంతాలలో దెబ్బతిన్నాయని, వీటిని మరమత్తులు చేసేందుకు సంబంధిత శాఖల అధికారులతో కలిసి చర్యలు చేపట్టామన్నారు.

## పరవళ్లు తొక్కుతున్న గోదావరి.. కృష్ణమ్మ

అల్మట్టి గేట్లు తెరుచుకున్నాయి

హన్మకొండలో వాగుదాటుతూ వరదలో వాహనదారు గల్లంతు

కడెం ప్రాజెక్టుతో భయంభయంగా ప్రజలు

ఎల్ఎండి ఆరు గేట్లు ఎత్తివేత

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త :** తెలంగాణతోపాటు ఎగువ రాష్ట్రాలలో కురుస్తున్న భారీ వర్షాలతో గోదావరి కృష్ణమ్మ నదులు పరవళ్లు తొక్కుతున్నాయి. భద్రాచలంలో 50అడుగుల ఎత్తుకు మించి వరద ప్రవహిస్తున్నది. గోదావరి పరుగులు పెడుతుంటే కృష్ణమ్మ బుడిబుడి అడుగులతో నడక వేగం క్రమంగా పెంచుతోన్నది. ఎగువ నుంచి భారీ వరద ప్రవాహం వస్తుండటంతో ఆలమట్టి డ్యాం క్రెస్ట్ గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేస్తున్నారు.

ప్రస్తుతం రిజర్వాయర్‌కు 1,61,747 క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తుండగా జలవిద్యుత్ కేంద్రాలు, గేట్ల ద్వారా ఒకటిన్నర లక్షల క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. రాత్రి వరకు అవుట్‌ఫ్లో 2లక్షల క్యూసెక్కులను దాటే అవకాశం ఉంది. ఆలమట్టి నుంచి శ్రీశైలానికి 455కి.మి మూడురోజుల్లో శ్రీశైలం ప్రాజెక్టుకు ఈ విడుదల చేసిన నీరు చేరుకుంటుంది. ఆలమట్టి దిగువన బసవసాగర నారాయణపుర జలాశయం వుంది 31 టి ఎం సిల సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టునుంచి జూరాలకు నీరు విడుదల అవుతుండటంతో జూరాల జలవిద్యుత్ కేంద్రాలు పూర్తి స్థాయిలో పనిచేస్తున్నాయి. జూరాలకు 40వేల వరద వస్తున్నది. 30వేల వరదను దిగువకు జూరాల నుంచి వదులుతున్నారు. 101 టిఎంసిల గరిష్ట సామర్థ్యం కలిగిన తుంగభద్రలోకి 60 టిఎంసిల నీరు వచ్చింది. ప్రస్తుతం తుంగభద్రలోకి 111566 క్యూసెక్కుల వరద వస్తున్నది.కర్నాటకలో భారీ వర్షాలు కురుస్తుండటంఒ ఈనెల ఆఖరునాటి నాగార్జున సాగర్ నిండే అవకాశం ఉంది. రాజమండ్రి వద్ద ధవళేశ్వరం కాటన్ బ్యారేజికి ఇంకా 6.90లక్షల క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. శ్రీరామాసాగర్ ప్రాజెక్టులోకి 2,22,221 క్యూసెక్కుల వరద నీరు ప్రవాహం వస్తున్నది, అయితే ఇక్కడ నుంచి 54004క్యూసెక్కుల నీరు బయటకు వదులుతున్నారు.ప్రాజెక్టు గరిష్ట నీటి సమార్థ్యం 90.3 టిఎంసిలకు గాను 76.104 టిఎంసిల నీరు అందులోకి వచ్చి చేరింది. హనుమకొండ జిల్లా వేలేరు మండలం కన్నారం గ్రామం వద్ద వాగు దాటుతూ ద్విచక్రవామదారుడు మహేందర్ గల్లంతైనట్లు అధికారులు తెలిపారు. ఆయన కోసం గాలింపు చేపట్టారు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం గోపాల్‌పూర్ మానేరు ఉపనది పొంగడంతో 12 కూలీలుఇసుక క్వారీలో చిక్కుకున్నారు. గోదావరి, మానేరు తీగల వాగు ఆరెవాగులు చీకురాయివాగు పెద్దపల్లి జిల్లాలో పొంగిపొర్లుతున్నాయి. తాడిచెర్లకు రాకపోకలు బంద్ అయినవి. ఏడుపాయల వనదుర్గమ్మ మంజీరా నది వరదతో జలదిగ్బంలో ఉంది. కడెం 14గేట్లు ఎత్తి 2.19 లక్షల క్యూసెక్కుల నీరు కిందికి వదులుతున్నారు. నాలుగు గేట్లు తెరుచుకోలేదు. దీనితో ప్రాజెక్టుకు ఎపుడు ఏం జరుగుతుందో అనే భయాందోళనతో ప్రజలు వున్నారు. సింగూర్ ప్రాజెక్టుకు 22.145 టిఎంసిల నీరు వచ్చి చేరింది. ఎల్ఎండి లోకి 16 టిఎంసిల నీరువచ్చింది. మంత్రి గంగుల కమలాకర్ ప్రాజెక్టుకు సంబంధించిన ఆరు గేట్లు ఎత్తి కిందికి వదిలారు. మూసి నదికి 3.76 టిఎంసిల నీరు చేరింది. ఏడు గేట్లు ఎత్తినారు. మంథని మండలం సుందిళ్ళ పార్వతి బ్యారేజికి టిఎంసి8.83గరిష్ట నీటి మట్టంకు 3.7టిఎంసి నీరు వచ్చింది 54 గేట్లు ఎత్తి 74వేల క్యూసెక్కులు కిందకు వదిలినారు. మహబూబ్‌నగర్ జూరాల ప్రాజెక్టులో జలవిద్యుత్ 8కేంద్రాలు పనిచేస్తున్నాయి ప్రాజెక్టులోకి 9.234 టిఎంసిల నీరు వచ్చింది. గరిష్టంగా 9.657 టిఎంసిలు ఇక్కడ నిల్వచేయగల సామర్థ్యం వుంది.

## వరద బాధిత జిల్లాల్లో ప్రత్యేక అధికారుల నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జులై 27:** వరద బాధిత జిల్లాల్లో పరిస్థితులు,సహాయక చర్యలు పర్యవేక్షణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక అధికారులను నియమించింది. సిఎం కెసిఆర్ ఆదేశాల మేరకు జిల్లా యంత్రాంగానికి సహకరించేందుకు పలు జిల్లలకు పలువురు ఐఏఎస్‌లను ప్రత్యేకాధికారులుగా నియమిస్తూ సిఎస్ ఆదేశాలు జారీ చేశారు. వీరు గతంలో ఆయా జిల్లాల్లో విధులు నిర్వర్తించిన అధికారులు కావడం విశేషం. ములుగు జారీ చేశారు. వీరు గతంలో ఆయా జిల్లాల్లో విధులు నిర్వర్తించిన అధికారులు కావడం విశేషం. ములుగు జిల్లాకు ప్రత్యేకాధికారిగా కృష్ణ ఆదిత్య,భూపాలపల్లి జిల్లాకు గౌతమ్,నిర్మల్ జిల్లాకు ముషరాఫ్ అలీ, మంచిర్యాల జిల్లాకు భారతి హోలికేరి,పెద్దపల్లి జిల్లాకు సంగీత సత్యనారాయణ,అసిఫాబాద్ జిల్లాకు హన్మంతరావుకు ప్రత్యేకాధికారులు ప్రభుత్వం నియమించింది.

## 81 మంది తహసీల్దార్లకు డిప్యూటీకలెక్టర్లుగా పదోన్నతి

**హైదరాబాద్, జులై 27,ప్రభాతవార్త:** రాష్ట్రంలోని 81 తహసిల్ధార్లకు ప్రభుత్వం డిప్యూటీ కలెక్టర్‌లుగా పదోన్నతి కల్పించింది. రెవెన్యూశాఖలోని సూపరింటెండెంట్లు సెక్రటేరియట్‌లో పనిచేసే ఐదు మంది సెక్షన్ ఆఫీసర్లకు కూడా డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి ఇస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.. శాసనసభ ఎన్నికల సందర్భంగా కేంద్ర ఎన్నికల సంఘం జులై 30లోగా ఎన్నికలతో సంబంధం కలిగివుండే వారిని మూడేళ్ళు ఒకే చోట వుంటే బదిలీ చేయాలని ఆదేశించింది. దీనితో సర్దుబాటు బదలీలు జరుగుతున్నాయి. ఇదే క్రమంలో పదోన్నతులు కూడా ఇస్తున్నారు.



## ఎల్ఐసి కొత్త పాలసీ జీవన్ కిరణ్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ఎల్ఐసీ కొత్త పాలసీని పరిచయం చేసింది. జీవన్ కిరణ్ (ప్లాన్ నం 870) పేరుతో ఈ కొత్త పాలసీ గురువారం నుండి అమల్లోకి తీసుకొచ్చింది. ఈ జీవన్ కిరణ్ బీమా దారునికి పొదుపుతో పాటు, జీవితానికి బీమా రక్షణ కల్పిస్తుంది. సహేతుకమైన ఖర్చుతో అధిక జీవిత బీమా సౌకర్యాన్ని కల్పించే అద్భుతమైన పాలసీగా ఒక ప్రకటనలో తెలిపింది. 18 నుండి 65 సంవత్సరాల వయస్సు వరకూ అందుబాటులో ఉంటుంది. లైఫ్ కవర్ కనీస హామీ మొత్తం 15 లక్షల రూపాయలుగా పేర్కొంది. పాలసీ వ్యవధి 10 నుండి 40 సంవత్సరాల వరకూ ఉంటుంది. కాగా ధూమపానం చేయని వారికి, చేసే వారికి ఈ పాలసీ ప్రీమియం రేట్లు వేర్వేరుగా ఉంటాయి. అలాగే సింగిల్ ప్రీమియం లేదా సాధారణ పద్దతిలో చెల్లింపు చేయవచ్చు. 50 లక్షల రూపాయల కంటే ఎక్కువ హామీ ఇవ్వబడిన మొత్తానికి, ప్రీమియంపై రాయితీలు అందుబాటులో ఉన్నాయని ఆ ప్రకటనలో తెలిపింది.

## విద్యుత్ సరఫరా పట్ల అప్రమత్తంగా ఉండండి

ట్రాన్స్‌కో సిఎండి ప్రభాకర్‌రావు

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** ప్రస్తుతం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా అప్రమత్తంగా ఉండాలని ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి డి ప్రభాకర్‌రావు సూచించారు. ఈ మేరకు హైదరాబాద్‌లో గురువారం రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలు, విద్యుత్ సరఫరా తదితర అంశాలపై సమీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షేత్ర స్థాయి అధికారులు తమ ప్రధాన కేంద్రాల్లో అందుబాటులో ఉండాలన్నారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులు ఎదురైనా ప్రధాన కార్యాలయాల్లో ఉండి వాటిని పరిష్కరించాలని స్పష్టం చేశారు. ప్రధానంగా సెంట్రల్ బ్రేక్ డౌన్స్, ఇహెచ్‌టి సబ్‌స్టేషన్ల వద్ద బ్రేక్ డౌన్స్ తదితర అత్యవసర పరిస్థితులను అధికమించాలని సూచించారు. అలాగే విద్యుత్ ఉత్పత్తి కేంద్రాల వద్ద బొగ్గు నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అంతేకాకుండా కృష్ణా బేసిన్‌లో వరద నీరు చేరుతుండడంతో జల విద్యుత్ ఉత్పత్తిపై దృష్టి సారించాల్సి ఉందని తెలిపారు. విద్యుత్ పంపిణీ సంస్థలు ఎటువంటి విపత్కర పరిస్థితులను అయినా ఎదుర్కొన్కేందుకు సిద్ధంగా ఉండాలని చెప్పారు. ఎక్కడైనా సమస్యలు ఉత్పన్నమైతే వాటిని యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో విద్యుత్ శాఖ డైరక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## పల్లె వెలుగు ప్రయాణికులకు కొత్తగా టి9 /30

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఆర్టీసి చైర్మన్ గోవర్దన్

**హైదరాబాద్, జులై 27, ప్రభాతవార్త:** గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పల్లె వెలుగు బస్సుల్లో స్వల్ప దూరం ప్రయాణించే వారి కోసం ఆర్టీసీ కొత్తగా టి9/30 టికెట్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీనికి సంబంధించిన పోస్టర్‌ను హైదరాబాద్‌లో బుధవారం సంస్థ చైర్మన్ బి గోవర్ధన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ టికెట్‌కు 50 రూపాయలు చెల్లిస్తే 30 కిలోమీటర్ల పరిధిలో రానుపోనూ ప్రయాణించే వెసులు బాటును కల్పించామన్నారు. ఉదయం 9 నుండి రాత్రి 9 గంటల వరకూ మాత్రమే ఇది చెల్లుబాటు అవుతుందని చెప్పారు. గురువారం నుండి అందుబాటులోకి వచ్చే ఈ టికెట్ ద్వారా ఒక్కొక్కరికి 10 నుండి 30 రూపాయల వరకూ ఆదా జరుగుతుందని తెలిపారు. అంతేకాకుండా ఇది తీసుకున్న వారు తిరుగు ప్రయాణంలో 20 రూపాయల కాంబినేషన్ టికెట్ తీసుకుని ఎక్స్‌ప్రెస్ సర్వీసుల్లోనూ వెళ్లవచ్చున్నారు.

# కేథరిన్ థెరిసా, సందీప్ మాధవ్ కొత్త చిత్రం


'ఓదెల రైల్వేస్టేషన్న దర్శకుడు అశోక్‌తేజ దర్శకత్వంలో రూపొందుతున్న నూతన చిత్రం గురువారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.. పాపులర్ హీరోయిన్ కేథరిన్ థెరిసా హీరోయిన్‌గా జార్జిరెడ్డి, వంగవీటి చిత్రాల హీరో సందీప్ మాధవ్ హీరోగా నటిస్తున్న ఈచిత్రాన్ని కేసీఆర్ ఫిలిమ్స్, శ్రీమహా విష్ణు మూవీస్ బ్యానర్లపై దావులూరి జగదీష్, పల్లి కేశవరావు నిర్మిస్తున్నారు. గురువారంజరిగిన ఈచిత్రం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పలువురు సినీ ప్రముఖులు పాల్గొన్నారు.. హీరో,హీరోయిన్లపై చిత్రీకరించిన తొలిసన్నివేశానికి ప్రముఖ దర్శకుడు సంపత్‌నంది క్లాప్




ఇచ్చారు. సి.కళ్యాణ్ కెమెరా స్విచ్చాన్ చేశారు.. ప్రసన్నకుమార్, జెమిని కిరణ్ గౌరవ దర్శకత్వం వహించారు.. అనంతరం దర్శకుడు మాట్లాడూత, కథ వినగానే నిర్మాత, హీరో, హీరోయిన్లు ఎంతో ఆసక్తి చూపించారని అన్నారు. ఓదెల రైల్వేస్టేషన్‌కు పదిరెట్లు అద్భుతంగా ఈసినిమా ఉంటుందన్నారు.. చిత్ర సమర్పకులు సోమ విజయప్రకాష్ మాట్లాడుతూ ఇంతవరకు నేను వినని సస్పెన్స్‌థ్రిల్లర్ అని అన్నారు.. నిర్మాతల్లో ఒకరైన పల్లి కేశవరావు మాట్లాడుతూ,కొంత విరామం తర్వాత నిర్మాతగా ఈసినిమా చేస్తున్నానని అన్నారు. మంచి టీంతో పనిచేస్తున్నామని తెలిపారు. చిత్రీకరణ పూర్తయేవరకు కంటిన్యూ షెడ్యూల్ ఉంటుందన్నారు.. ఈచిత్రానికి సహనిర్మాతలుగా రొంగల శివశంకర్, గౌటీ హరినాథ్ వ్యవహరిస్తున్నారు.

# కథ వినగానే కొత్త కాన్సెప్ట్ అన్పించింది: బ్రహ్మాజీ

సంజయ్‌రావు, ప్రణవి మానుకొండ జంటగా నటిస్తున్న చిత్రం 'స్లమ్ డాగ్ హజ్బెండ్'.. రిలయెన్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని రిలీజ్ చేయబోతోంది.. మైక్ మూవీస్ బ్యానర్‌పై నిర్మిస్తున్న ఈచిత్రానికి డాక్టర్ ఏఆర్ శ్రీధర్ దర్శకత్వం వహిస్తున్నారు. అప్పిరెడ్డి, వెంకట్ అన్నప రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రం ఈనెల 29న విడుదల కానుంది.. ఈసందర్భంగా ఇందులో నటించిన ప్రముఖ సీనియర్‌నటుడు బ్రహ్మాజీ మీడియాతో మాట్లాడారు. మామూలుగా నేను కొత్తగా చేసే పాత్రలు రావు, ఎందుకంటే రకరకాల పాత్రలు చేసి ఉన్నాను.. కానీ ఇందులోమాత్రం నిజంగానే ఓ కొత్త క్యారెక్టర్ దొరికింది.. ఓల్డ్‌సిటీలోఉండే లాయర్..ఉర్దూ, తెలుగు మిక్స్ చేసి మాట్లాడే ఓ క్యారెక్టర్ .విడాకుల స్పెషలిస్ట్ లాయర్‌గా ఇందులో కన్పిస్తాను.. మిస్టర్ ప్రెగ్నెంట్ సినిమా షూటింగ్ టైంలోనే నిర్మాత అప్పిరెడ్డి ఈ కథ చెప్పారు. ఓ కొత్త దర్శకుడు కథను చెప్పాడు విను అని అన్నారు. సలహా చెప్పండి అని అడిగారు. కాన్సెప్ట్ కొత్తగా అన్పించింది. బాగుందని అన్నాను.. పుష్ప2 షూటింగ్‌లో రాత్రి పూట బన్నీ ఈ ట్రైలర్‌నుచూసి నా దగ్గరకు వచ్చి ప్రశం సించాడు. ఇంట్లో సినిమాల గురించి తక్కువగా మాట్లాడు కుంటాం.. కానీ సినిమాల గురించి నేనేమీ సలహాలు ఇవ్వను.. అందిరిలా సినిమాలు చేస్తే ఏముంటుంది.. కొత్తగా ప్రయత్నించు అని మాత్రం చెబుతుంటాను.. డిఫరెంట్ పాత్రలు ఎంచుకోమని చెబుతాను.. అదే బెటర్ ఆప్షన్.. సోషల్ మీడియాను ఎంతో సరదాగా తీసుకుంటాను..నేను సీరియస్‌గా తీసుకోను. నవ్వుతూ నవ్విస్తూ ఉండాలని ప్రయత్నిస్తాను..భీమ్స్ మంచి సంగీతం అందించారు.. మహేష్‌బాబు గుంటూరు కారం, ప్రభాస్ సలార్, బాలయ్యగారి భగవంత్ కేసరి, ఊరి పేరుభైరవ కోన, నాగశౌర్యతో ఓ సినిమా ఇలా చాలానే ఉన్నాయి. ప్రభాస్ సలార్ సినిమాలో కొత్త క్యారెక్టర్ చేస్తున్నాను. రెండో పార్ట్‌లోనూ ఎక్కువగా కన్పిస్తాను.






# 'భోళాశంకర్' ట్రైలర్‌ను రిలీజ్ చేసిన రామ్‌చరణ్

మెగాస్టార్ చిరంజీవి మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భోళాశంకర్' మెహర్ రమేష్ దర్శకత్వంలో రామబ్రహ్మం సుంకర గ్రాండ్‌గా నిర్మిస్తున్న ఈచిత్రం మెగా మాసీవ్ ప్రమోషనల్ కంటెంట్‌తో స్ట్రాంగ్ బజ్‌ను క్రియేట్ చేస్తోంది.. టీజర్ నుంచి పాటల వరకు సినిమాకు సంబంధించిన ప్రతి ప్రమోషనల్ ఎలిమెంట్‌తో ఆకట్టుకున్న మేకర్స్ గురువారం థియేట్రికల్ ట్రైలర్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చారు. గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ ట్రైలర్‌ను లాంచ్ చేశారు. కోల్‌కతాలోని ఆందోళనకర పరిస్థితుల్లో ఆసక్తికరమైన నోట్‌తో ప్రారంభమైంది. చాలా మంది యువతులు కిడ్నాప్ అవుతారు. వారి పేరెంట్స్, పోలీసులు భయాందోళనలో ఉంటారు. ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కిడ్నాప్‌ల వెనుక ఉన్న సూత్రధారిని పోలీసులు కనుగొనలేకపోయారు.. అపుడు భోళాశంకర్ నేడస్తుడిని పట్టుకోవటానికి అమ్మాయిలను రక్షించటానికి వస్తాడు.. సీరియస్‌గా ప్రారంభమైన కథనం ఒకదాని తర్వాత ఒక ప్రధాన పాత్రల ప్రవేశంతో వినోదాత్మకంగా మారుతుంది.. చిరంజీవి వింటేజ్ అవతార్‌లో కన్పించి తన మాస్ పవర్‌ను మరోసారి చూపించారు. యాక్షన్‌తోపాటు వినోదాత్మక సన్నివేశాల్లో కూడ ఎక్స్‌ట్రార్డినరీగా ఉన్నారు. డిఫరెంట్ సీన్స్‌లో రాజశేఖర్, పవన్‌కల్యాణ్‌లను మెగాస్టార్ అనుకరిస్తూ కన్పించటం ఆసక్తికరంగా ఉంది..తమన్నాభాటియా లాయర్‌గా, కీర్తిసురేష్ చిరంజీవి సోదరిగా , సుశాంత్ అమె బాయ్‌ఫ్రెండ్‌గా కన్పించారు. అనిల్ సుంకర ఎకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈచిత్రాన్ని నిర్మిస్తోంది. కిశోర్ గరికపాటి ఎగ్జిక్యూటివ్ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ఈచిత్రం ఆగస్టు 11న ప్రపంచ వ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# 'పెదకాపు-1' నుంచి 'చనువుగా..' గీతం



దర్శకుడు శ్రీకాంత్ అడ్డాల తన సినిమాల్లో ప్లజంట్ ట్యూన్‌లు ఉండేలా చూసుకుంటారు.. ఇపుడు ఆయన దర్శ కత్వంలో విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్త వ ప్రధాన పాత్రలు పోషిస్తున్న చిత్రం పెదకాపు1లో కూడ బ్యూటిఫుల్ సాంగ్స్ ఉన్నాయి.. సెన్సేషనల్ బ్లాక్‌బస్టర్ అఖండను అందిం చిన ద్వారకా క్రియే షన్స్ నిర్మాత మిర్యాల రవీందర్‌రెడ్డి నిర్మిస్తున్న ఈచిత్రానికి మిక్కీ జె.మేయర్ సంగీతం అందిస్తున్నారు. ఫస్ట్‌సింగిల్ ప్రోమోకు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈపాటను మేకర్స్ విడుదల చేశారు. లీడ్ పెయిర్ ఆకర్షణీయంగా రొమాంటిక్ కెమిస్ట్రీతో ప్రోమో అలరిం చింది.. పూర్తి పాట వారి ప్రేమ కథను ప్రజెంట్ చేసింది. విజువల్స్ చాలా బాగు న్నాయి.. విరాట్ కర్ణ, ప్రగతి శ్రీవాస్తవ అందంగా కన్పించారు. అణచి వేత, ఘర్షణల నేపథ్యంలో సాగే సినిమా ఇది.

## పూ ఎంటర్‌టైన్‌మెంట్ ఎజితో హార్న్‌బిల్ స్టూడియోస్ ఎంఒయు

డెట్రాయిట్‌లో ప్రముఖ హార్న్‌బిల్ స్టూడియోస్, పూ ఎంటర్‌టైన్‌మెంట్ ఎజి, స్విట్జర్యాండ్‌తో అవగాహన ఒప్పందం చేసుకుంది.ఫిలిం ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ ఎంఒయుపై సంతకాలు చేశారు.ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌కు చెందిన హార్న్‌బిల్ స్టూడియోస్ రాబోయే సిరీస్‌ల్లో స్విస్ ఎంటర్‌టైన్‌మెంట్ , మల్టీమీడియా మేజర్‌కు ప్రొడక్షన్ పార్టనర్‌గా వ్యహరిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పూ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, దివంగత గాయకుడు మైఖేల్ జాక్సన్ కొరియోగ్రాఫర్ క్రిస్‌డీ, హార్న్‌బిల్ స్టూడియోస్ ప్రెసిడెంట్ శరత్ కొత్తపల్లి, ఎండి రవి కొత్తపల్లి, సిఇఒ శ్రీనివాస్‌రాజు, పూ ఎంటర్‌టైన్‌మెంట్ జిఎం ఐజాజ్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.



# వరుణ్‌తేజ్ కొత్త చిత్రం 'మట్కా' ప్రారంభం

మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తన 14వ చిత్రాన్ని 'పలాస' ఫేం కరుణకుమార్ దర్శకత్వంలో చేస్తున్నారు. వైర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మోహన్ చెరుకూరి (సివిఎం) డాక్టర్ విజయేందర్‌రెడ్డి తీగల ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మించనున్నారు. ప్రతిష్టాత్మకంగా రూపొందు తున్న ఈచిత్రం ప్రారంభోత్సవం గురువారం హైదరాబాద్‌లో ప్రముఖుల సమక్షంలో గ్రాండ్‌గా జరిగింది. సురేష్‌బాబు, చిత్ర నిర్మాతలు ప్రొసీడింగ్స్ ప్రారంభించేందుకు దర్శకుడికి స్క్రిప్టును అందించారు. తొలి సన్నివేశానికి దర్శకుడు మారుతి కెమెరా స్విచ్చాన్ చేయగా, మెగా ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. దిల్‌రాజు గౌరవ దర్శకత్వం వహించారు. టైటిల్ పోస్టర్‌ను హరీశ్ శంకర్ విడుదల చేశారు.. ఈచిత్రానికి మట్కా అనే టైటిల్‌ను పెట్టారు.. మట్కా అనేది ఒకరకమైన జూదం.. 1958-1982 మధ్య జరిగే కథ యావత్ దేశాన్ని కదిలించిన యదార్థ సంఘటన



ఆధారంగా ఈచిత్రాన్ని రూపొందిస్తున్నారు. కథ వైజాగ్ నేపథ్యంలో జరుగుతుందని మేకర్స్ తెలిపారు. 1958 నుంచి 82 వరకు సాగే కథలో వరుణ్‌తేజ్‌ని నాలుగు డిఫరెంట్ గెటప్‌లో చూడబోతున్నారని తెలిపారు. వరుణ్ కెరీర్‌లో హయ్యస్ట్ బడ్జెట్ మూవీగా ఉండే ఈచిత్రం కోసం ఆయన మేకోవర్ అవుతున్నారు. ఈచిత్రంలో నోరాఫతేహి , మీనాక్షి చౌదరి హీరోయిన్లుగా నటిస్తున్నాను. పాన్‌ఇండియా రేంజ్‌లో నోరా ఫతేహి ఒకప్రత్యేక పాత్రలో అలరించనున్నారు. ఈచిత్రం కోసం 60వ దశకంలో వైజాగ్‌ను తలపించే భారీ వింటేజ్ సెట్‌ను నిర్మించనున్నారు. వరుణ్‌కు ఇది తొలి పాన్‌ఇండియా ప్రాజెక్టు.. తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో విడుదల కానుంది.

# శ్రీసింహా కోడూరి 'ఉస్తాద్' ట్రైలర్

యంగ్ హీరో శ్రీసింహా కోడూరి హీరోగా నటించిన తాజా చిత్రం 'ఉస్తాద్'.ఆగస్టులో ఈచిత్రం విడుదల కానుంది..వారాహి చలనచిత్రం, క్రిషి ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఈచిత్రాన్ని ఫణిదీప్ దర్శకత్వంలో రజనీ కొర్రపాటి, రాకేష్ రెడ్డి గడ్డ, హిమాంక్ రెడ్డి దువ్వూరు నిర్మిస్తున్నారు.. ఈమూవీ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు.. సాధారణ మధ్యతరగతి యువకుడు



సూర్య ఆకాశంలో ఎగరాలని కలలు కంటాడు. ఆ కలలను సాధిస్తాడు. ఆయువకుడి కోపైలట్ జోసెఫ్ డిసౌజా పాత్రలోగౌతమ్ వాసుదేవ్ నటించారు,. సూర్య పాత్రలో శ్రీసింహా కోడూరి నటిస్తే, తన ప్రేయసి పాత్రలో కావ్యా కళ్యాణ్‌రామ్ నటించింది..ఈచిత్రానికి అకీవా.బి సంగీతం అందిస్తున్నారు.




# 'పేక మేడలు'. టీజర్ లాంచ్

వినోద్ కిషన్, అనూష కృష్ణ జంటగా నీలగిఆరి మామిళ్ల దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం 'పేక మేడలు'. రాకేశ్ వర్రే తాజాగా కొత్త టాలెంట్‌ను ఎంకరేజ్ చేస్తూ ఆయన నిర్మించిన ఈచిత్రం టీజర్‌ను తాజాగా విడుదల చేశారు..ప్రముఖ నటుడు విశ్వక్‌సేన్ టీజర్‌ను లాంచ్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,




రాకేష్ యాక్టర్‌గా నటిస్తూనే నిర్మాతగా కూడ మారటం ఆనందంగా ఉందన్నారు. మన సంకల్పం గట్టిదైతే ఏదైనా సాధించవచ్చని అనానరు. ఈచిత్రం మంచి విజయం సాధిస్తునందని భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో నిర్మాత రాకేష్ వర్రే, దర్శకుడు నీలగిరి, వినోద్, హీరోయిన్ అనూష తదితరులు మాట్లాడారు

# 'భయం కేరాఫ్ దెయ్యం'

శ్రీ కృష్ణార్జున మూవీ మేకర్స్‌లో మొదటిఆ చిత్రం నిర్మిస్తూ ప్రొడ్యూసర్‌గా పరిచయం అవుతున్న పెదారికట్ల చేనెబోయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు యాదవ్ సివిఎస్ఎం వెంకట రవీందర్‌నాథ్, ఎంఎస్‌ని డైరెక్టర్‌గా పరిచయం చేస్తూ తొలి చిత్రంగా గ్రామాల్లో మాతంగులుగా జీవిస్తున్న వాళ్లలో ఒక స్త్రీ నిజజీవిత ఆధారంగా ఒక కథను తీసుకుని దానికి కొంచెం హారర్ థ్రిల్లర్ జోడించి 'భయం



కేరాఫ్ దెయ్యం' పేరుతో రెండో షెడ్యూల్ పూర్తిచేసుకుని పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది.. ఈసందర్భంగా మేకర్స్ మీడియాతో మాట్లాడారు. ప్రముఖ విలన్ పాత్రధారి సత్యప్రకాష్ ఈచిత్రంలో గుప్తనిధులు తీసే తాంత్రికుడు పాత్రలో నటించారని అన్నారు. కార్యక్రమంలో దర్శకుడు సివిఎస్ఎం రవీంద్రనాథ్ ఎంఎస్, నిర్మాత పెదారికట్ల చేన్నెబోయిన్న నరసమ్మ, వెంకటేశ్వర్లు, ముఖ్యపాత్రధారి రమ్య తదితరులు మాట్లాడారు.

# 'మేక్ ఎ విష్' ఫస్ట్‌లుక్ పోస్టర్

ఎకెఎం ఫిలిమ్స్ పతాకంపై కిరణ్ కస్తూరి నిర్మాతగా, సంధ్య బయిరెడ్డి దర్శకత్వంలో రూపొందు తున్న చిత్రం మేక్ ఎ విష్... ఈచిత్రం సస్పెన్స్‌డ్రామాతో ఇది ముగ్గురు స్త్రీల కథ.. వారి ప్రేమ కథలతోపాటు వారి సంబంధాల సమస్యల చుట్టూ తిరుగుతుంది.. కథ మొత్తం వారి జీవితంలోకి చొరబడిన వ్యక్తితో టైమ్‌లైన్‌లో ముందుకు వెనుకకు తిరుగుతుంది.. ఈచిత్రం వాషింగ్టన్ డిసి, యుఎస్ఎ పరిసరప్రాతంఆల్లో షూటింగ్ జరిగింది. త్వరలో ప్రేక్షకులముందుకు రాబోతోంది.. తాజాగా ఫిల్మ్‌ఛాంబర్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రసన్నకుమార్, రామసత్య నారా యణ, చిత్ర నిర్మాణ,నిర్వహణగా ఉన్న భవాని శ్రీను చేతులమీదుగా ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.




# 'వృషభ' ట్రైలర్



వికె మూవీస్ పతాకంపై యుజిఓన్ ఎంటర్‌టైన్‌మెంట్స్ సగర్వ సమర్పణలో అశ్విన్ కామరాజ్ కొప్పల దర్శకత్వంలో ఉమాశంకర్‌రెడ్డి నిర్మిస్తున్న చిత్రం వృషభ... నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి కథను అందించిన ఈచిత్రంలో జీవన్, అలేఖ్య హీరో హీరోయిన్లుగా నటించారు.. ఈసందర్భంగా ప్రముఖ నిర్మాత సి.కళ్యాణ్ మాట్లాడుతూ, ట్రైలర్ అద్భుతంగా ఉందన్నారు. ప్రసన్నకుమార్, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ నిర్మాత సంతోషం అధినేత సురేష్ కొండేటి, హీరో కృష్ణ (నటుడు గౌతమ్‌రాజు తనయుడు),హీరో జీవన్, నిర్మాత ఉమాశంకర్‌రెడ్డి, హీరోయిన్ అలేఖ్య, సంగీత దర్శకుడు ఎంఎల్ రాజు మాట్లాడారు.

# నిష్రింకల.. 'స్వతంత్ర ప్రవేశం'



ప్రముఖ కూచిపూడి నర్తకి వెంపడప్ప లక్ష్మి అద్భుతమైన విజయాలు, ప్రయాణాన్ని స్మరించు కోవటానికి సంధ్యా రాజు స్థాపించిన నిష్రింకల డ్యాన్స్‌అకాడమీ 'స్వతంత్ర ప్రవేశం' శీర్షికన కార్య క్రమాన్ని నిర్వహించింది.. హైదరాబాద్ రవీంద్ర భారతిలో జరిగిన ఈ కార్యక్రమం లో పద్మభూషణ్ అవార్డు గ్రహీత, భారత్ బయోటెక్ సహ వ్యవస్థాపకురాలు డాక్టర్ సుచిత్రా ఎల్లా, పద్మశ్రీ అవార్డు గ్రహీత,భరతనాట్య విద్వాంసురాలు లీలా శాంసన్ హాజరయ్యారు.అర్ష విద్యా మందిర్ చైర్, రామ్‌కో సిఎస్ఆర్ డైరెక్టర్ నిర్మల రాజా, హైదరాబాద్ యూనివర్సిటీల కూచిపూడి, ఎక్స్‌పోనెంట్ , హెచ్ఒడి డాక్టర్అనురాధ తడకమల్ల, టెలివిజన్ వ్యాఖ్యాత, నటి,9 నంది అవార్డుల గ్రహీత ఝాన్సీ పాల్గొన్నారు.కాగా సంధ్యారాజు టాలీవుడ్ మూవీ 'నాట్యం' సినిమాతో పేరొందిన విషయం విదితమే.

# వానాకాలం వ్యాధులు.. నివారణ చర్యలు



**అతిసారం/ ద్రవ విరేచనాలు/ బేదులు/ దస్తులు**

- ఆకుకూరలు వండేముందు వాటిని ఉప్పు నీళ్లలో నానబెట్టి శుభ్రంగా కడిగి, వాడాలి. ఎందుచేతనంటే వాటిల్లో పురుగులు, సూక్ష్మమైన బాక్టీరియా, ఎమీబా కలుషితం ఉండవచ్చు.
- వండేటప్పుడు బాగా ఉడకబెట్టాలి ఎందుకంటే ఒకవేళ ఈ బాక్టీరియా కలుషితం ఉన్నప్పుడు అవి దగ్ధమై పోయేలా.
- వంటచేసేవారి పరిశుభ్రత ముఖ్యం. కలుషితాహారం పెట్టకుండా ఉంచకూడదు.
- చేతిగోళ్ళు కత్తిరించుకోవాలి: గోటి/గోరు అడుగున నల్లటిమట్టి క్రిమిపూరితం.
- ఆహార పదార్థాలమీద దగ్గవద్దు, తుమ్మవద్దు, చెమట బిందువులు పడకూడదు.
- జుట్టు శుభ్రత పాటించాలి. తగు నివారణ చర్య టోపీధరించడం.
- ధూమపానం, మద్యపానం నిషేధం ఈగలు, దోమలు రోగవాహకాలు. కాబట్టి పరిసరశుభ్రత అవసరం.

**శ్వాస సంబంధమైన వ్యాదులు ...**

జలుబు/రొంప/పడిసెం : తీవ్రజలుబు, రైనోవైరస్ వల్ల సంభవిస్తుంది. జలుబు చేసినవారు దగ్గటం, తుమ్మటం ద్వారా వైరస్‌లు పరిసరం లోనికి విసర్జింపబడుతాయి. ఆరోగ్యవంతుడు ఈ వైరస్ కలుషిత గాలి పీలిస్తే జలుబుకు గురిఅవుతాడు. అంతర్గత కాలం అనగా వైరస్ శరీరంలో చేరి లక్షణాలు కలుగజేసే వ్యవధి కొన్ని గంటల నుండి 1 లేదా 2 రోజులు.

**లక్షణాలు :** ఒళ్లు సలపరింత, దగ్గు, ముసముసలాడుతూ ఉండటం, తల, మెడ ఒళ్ళు నొప్పి, కళ్ళల్లోంచి ముక్కులోనుంచి నీరుకారడం, తుమ్ములు, ముక్కుదిబ్బడ, గ్రసనిశోథం, గొంతు బొంగురుపోవడం.

వేడి నీళ్లతో ఆవిరి పీల్చడం తులసి, ఆకు నమలటం, కరక్కాయ+సైంధవ లవణం పొడి నోట్లో వేసుకోవడం

**ఇన్ఫ్లూయన్‌జా, విషపడిసం :** హెచ్‌ఐఎన్‌ఐ వైరస్ శోథం : అంతర్గత కాలం: 1 నుండి 3 రోజులు

లక్షణాలు: అకస్మాత్తుగా చలి, వణుకు, జ్వరం దగ్గు, అమిత శక్తిపాతం, ఒళ్ళు నొప్పులు, దయనేచ్ఛ, వాంతులు, అవసాదం, కండరాల తీపు మహామారిగా సంభవిస్తుంది.

పక్షలకు సంబంధించిన ఇన్ఫ్లూయాన్‌జా, హెచ్5 ఎన్1 వైరస్ వలన మనిషికి గూడ సంభవిస్తుంది.

వరాహా విషపడిసెం/సూకర విషపడిసెం ఎ(హెచ్‌ఐఎన్‌ఐ) వైరస్ ద్వారా సంక్రమిస్తుంది.

**న్యుమోనియా :** ఊపిరితిత్తుల శోథం ఊపిరితిత్తుల ప్రదాహం/శోథం

**ఎ. బాక్టీరియా వలన, బి. వైరస్ వలన**

**ఆయత్తపరచే అంశాలు :** చలిగాలి, తంబాకునమలుట, గుట్కా, పాన్‌మసాలా, చుట్ట, బిడి, సిగరెట్ వాడుక, నశ్యం పనీల్చుట, హుక్కా పీల్చుట, మద్యపానం, హెచ్‌ఐవి సంపర్గం, వాతావరణ కాలుష్యం.

**డిఫ్తీరియా:** కంఠవాతం, విషగొంతునొప్పి, పిల్లల్లో బహు తీవ్రమైన అంటువ్యాధి, చలికాలంలో ఎక్కువగా ప్రబలుతుంది.


**లక్షణాలు:** టాన్సిల్స్ మీద, గొంతులో బూడిదరంగు అకుపచ్చపొర కనబడుతుంది.

**దుష్పరిణామములు :** 1. హృదయ కుడ్యశోథం.

**నివారణ :..** శరీరం చలికి బలికాకుండా వెచ్చటి దుస్తులు ధరించడం.

- పిల్లలకు డిపిటి టీకాలు ఇప్పించడం.
- రోగిని వివిక్తతలో ఉంచటం, ఇతరులను రోగిదగ్గరకు రానీయకుండా జాగ్రత్త తీసుకోవడం.

**చర్మ శోథం...** శీతల ప్రదేశాల్లో బురద, రొచ్చు ఉన్నచోట పనిచేసే కారణంగా శరీర భాగాలు తడికి చలికి గురయ్యై, ముఖ్యంగా పాదాలు పాసిపోతాయి.



వలన విరేచనాలు, జ్వరం బాధలు చూస్తుంటాం.

**చీమురక్త విరేచనాలు :** పెద్దపేగులో శోథం కారణంగా పొట్టలో నొప్పివేడి మంట వాపుతో కూడిన అస్వస్థత. బాక్టీరియా వలన సంభవించేది కాబట్టి బాసిలరీ అస్వస్థత అంటారు.

**టైఫాయిడ్ జ్వరం :** కలుషిత ఆహారం, ఫోర్కులు, చేతివేళ్ల, ఈగల, పురీష కలుషితం ద్వారా సంపర్కం వ్యాపనం అవుతుంది. ప్రేగులలో వ్రణములు తేలి, సన్నిపాతం కల్గించే విషజ్వరం. రోగి నాలుకమీద నీరుకావి వర్ణముగల పాకుడు కనిపిస్తుంది. శిరస్సు ఛేదించే నొప్పి ఉంటుంది. గుండె మాంద్యం అనగా నాడివేగం తగ్గడం ఉంటుంది. ప్రేగుల్లో వ్రణములు బద్దలయితే ప్రమాదం-ఆపరేషన్ చేయాల్సి వస్తుంది. టైఫాయిడ్ సూక్ష్మక్రిములు పురీషంలో ఉంటాయి. దీన్ని వాహకపు దశ అంటారు.

**శోథంతో కూడిన పేగువాపు :**

ఎక్కువ కారం, మసాలా, ఉదాహరణ బిరియానీ, పాసిపోయిన ఆహారం తిన్నందువలన సంభవిస్తుంది. 'మితిహాయి అతిహాని' సూత్రం ప్రకారం మితభోజిగా ఉండాలి. శుచిభోజి ఆరోగ్యప్రదం.

**కలరా (విషూచి మహామారి):** ప్రాణహాని కలిగించు అతిసారం. బియ్యం కడిగిన నీళ్లవలె పురీషం పెక్కుసార్లు వస్తుంది. వాంతులు నిర్జలీకరణం,కండరములు సాగిలబడుట దీని లక్షణాలు. ఒకకాలంలో పెక్కుమందిని పీడించే మారి.



**చికిత్స :** ద్రవాలు సిరద్వారా శరీరంలోకి ఎక్కించుట. ఒఆర్ఎస్ నాటిద్వారా ఇచ్చుట.

**నిత్యజీవితంలో పాటించవలసిన జాగ్రతలు :**

- బయట నుంచి ఇంట్లోకి రాగానే కాళ్ళు, పాదాలు కడుక్కోవాలి.
- చేతులమీద ఎన్నో క్రిములుంటాయి. ప్రతిచర్య ఆచరించేముందు, ఆచరించిన తరవాత చేతులు సబ్బునీళ్లతో శుభ్రంగా కడుగుకొనవలెను.
- పానీపూరి, జివ్వాచాపల్యం: అమ్మేవాడు చేతులు కడుక్కోడు, తినేవాడూ చేతులు కడుక్కోడు.
- పండువలచి తినే విధానం అందరూ చేసేది ఏమిటంటే :
- అరటితొక్కవలచి, అదే చేత్తో పండుతుంపి ఇస్తారు.
- కమలాఫలం తోలు వలచి, అదే చేతులతో తొనలు తీసి ఇస్తారు. పండ్ల తొక్క, తోలు మీద ఈగలు ముసిరి ఉంటాయి, అందువలన క్రిముల సోకుడు సంభవించి ఉంటుంది. కాబట్టి తొక్క, తోలు వలచిన తర్వాత చేతులు కడుక్కుని పండుభాగం, తొనలు ముట్టుకొని తినాలి లేదా ఇంకొకరికి ఇవ్వాలి. అరటిపండు తొక్కను పక్కనే పడేయకూడదు: దాని మీద పాదం పడితే జారుడు ప్రమాదం కాబట్టి చెత్తకుండీలో పడేయ్యాలి.
- త్రాగేనీటిని, తినేతిండిని మూతపెట్టి ఉంచాలి. ఫ్రిజ్‌లో కూడా మూత



**డా. ఒ.ఎ.శర్మ**

# రెండుసార్లు గ్రామీ అందుకున్న తొలి భారతీయురాలు..

శ్రావ్యమైన సంగీతానికి రాళ్లైనా కరుగుత యంటారు. పాటలు మనసుకు ఆహ్లాదాన్ని పంచడమే కాదు..పలు అంశాలపై అందరిలో అవగాహనా పెంచుతాయి. అలాంటి ఓ చక్కటి సందేశాత్మక పాటకు కర్త, కర్మ, క్రియ, అన్నీ తానై ప్రధాని మోదీ మన్నన లందుకున్నారు. ఇండియన్ -అమెరికన్ గాయని ఫల్గుణీ షా. ఈ ఏడాదిని ఐక్యరాజ్యసమి ' అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన నేపథ్యంలో..

ప్రధాని కోరిక మేరకు ఆమె తన భర్త గౌరవ్ షాతో కలిసి మిల్లెట్స్‌పై ఓ పాట రాసి పాడారు. ఈ పాటలో మెదీజీ కూడా గీత రచనతోపాటు గాత్ర సహకారాన్నీ అందించడం విశేషం. చిన్నారుల్లో స్ఫూర్తి నింపే పాటలు రాస్తూ, పాడుతూ.. ఇప్పటికే రెండు గ్రామీ పురస్కారాల్ని తన ఖాతాలో వేసుకున్న ఫల్గుణి.. భారతీయ సంగీత శైలికి ఆధునిక శైలిని జత చేస్తూ ఆల్బమ్స్ రూపొందించడంలో దిట్ట. మరి తాను ప్రధానితో కలిసి రాసి, పాడిన మిల్లెట్స్‌పాట తాజాగా విడుదలైన నేపథ్యంలో ఈ పాటల పూదోట సంగీత ప్రయాణం గురించి కొన్ని ఆసక్తికర విశేషాలు తెలుసుకుందాం.

**మిల్లెట్స్‌పాట.. ఆలోచన అలా ! ....** వివిధ అంశాలపై సందేశాత్మక పాటలు రాస్తూ, చిన్నారుల్లో స్ఫూర్తి నింపేలా పాటలు పాడుతూ.. సినీ సంగీత ప్రపంచంలో తనకంటూ ప్రత్యేక అధ్యాయాన్ని లిఖించుకున్నారు ఫల్గుణి. గతేడాది రెండో గ్రామీ అవార్డును అందుకొని.. ఈ ఘనత సాధించిన తొలి భారతీయురాలిగా చరిత్రకెక్కిన ఆమె. తాజాగా మరో సందేశాత్మక పాటతో మన ముందుకొచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న ఆకలి సమస్యను నిర్మూలించేందుకు.. ఐక్యరాజ్య సమితి ఈ ఏడాదిని అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించిన సంగతి తెలిసిందే? ఈ నేపథ్యంలోనే చిరుధాన్యాల ప్రాముఖ్యం, వాటి వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలను బాణీలుగా సమకూర్చుకొని ఓ చక్కటి పాట రాశారు ఫల్గుణి. ఇందులో తన భర్త గౌరవ్‌షాతో పాటు ప్రధాని మోదీ సహకారం కూడా ఉందంటున్నారామె. గ్రామీ అవార్డు గెలుచుకున్నాక కొన్నాళ్లకు ముంబయి వచ్చాను. అదే సమయంలో ఢిల్లీకి వెళ్లి మోదీజీని కలిశా. అప్పుడు మిల్లెట్స్‌పై ఓ పాట రాయమని ఆయన సూచించారు. ఈ క్రమంలో ఆయన్నీ సహకరించాల్సిందిగా కోరాను. అందుకు మోడీజీ ఒప్పుకోవడంతో నేను మావారు, మెదీజీ ముగ్గురం కలిసి ఈ పాటను రాశాం. ఈ క్రమంలో కాస్త నెర్వస్‌గా ఫీలయ్యా.అయితే తాజాగా విడుదలైన ఈ పాట కోసం మోదీజీ తన గాత్రాన్ని కూడా అరువిచ్చారు. పాట మధ్యలో ఆయన బాణీలు, గాత్రాన్ని, మీరు వినచ్చు. ప్రస్తుతం హిందీ,ఇంగ్లిష్, ఈ రెండు భాషల్లోనే అందుబాటులో ఉన్న ఈ పాటను త్వరలోనే ఇతర ప్రాంతీయ భాషల్లోకీ అనువదించి.. ప్రపంచవ్యాప్తంగా చిరుధాన్యాల ప్రాముఖ్యాన్ని తెలియజేయాలనుకుంటున్నా. అంటూ చెప్పుకొచ్చారు ఫల్గుణి.. అమెరికా పర్యటనలో ఉన్నప్పుడు మోదీ.. ఫల్గుణి దంపతులతో కలిసి ఈ పాటను ఆవిష్కరించారు. ఫల్గుణి సొంతూరు ముంబయి. ఆమె కుటుంబంలో అందరూ సంగీతంలో ప్రవేశం ఉన్న వారే! తన తల్లి, బామ్మ.. ఇద్దరూ సంగీత కళాకారులు కావడం, సోదరుడు తబలా వాయిద్యకారుడు కావడంతో.. వాళ్ల స్ఫూర్తితో ఫల్గుణి కూడా పాటపై ప్రేమ పెంచుకుంది. ఇలా మూడేళ్ల వయసు నుంచే సంగీతంలో ఓనమాలు నేర్చుకోవడం ప్రారంభించిందామె. ఈ క్రమంగానే జైపూర్ ఘరానా సంగీత సంప్రదాయాన్ని ఒంటబట్టించుకుంది. ఇందులో భాగంగానే రోజుకు 16 గంటలు సాధన చేసేది. ఆపై దిగ్గజ సారంగి విద్వాంసుడు ఉస్తాద్ సుల్తాన్ ఖాన్ దగ్గర శిక్షణ తీసుకుంది. బనారసీ స్టైల్ టుమ్రి అనే భారతీయ సంగీత స్వరశైలిలో ఆమె దిట్ట. ఇలా స్వదేశంలో సంగీతాన్ని అవపోసన పట్టిన ఫల్గణి 2000లో అమెరికా వెళ్లి అక్కడే స్థిరపడింది.





**పిల్లల కోసంప్రత్యేక ఆల్బమ్స్ ...** 2007లో ఆగ్నేయాసియా జానపదాలతో పాశ్చాత్య సంగీతాన్ని మేళవించి.. తన సొంత పేరుతో సోలో ఆల్బమ్‌ను రూపొందించారు ఫల్గుణి. ఇది అంతర్జాతీయంగా ఆమెకు బోలెంత పేరు తీసుకొచ్చింది. తన సంగీతంతో ఎక్కువగా పిల్లల్లో స్ఫూర్తి నింపేలా ఆల్బమ్స్ రూపొందిస్తుంటారామె. పిల్లలు పాటల రూపంలో చాలా విషయాలు నేర్చుకుంటారు. భాష, జంతువులు, ఆహార పదార్థాలు, వంటకాలు, వివిధ దేశాల సంస్కృతులు-సంప్రదాయాలు, ట్రాఫిక్ సిగ్నల్స్.. ఇవన్నీ వాళ్లకు సరళంగా అర్థం కావాలంటే అందుకు పాటే వారిధి. దీంతో వాళ్లు అటు సంగీతాన్ని ఎంజాయ్ చేస్తూనే ఇటు వివిధ విషయాల్ని ఒంటబట్టించుకుంటారు. అంటారు ఫల్గుణి. ఆల్బమ్స్‌తో పాటు పలు సంగీత ప్రాజెక్టులు, లైవ్ షోలలో భాగమవుతూ బిజీగా గడిపే ఆమె. 2009లో అప్పటి యూఎస్ అధ్యక్షుడు బరాక్ ఒబామా దంపతుల సమక్షంలో ఎఆర్ రెహమాన్‌తో కలిసి సంగీత ప్రదర్శన ఇచ్చారు. రెహమాన్‌ని తన స్ఫూర్తిగా భావించే ఆమె. ఆయనతోనే కలిసి లైవ్ పెర్ఫార్మెన్స్ ఇవ్వడం జీవితంలోనే మర్చిపోలేని అనుభూతి అంటూ ఓ సందర్భంలో చెప్పుకొచ్చారు.

**రెండుసార్లు దక్కిన 'గ్రామీ' !...** అంతర్జాతీయంగా సంగీత ప్రతిభకు పట్టం కట్టే ప్రతిష్టాత్మక గ్రామీ పురస్కారం గెలుచుకోవడం సంగీత కళాకారులకు ఓ స్వప్నం లాంటిది. తన అద్భుతమైన గాత్రం, ప్రతిభతో అలాంటి అరుదైన ఘనతను ఒకటి కాదు. రెండుసార్లు సాధించారు. ఫల్గుణి. 2018లో ఫాలూస్ బజార్ పేరుతో ఆమె రూపొందించిన ఆల్బమ్ గ్రామీలో మొదటిసారి పోటీపడింది. తన నాలుగేళ్ల కొడుకు నిషాద్ స్ఫూర్తితో భారతీయ సంప్రదాయాలు, ఇండియన్ నేటివిటీ రంగరించి.. 12 పాటలతో హిందీ, ఇంగ్లీష్, గుజరాతీ భాషల్లో విడుదల చేసిన ఈ ఆల్బమ్ 2019లో తొలి గ్రామీ పురస్కారం దక్కింది. ఇక గతేడాది. 'ఎ కలర్‌ఫుల్ వరల్డ్' పేరుతో ఆమె రూపొందించిన పిల్లల ఆల్బమ్‌కి గాను (ఉత్తమ పిల్లల మ్యూజిక్ ఆల్బమ్' విభాగంలో రెండో గ్రామీ గెలుచుకున్నారు ఫల్గుణి. ఇలా రెండుసార్లు గ్రామీ అందుకున్న తొలి భారతీయరాలిగా చరిత్రకెక్కారీ ముంబయి సింగర్. ❑

# చిట్కాలు పిల్లలకూ చెప్పండి..

టీనేజీ అమ్మాయిలు సౌందర్య పోషణ మీద ఎక్కువగా దృష్టి పెడతారు. చిన్నవాటినే భూతద్దంలో చూస్తుంటారు. ఒత్తిడికి గురవుతారు. ఇలాంటి సమయంలో తల్లి తన అనుభవాలు పంచుకోవడం ముఖ్యమంటున్నారు నిపుణులు. యుక్త వయసులో ఉన్నప్పుడు ఎలాంటి సమస్యలు ఎదురర్కొందీ, ఏ పరిష్కార మార్గాలను అనుసరించిందీ వివరిస్తే పిల్లలకు సాంత్వన కలుగుతుందంటున్నారు.

- ఈ వయసులో అమ్మాయిలు ఎక్కువగా మొటిమలు, మెడ వెనుక భాగం నల్లగా మారడం, అవాంఛిత రోమాలు, జుట్టురాలడం వంటి సమస్యలతో బాధ పడుతుంటారు. వాటిని చూసి భయపడుతుంటారు. ఏవేవో క్రీములను, నూనెలు ప్రయత్ని స్తూంటారు. సఫలమైతే పర్లేదు, విఫలమైతే తమలో ఏదో లోపం ఉందని భావిస్తుంటారు. అలాంటి సమయాల్లో తల్లి తనకూ ఇలానే జరిగిందని కొన్ని ఉదాహరణలు చెప్తే వారి మనసు కాస్త కుదుటపడుతుంది.



- వాటిలో కొన్ని వారసత్వంగా, కొన్ని హార్మోన్ల మార్పుల వల్ల వస్తాయని వివరించండి. కొద్ది రోజుల తర్వాత వాటంతట అవే పోతాయని తెలపండి.
- వయసులో ఉన్నప్పుడు మీరు పాటించిన చిట్కాలను వారికీ చెప్పండి. విశ్వాసం కలుగుతుంది.
- పక్కనున్న పిల్లలతో పోల్చుకుంటూ తాము అలా లేమని బాధ పడుతుంటారు. బరువు, ఎత్తు, శరీరాకృతి విషయాల్లో వారికి వారే బాడీ షేమింగ్ చేసుకోకుండా జాగ్రత్త పడండి.
- ఆరోగ్యమైన జీవనశైలిని పరిచయం చేయండి. నీళ్లు, ఆహారం, వ్యాయామం వంటి విషయాల్లో మంచి అలవాట్లు చేయండి. దీనివల్ల మీ బంధం కూడా బలపడుతుంది. సమస్య మరీ తీవ్రంగా ఉంటే నిపుణుల సాయం తీసుకోండి. ❑

**చెలిచిట్కా**



క్యాలీఫ్లవర్‌తో వంటకాలు చేసేటప్పుడు అందులో కాసిని పాలు కలిపితే వంట మరింత రుచిగా ఉంటుంది.

# వెన్న మురుకులు

**కావలసినవి :**

బియ్యప్పిండి- అరకేజీ, శనగపిండి- పావు కేజి, వెన్న -పావు కేజి ఉప్పు- 2 టీస్పూన్‌లు లేదా రుచికి తగినంత , జీలకర్రపొడి- టీస్పూన్, వేడినీరు- అరలీటరు, నూనె-అరకేజీ.

**తయారీ :**

- బియ్య పిండి, శనగపిండిని కలిపి జల్లించాలి.
- ఇందులో వెన్న వేసి సమంగా కలిసే వరకు వేళ్లతో మర్దన చేస్తూ కలపాలి.
- ఇప్పుడు ఉప్పు, జీలకర్ర పొడి, ఇందువ వేసి మరోసారి కలపాలి.
- ఇందులో వేడినీటిని పోసి ముద్దగా కలుపుకోవాలి.
- మురుకుల గొట్టంలో వేసి ఒకసారి వత్తుకుని చూసుకోవాలి.
- తీగసరిగ్గా పడకుండా మధ్యలో విరిగిపోతుంటే పిండి మీద కొద్దిగా నీటిని చిలకరించి కలుపుకోవాలి.
- బాణలిలో నూనె వేడి చేసి పిండిని మురుకుల గొట్టంలో వేసుకుని నూనెలోకి వత్తుకోవాలి.
- దోరగా కాలిన తరవాత చిల్లు గరిటెతో తీసుకోవాలి. పిండినంతటినీ ఇలాగే చేసుకోవాలి.
- ఈ మురుకులు రెండు వారాల వరకు తాజాగా ఉంటాయి. ❑



# బ్యాగు మన్నికలో జాగ్రత్తలు

బ్యాగు బాగుండటం అంటే. అందంగానో, ఫ్యాషన్‌గానో ఉండటం కాదు అది మన్నికగా, సౌకర్యంగా ఉండాలి. అందుకోసమే ఈ జాగ్రత్తలు.

- హ్యాండ్‌బ్యాగుల్లో కనిపించిన వస్తువులన్నీ పెట్టి నింపేస్తుంటాం. అవసరమైనప్పుడు చిల్లరో, ఐడి కార్డో చేతికి చిక్కాలంటే బోలెడు కష్టపడాలి. అలాకాకుండా ఉండాలంటే వస్తువులకు ఆర్గనైజర్లు ఉన్నట్లే దీనికి కావాలి. ఇందుకోసం జిప్‌లాక్ కవర్లూ, ట్రాన్స్‌పరెంట్ బ్యాగులూ, చిన్న చిన్న పర్సులు వంటి వాటిని వాడుకో వచ్చు.
- బ్యాగుల్ని ఎన్నిరోజుకోసారి శుభ్రం చేస్తారు. గుర్తొచినప్పుడు మాత్రం అని సమాధానం చెప్పకండి. కచ్చితంగా వారానికోసారి సామాన్లన్నింటినీ బయటకు తీసి గాలికి ఆరనివ్వండి. ఒకవేళ మేకప్ సామగ్రి, ఇతరత్రా వస్తువుల తాలూకు మరకలేవైనా పడితే మాత్రం అరకప్పు నీళ్లల్లో చెంచా చొప్పున వంటసోడా, వెనిగర్‌లు తీసుకుని అందులో ముంచిన దూదితో శుభ్రం చేయండి. అప్పుడు క్రిములు చేరవు. దుర్వాసనా రాదు.
- ఒకటికి మించి బ్యాగులున్నప్పుడు కొందరికి వాటిని రోజూ వాడే అవసరం ఉండకపోవచ్చు. ఇలాంటప్పుడు వాటిని అలానే వదిలేయొద్దు. న్యూస్‌పేపర్‌ని ఉండలుగా చుట్టి..అందులో నింపి భద్రపరచండి. అలాకాకుండా ఎక్కువ రోజులు వాడం అన్నప్పుడు ఇలా పెట్టిన బ్యాగుని ఓ కవర్‌లో పెట్టి దాయండి. ❑



# పెదాలు మెరవాలంటే..

చర్మం తేమను కోల్పవడం వల్ల ఆ ప్రభావం పెదాలపై కూడా పడుతుంది. తద్వారా పెదాలు పొడి బారిపోయి నిర్జీవమైపోతాయి. అలాంటప్పుడు ఈ న్యాచురల్ లిప్ స్క్రబ్స్‌ని ఉపయోగిస్తే పెదాలు తిరిగి మెరుపు సంతరించుకుంటాయి.



- అర టీస్పూన్ చొప్పున దాల్చిన చెక్క పొడి,తేనె, ఆలివ్ నూనె తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని పెదాలపై రాసి మునివేళ్లతో మృదువుగా మర్దన చేయాలి. కాసేపటి తర్వాత గోరువెచ్చటి నీళ్లతో కడిగేసుకొని లిప్ బామ్ రాసుకుంటే సరిపోతుంది.
- రెండు టేబుల్‌స్పూన్ల చొప్పున కమలాఫలం తొక్కల పొడి, బ్రౌన్ షుగర్ తీసుకొని అందులో కొన్ని చుక్కల బాదం నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో 30 సెకన్లపాటు పెదాలపై మర్దన చేసుకొని కడిగేసుకుంటే మంచి ఫలితం ఉంటుంది. ఇలా వారానికి రెండుసార్లు చేస్తే సరిపోతుంది.
- తేనె, బ్రౌన్ షుగర్, వీటిని టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకోవాలి. ఇందులో కొన్ని చుక్కల లావెండర్ నూనె కలిపి పెదాలపై రాసుకోవాలి. రెండు నిమిషాల పాటు నెమ్మదిగా మర్దన చేసి ఆపై కడిగేసుకుంటే పెదాలు మృదువుగా మారతాయి.
- జరకగా ఉన్న కాఫీ పొడి, తేనె.. ఈ రెండింటినీ టేబుల్‌స్పూన్ చొప్పున తీసుకొని బాగా కలుపుకోవాలి. ఈ మిశ్రమంతో పెదాలపై నెమ్మదిగా మర్దన చేసుకొని రెండు నిమిషాల తర్వాత కడిగేసుకుంటే పొడి బారిన పెదాలు మెరుపును సంతరించుకుంటా. కొన్ని గులాబీ రేకల్లో కొన్ని పచ్చిపాలు పోస్తూ పేస్ట్‌లా చేసుకోవాలి. పెదాలపై కాసేపు మృదువుగా రుద్దుకొని కడిగేసుకుంటే ఇటు పెదాలు తేమను తిరిగి పొందడంతోపాటు అటు మంచి రంగులోకి వస్తాయి. ❑




# వివేకవంతుల విద్యుక్త ధర్మం



రామాయణ, భారత, భాగవతాది గ్రంథాలు చదువుతున్నప్పుడు ఆ గ్రంథ్రాలను రచించిన మహర్షులు కొండల్లో, గుట్టల్లో, గుహల్లో వేల ఏండ్లు తపస్సు చేసి, గడ్డాలు, మీసాలు పెంచి రచించిన వారిని, వారు సర్వజ్ఞులని, మనం వారు చెప్పిన దాన్నంతా గుడ్డిగా నమ్మాలని అనుకోరాదు. భగవంతుడు మనకు ప్రసాదించిన వివేకాన్ని వినియోగించాలి వారికంటే మనం అల్పజ్ఞులమని ఆత్మ న్యూనతా భావానికి లోనుకారాదు. అత్యంత జాగ్రత్తగా ప్రతి వాక్యాన్నీ పరిశీలించి, చాలా మంది, మేము మంచిని గ్రహించి చెడుని విస్మరిస్తాం అని అంటుంటారు. అది కేవలం వారి స్వార్థాన్ని వారు చూసుకోవటమే అవుతుంది. వివేకవంతులు, విద్యా వంతులు అంతటితో తృప్తి పడరాదు. ఎంతో కృషి చేసి వారు గ్రహించిన మంచిని మంచిగా, చెడును చెడుగా, సత్యాన్ని సత్యంగా, అసత్యాన్ని అసత్యంగా స్పష్టంగా తమ స్వజనులకు, బంధు మిత్రులకు ఎత్తి చూపివారిలో ఆలోచనలను రగుల్కొల్పి వివేకజ్యోతిని వెలిగించాలి. అలా చేయటం ప్రతి విద్యావంతుని, వివేక వంతుని విధ్యుక్త ధర్మం అలా చేస్తేనే సంఘంలోని మూఢనమ్మకాలు, మూర్ఖ ఆచారాలు రూపుమాసిపోయేది మామట్టుకు మేం మంచిని గ్రహించి మా జీవితాలను బాగుచేసుకొంటాం, ఇతరులు ఏమైతే మాకేమి? ఇతరుల తలనొప్పి తమకు ఎందుకు? అని మహర్షి దయానందసరస్వతి, వివేకానంద స్వామి లాంటి మహనీయులు అనుకొని ఉండింటే ఈ సమాజం ఎంత హీనస్థితిలో ఉండేదో ఊహించలేము. ఈ మహనీయులు నిస్వార్థత, ప్రేమ, జ్ఞానం, పరోపకార గుణాలు కల్గి ఉండటంలో ఏ పురాతన మహర్షికన్నా తక్కువవారు కారు. వారు అన్ని ముఖ్య గ్రంథాలను విశ్లేషించి అందలి మంచి చెడులను నిర్భయంగా నిర్మొహమాటంగా చాటిచెప్పి అజ్ఞానంలో కొట్టుమిట్టాడుతున్న జాతిని జాగృత పరిచారు. మనకర్తవ్యమూ అదే. ఆ సత్కార్యాన్ని సక్రమంగా నెరవేర్చుటకు భగవంతుడు మనకు ధైర్యాన్ని జ్ఞానాన్ని పుష్కలంగా ఇచ్చుగాక, ఆయన ఆశీస్సులు సదా మనపై ఉండుగాక.

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం



## సిక్స్‌ప్యాక్‌లో అర్జున్ టెండూల్కర్, నెట్టింట వైరల్

**ముంబయి:** సెలబ్రిటీ పిల్లలంటే అందరికీ ఆసక్తే. వాళ్లకు సంబంధించిన చిన్న విషయం కూడా సోషల్ మీడియాలో హాట్ టాపిక్. ఈ క్రమంలో ఇటీవల ఐపిఎల్‌లోకి అరంగేట్రం చేసిన టీమిండియా క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ కుమారుడు అర్జున్ టెండూల్కర్ నెట్టింట వైరల్‌గా మారాడు. ముంబయి ఇండియన్స్ తరఫున ఆడాడు. ఈ 23 యేళ్ల పేసర్ దేవధర్ ట్రోఫీలో సౌత్ జోన్ జట్టు తరఫున ఆడుతున్నాడు. తన ఆటను మెరుగుపరుచుకుంటూనే అర్జున్ ఫిట్‌నెస్‌పైనా దృష్టిపెట్టాడు. దీనికోసం జిమ్‌లో కసరత్తులు చేస్తున్నాడు. ప్రస్తుతం అర్జున్ చొక్కా లేకుండా సిక్స్ ప్యాక్ ఫొటోను మిర్రర్ సెల్ఫీగా ఇన్‌స్టాలో పంచుకున్నాడు. దీంతో ప్రస్తుతం ఇది సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. భారత స్టార్ క్రికెటర్లు విరాట్ కోహ్లి, కెఎల్ రాహుల్, శుభ్‌మన్‌గిల్ కూడా సిక్స్‌ప్యాక్ సంబంధించిన ఫొటోలు గతంలో పంచుకున్నారు. ఇప్పుడు అర్జున్ కూడా వారి అడుగుజాడల్లో సిక్స్‌ప్యాక్‌తో అనుసరిస్తున్నాడని అభిమానులు కామెంట్లు పెడుతున్నారు.

## జొకోవిచ్ తండ్రి సంచలన వ్యాఖ్యలు

### ఆందోళనలో అభిమానులు



**న్యూఢిల్లీ:** సెర్బియా స్టార్ నొవాక్ జకోవిచ్ ఈ యేడాది సూపర్ ఫామ్‌లో ఉన్నాడు. ఈ యేడాది జనవరిలో జరిగిన ఆస్ట్రేలియన్ ఓపెన్ నెగ్గిన జకోవిచ్ 23వ గ్రాండ్‌స్లామ్ టైటిల్‌తో మెరిశాడు. అయితే ఇటీవలే వింబుల్డన్ ఫైనల్లో అల్కారాజ్ చేతిలో అనూహ్యంగా ఓడినప్పటికీ మరిన్ని గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ కొట్టే సత్తా జొకోవిచ్‌కు ఇంకా ఉంది. ఇప్పటికే 23 టైటిల్స్‌తో పురుషుల టెన్నిస్‌లో అత్యధిక గ్రాండ్‌స్లామ్ టైటిల్స్ నెగ్గిన ఆటగాడిగా జకోవిచ్ చరిత్రకెక్కాడు. ఆగస్టులో యూఎస్ ఓపెన్ జరగనున్న నేపథ్యంలో జకోవిచ్ దానికి సంబంధించిన ప్రిపరేషన్‌ను ఇప్పటికే మొదలు పెట్టాడు. తాజాగా జకోవిచ్ తండ్రి స్ర్డజన్ జకోవిచ్ అతని కొడుకు రిటైర్మెంట్‌పై సంచలన వ్యాఖ్యలు చేశాడు. వచ్చే యేడాది జకోవిచ్ టెన్నిస్‌కు గుడ్‌బై చెప్పే అవకాశముందని తెలిపాడు. టెన్నిస్ ఆట అనేది శారీరకంగా, మానసికంగా ఎంతో సవాల్‌తో కూడినది. అందుకోసం చాలా కష్టపడాల్సి ఉంటుంది. దాంతో, జీవితంలో ఇతర పనులు చేసేందుకు అతడికి సమయం ఉండడం లేదు. టెన్నిస్ అనేది జకోవిచ్ జీవితంలో ఓ భాగం. అంతేకానీ అదే జీవితం కాదు అని పేర్కొన్నాడు. జకోవిచ్ ఆటకు గుడ్‌బై చెప్పనున్నాడనే వార్తతో అతడి అభిమానుల్లో ఒకింత ఆందోళన మొదలైంది.

## కోహ్లి డాన్స్ మూమెంట్స్

### షాక్ తిన్న హార్దిక్ పాండ్యా

**ముంబయి:** టీమిండియా స్టార్ విరాట్ కోహ్లి ఇటీవలే 500వ అంతర్జాతీయ మ్యాచ్ ఆడిన సంగతి తెలిసిందే. విండీస్‌తో జరిగిన రెండో టెస్టు ద్వారా 500వ మ్యాచ్ మైలురాయిని అందుకున్న కోహ్లి సెంచరీతో మెరిసి మ్యాచ్‌ను మధురానుభూతిగా మలుచుకున్నాడు. దిగ్గజ ఆటగాడు సచిన్ టెండూల్కర్ కంటే తక్కువ ఇన్నింగ్స్‌ల్లోనే 76వ శతకం సాధించి మరో రికార్డు నెలకొల్పాడు. రెండో టెస్టు తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ 5 వికెట్లతో చెలరేగాడు. దాంతో, టిమిండియా టెస్టు సిరీస్‌ను 1,0తో చేజిక్కించుకుంది. అలా టెస్టు సిరీస్ ముగియగానే వన్డే సిరీస్‌కు టీమిండియా సన్నాహకాలు మొదలుపెట్టింది. గురువారం తొలి వన్డే ప్రారంభానికి ముందు నెట్ ప్రాక్టీస్‌లో కోహ్లి చేసిన పనికి నవ్వులు పూయించింది. విషయంలోకి వెళితే ఆల్‌రౌండర్ హార్దిక్ పాండ్యా బౌలింగ్‌లో సాధన చేసిన కోహ్లి ఒక బంతికి చక్కటి షాట్ ఆడి తనదైన శైలిలో సంబురాలు చేసుకున్నాడు. మంచి బంతి వేస్తే ఇలా కొట్టాడేంటి? అన్నట్లు పాండ్యా చూస్తుంటే కోహ్లి మాత్రం ఈ బంతి బౌండ్రీ దాటడం పక్కా అన్నట్లు డ్యాన్స్ చేశాడు. సాధారణంగా ఫీల్డ్ అంపైర్లు ఫోర్ సిగ్నల్ ఇస్తున్నట్లు తనదైన డ్యాన్సింగ్ స్టైల్లో చేతులు ఊపుతూ విచిత్ర హావభావాలు పలికించాడు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఆట



## తొలి వన్డేలో సంజూ శాంసన్‌కు దక్కని చోటు



**బ్రిడ్జ్‌టౌన్:** టీమిండియా సీనియర్ వికెట్‌కీపర్ సంజూ శాంసన్‌కు మరో సారి అన్యాయమే జరిగింది. వెస్టిండీస్‌తో జరుగుతున్న తొలి వన్డేలో ఈ కేరళ ఆటగాడికి చోటు దక్కలేదు. లెఫ్ట్ రైట్ కాంబినేషన్ కోసం టీమిండియా మేనేజ్‌మెంట్ ఇషాన్ కిషన్‌కే అవకాశం ఇచ్చింది. దాంతో చాలా రోజుల తర్వాత టీమిం డియా పిలుపును అందు కున్న సంజూశాంసన్‌కు మరోసారి మొండిచెయ్యే ఎదురైంది.

మ్యాచ్ ప్రారంభమయ్యే వరకు టీమిండియా వికెట్ కీపర్‌గా తొలి ఆప్షన్ సంజూశాంసన్‌కే దక్కుతుందని, అంతా భావించారు. టాపార్డర్ బ్యాటర్ అయిన ఇషాన్ కిషన్ మిడిలార్డర్‌లో రాణించలేడని, సంజూ ఆడటం ఖాయమని అంతా అనుకున్నారు. కానీ టిమిండియా మేనేజ్‌మెంట్ మాత్రం టాప్ 5 బ్యాటర్లలో లెఫ్టాండర్ లోటు ఉంటుందని ఇషాన్ కిషన్‌కు అవకాశం కల్పించింది. అలాగే టి20 నెంబర్ వన్ బ్యాటర్ అయిన సూర్య కుమార్ యాదవ్ కోసం సంజూ శాంసన్‌పై వేటు వేసింది. ఈ నిర్ణయంపై భారత అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లెఫ్ట్‌రైట్ కాంబినేషన్ కావాలనుకున్నప్పుడు సూర్యకుమార్ యాదవ్‌ను పక్కనపెట్టి సంజూను ఆడించాల్సిందని అభిప్రాయపడుతున్నారు. ముంబై క్రికెటర్ల లాబియింగ్‌తో సంజూ శాంసన్‌కు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆరోపిస్తున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ ముంబై ఇండియన్స్ ఆటగాళ్ల కోసం శాంసన్ కెరీర్‌ను నాశనం చేస్తున్నాడని మండిపడుతున్నారు. ఇంత మాత్రానికి అతన్ని జట్టులోకి ఎందుకు తీసుకున్నారని ప్రశ్నిస్తున్నారు. గతంలోనూ అతన్నిజట్టులోకి తీసుకుఇన ఇలానే బెంచ్‌పై కూర్చోబెట్టారని, ఏదో ఒక మ్యాచ్‌లో ఆడించి పక్కన పెట్టారని గుర్తు చేస్తున్నారు. ఈసారి కూడా అదే సీన్ రిపీట్ అవుతుందని మండిపడుతున్నారు. నెంబర్ 4లో సీనియర్ బ్యాటర్‌గా సంజుశాంసన్ సరిపోయేవాడని, వరల్డ్ కప్‌కు కూడా పకొస్తాడని సూచిస్తున్నారు. ఈ మ్యాచ్‌తో ముకేష్‌కుమార్ వన్డేల్లోకి అరంగేట్రం చేయగా ఉమ్రాన్ మాలిక్ రీఎంట్రీ ఇచ్చాడు. మూడో పేసర్‌గా శార్దూల్ ఠాకూర్ బరిలోకి దిగాడు. స్పెషలిస్ట్ స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ జట్టులోకి రాగా యుజ్వేంద్రచాహల్ బెంచ్‌కే పరిమితమయ్యాడు.



## ఒడిఐ డబ్ల్యుసి 2023 : వారిద్దరిపైనే

## భారత్ ఆధారపడదు

### -శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్

**న్యూఢిల్లీ:** స్వదేశం వేదికగా జరగనున్న వన్డే ప్రపంచకప్‌లో భారత్ ఫేవరేట్ అనడంలో ఎలాంటి సందేహం లేదు. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లికిదే చివరి వన్డే ప్రపంచకప్ అనే ప్రచారం సాగుతున్న నేపథ్యంలో వారి నుంచి అత్యుత్తమ ఆటతీరు రావడం ఖాయమనే అభిప్రాయం అభిమానుల్లో ఉంది. వీరిద్దరే కీలకమవుతారని అంతా భావిస్తున్న తరుణంలో శ్రీలంక మాజీ పేసర్ చమిందా వాస్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. వన్డే వరల్డ్ కప్‌లో ఫేవరేట్ జట్లలో టీమిండియా ముందుంటుంది. కేవలం విరాట్ కోహ్లి, రోహిత్ శర్మ ఉన్నారని అలా చెప్పడం లేదు. వారు కీలక ఆటగాళ్లని తెలుసు. అయితే భారత్ మాత్రం వీరిద్దరిపైనే ఆధారపడి ఉండదని భావిస్తున్నా. ఆ జట్టులో కీలకమైన ఆటగాళ్ల జాబితా పెద్దదే. అందులో హార్దిక్ పాండ్య, సూర్యకుమార్, యశస్వి జైస్వాల్, గిల్ వంటి స్టార్లు ఉన్నారు. ప్రతి ఒక్కరూ మ్యాచ్ విజేతలే. బ్యాటింగ్ విషయానికొస్తే రోహిత్, విరాట్ మీదనే ఆధారపడదు. వీరిద్దరూ రాణిస్తే మాత్రం భారత్ సునాయాసంగా విజయం సాధిస్తుంది. విఫలమైనప్పటికీ యువకులు ఆదుకోగలరు. ఇక గాయం నుంచి కోలుకుని బుమ్రా వరల్డ్ కప్‌లో ఆడటం అంత సులవేం కాదు. అయితే బుమ్రా ప్రపంచంలోనే అత్యుత్తమ పేస్ బౌలర్. నిలకడగా రాణించగల ఆటగాడు. అతడు లేకుండానే భారత్ ఏడాదిపాటు ఆడేసింది. ఈసారి మాత్రం బుమ్రాను బరిలోకి దింపాలని యోచిస్తోంది. గాయం నుంచి కోలుకున్న బుమ్రా ఫిట్‌నెస్ సాధించడానికి ట్రైన్, టీమ్ ఫిజియో విపరీతంగా కష్టపడాలి. అతడు పూర్తిస్థాయిలో ఫిట్‌నెస్ సాధిస్తే వన్డే ప్రపంచకప్‌లో భారత్‌కు భారీగా ప్రయోజనం కలుగుతుంది అని చమిందా వ్యాఖ్యానించాడు.




## మెరిసిన ఇషాన్ కిషన్

### తొలి వన్డేలో టీమిండియాదే విజయం

**బ్రిడ్జిటౌన్:** బ్రిడ్జిటౌన్‌లో వెస్టిండీస్‌తో జరిగిన తొలి వన్డేలో టీమిండియానే విజయం సాధించింది. తొలుత వెస్టిండీస్‌ను 23 ఓవర్లలో 114 పరుగులకే కుప్పకూల్చిన టీమిండియా ఆ తర్వాత 22.5 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి లక్ష్యాన్ని ఛేధించింది. కెన్సింగ్ టన్ ఓవల్ మైదానంలో టీమిండియా ఓపెనర్ ఇషాన్ కిషన్ అర్ధసెంచరీతో మెరిశాడు. కిషన్ 46 బంతుల్లో 7 ఫోర్లు, 1 సిక్స్‌తో 52 పరుగులు చేశాడు. మరో ఓపెనర్ శుభ్‌మన్‌గిల్ విఫలమయ్యాడు. సూర్యకుమార్ యాదవ్ 19 పరుగులుచేశాడు. హార్దిక్‌పాండ్యా 5 పరుగులు చేసి రనౌట్ కాగా, శార్దూల్ ఠాకూర్ ఒక్క పరుగుకే అవుటయ్యారు. రవీంద్రజడేజా , కెప్టెన్ రోహిత్ శర్మ లాంఛనాన్ని పూర్తి చేశారు. రోహిత్ శర్మ రొటీన్‌కు బిన్నంగా ఆరోస్థానంలో బ్యాటింగ్‌కు దిగాడు. రోహిత్ ఇన్నింగ్స్ షాట్‌గా ఫోర్ కొట్టడంతో మ్యాచ్‌పూర్తయింది. విండీస్ బౌలర్లలో గుడాకేశ్ మోతీ 2 వికెట్లు, జేడేన్ సీల్స్1, యానిక్ కరియా 1 వికెట్ తీశారు. ఈ విజయంతో టీమిండియా మూడు వన్డేల సిరీస్‌లో 1,0తో ముందంజ వేసింది. ఇరుజట్ల మధ్య రెండో వన్డే జులై 29నబ్రిడ్జ్‌టౌన్‌లోనే జరగనుంది.

## స్విగ్గీ షేర్లు బైబ్యాక్

**ముంబై, జులై 27:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ చొప్పించడం ద్వారా ఫుడ్ డెలివరీ బిజినెస్‌ను మరింత వృద్ధిలోకి తీసుకురావాలని స్విగ్గీ ప్లాన్ చేస్తోంది. ఇప్పటికే నిధుల కొరతతో ఇండియన్ స్టార్టప్స్ ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రస్తుత సమయంలో స్విగ్గీ తీసుకుంటున్న నిర్ణయం ఆసక్తిగా మారింది. తన అభివృద్ధి ప్రణాళికల్లో భాగంగా షేర్లు బైబ్యాక్ చేయాలని స్విగ్గీ భావిస్తోంది. ఉద్యోగులకు స్టాక్ ఆప్షన్ ప్లాన్ (ఇఎస్‌ఒపి) కింది జారీచేసిన షేర్లను తిరిగి కొనుగోలు చేయాలని చూస్తోంది. వీటి విలువ 50 మిలియన్ డాలర్లు ఉంటుందని తెలుస్తోంది. కంపెనీ ఇలా చేయడం ఇది ఐదోసారి కావడం విశేషం. కంపెనీ లిక్విడేషన్ ప్రాక్టీస్‌లో భాగంగా స్విగ్గీ ఇప్పటి వరకు 4 సార్లు ఇఎస్‌ఒపిలను బై చేసింది. 2018లో స్విగ్గీ తన ఉద్యోగుల నుంచి 4 మిలియన్



డాలర్ల విలువైన షేర్లను కొనుగోలు చేసింది. 2020లో 9 మిలియన్ డాలర్లు, 2022లో 23 మిలియన్ డాలర్లను ఇఎస్‌ఒపిల తిరిగి కొనుగోలు కోసం ఖర్చుచేసింది. ఇక ఎఐ ప్రణాళిక విషయానికి వస్తే న్యూరల్ సెర్చ్ ద్వారా వినియోగదారులకు మరింత చేరువకావడానికి స్విగ్గీ ప్రయత్నాలు ప్రారంభించింది. ఓపెన్ ఎండెడ్ ప్రశ్నలతో నిర్దిష్ట అవసరాలకు అనుగుణంగా ప్లాట్‌ఫామ్‌లో సిఫార్సులు చేసేలా మార్పులు చేయనుంది. తద్వారా యూజర్స్ వెతుకుతున్న ఐటమ్స్ పొందడం సులభతరం చేయడమే తమ లక్ష్యమని కంపెనీ సిటిఒ తెలిపారు.

## బియ్యం ఎగుమతుల్లో భారత్ నంబర్ వన్

**న్యూఢిల్లీ, జులై 27:** నాన్ బాస్మతీ బియ్యం ఎగుమతులను నిషేధిస్తూ భారత్ తీసుకున్న నిర్ణయం ప్రపంచ వ్యాప్తంగా కలకలానికి దారి తీసింది. అంతర్జాతీయంగా ఆహార ధరలు పెరుగుతాయన్న ఆందోళన వ్యక్తమవుతోంది. నిషేధం గురించి తెలిసిన వెంటనే విదేశాల్లో అనేక మంది బియ్యం బస్తాలను భారీ స్థాయిలో కొనుగోలు చేసి నిల్వ చేసుకుంటున్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతూ కలకలం రేపుతున్నాయి. అమెరికా ప్రభుత్వ లెక్కల ప్రకారం భారత్ ప్రపంచంలోనే అతిపెద్ద బియ్యం ఎగుమతిదారు ఇందులో సగానికిపైగా నాన్



బాస్మతీ బియ్యమే. ఇక 2022లో భారత్ 22.5 మిలియన్ టన్నుల బియ్యాన్ని ఎగుమతిచేసింది. భారత్ తర్వాతి స్థానాల్లో వరుసగా థాయ్‌లాండ్, వియత్నాం, పాకిస్థాన్, అమెరికాలున్నాయి. గతేడాది థాయ్‌లాండ్ 8.5 మిలియన్ టన్నులు బియ్యం ఎగుమతి చేయగా, వియత్నాం 7.5 మిలియన్ టన్నులు, పాకిస్థాన్ 3.6 మిలియన్ టన్నులు, అమెరికా 2.1 మిలియన్ టన్నుల మేర బియ్యాన్ని ఎగుమతిచేశాయి. మిలిగిన దేశాలన్నీ కలిపి మరో 11.5 టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేశాయి. గతేడాది భారత్ ఎగుమతుల్లో నాన్ బాస్మతీ తెల్ల బియ్యం వాటా 45శాతం. బంగ్లాదేశ్, నేపాల్‌తో పాటూ ఆఫ్రికా దేశాలు భారత్ నుంచి అత్యధికంగా బాస్మతీయేతర బియ్యాన్ని దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి దిగుమతి చేసుకుంటున్నాయి. మరోవైపు మధ్యప్రాచ్యం, మధ్య ఆసియా దేశాలు మాత్రం భారత్ నుంచి బాస్మతీ బియ్యాన్ని అధికమొత్తంలో దిగుమతి చేసుకున్నాయి. దేశంలో రైరుతి తీరుతెన్నులతో ఆధారణ పరిస్థితులు నెలకొన్నాయని భారత్ పేర్కొంది. నైరుతి రాకలో ఆలస్యం కారణంగా దిగుబడులు తగ్గవచ్చన్న అంచనాలతో తొలుత ధరలకు రెక్కలొచ్చాయి. ఆ తర్వాత కురుస్తున్న భారీ వర్షాలతో అనేక రాష్ట్రాల్లో వరి పంటకు నష్టం వాటిల్లుతోంది.

## వరుసగా 11వ యేడాది పార్లేకు అరుదైన ఘనత



**న్యూఢిల్లీ, జులై 27:** దేశీయ ఎఫ్ఎంసిజి రంగంలో బిస్కెట్ల తయారీ సంస్థ పార్లే ఇండియా 'అత్యంత ఎక్కువ ఇష్టపడే' ఇన్‌హోమ్ బ్రాండ్‌గా నిలిచిందని ఓ నివేదిక వెల్లడించింది. వరుసగా 11వ యేడాది పార్లే ఈ ఘనతను సాధించడం విశేషం. 2023 యేడాదికి సంబంధించిన నివేదిక ప్రకారం బ్రిటానియా, అమూల్, క్లినిక్ ప్లస్, టాటాకన్స్యూమర్ ప్రొడక్ట్స్ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి. అలాగే నందిని, కోల్‌గేట్, సర్ఫ్ఎక్సెల్, ఆవిన్, సన్‌ఫీస్ట్ బ్రాండ్లు దేశవ్యాప్తంగా ఎక్కువమంది ఎంచుకున్న బ్రాండ్ల జాబితాలో ఉన్నాయి. వినియోగదారులు చేసిన వాస్తవ కొనుగోలు, కేలండర్ యేడాదిలో కొనుగోళ్లు చేసిన ఫ్రీక్వెన్సీని బట్టి జాబితాను రూపొందించారు. గత 5 సంవత్సరాలలో ఈ జాబితాలో చేరిన బ్రాండ్‌ల సంఖ్య 16 నుంచి 28కి పెరిగింది. ఫుడ్ అండ్ బేవరేజెస్ విభాగంలో ఎక్కువ బ్రాండ్లు ఉండగా, డైరీ బ్రాండ్‌లు తక్కువగా ఉన్నాయని నివేదిక పేర్కొంది.

## నెట్‌వెబ్ టెక్నాలజీ ఐపిఒ భేష్

**ముంబై, జులై 27:** నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఇండియా ఐపిఒ గురువారం స్టాక్ మార్కెట్‌లో లిస్టింగ్ సమయంలో దూసుకెళ్లింది. కంపెనీ షేర్లు తొలిరోజే ఇన్వెస్టర్లను ధనవంతులను చేశాయి. బిఎస్ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్లు రూ.942.50 వద్ద లిస్ట్ చేయబడ్డాయి. ఎన్ఎస్ఇలో నెట్‌వెబ్ టెక్నాలజీస్ షేర్ రూ.947 ధర వద్ద లిస్ట్ అయ్యాయి. కంపెనీ షేర్లు ఇష్యూ ధర కంటే 88.50శాతం ప్రీమియంతో లిస్ట్‌అయ్యాయి. ఐపిఒలో డబ్బు పెట్టుబడి పెట్టిన ఇన్వెస్టర్లు ఒక్కో షేరుకు రూ.442.50 లాభాన్ని పొందారు. విజయవంతంగా లిస్ట్ అయిన ఐపిఒను పరిశీలిస్తే, నెట్‌వెబ్ టెక్నాలజీస్ ఐపిఒ 90.55 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 19.48రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్‌కోటా 220.69 రెట్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ఐపిఒలో నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కోటా 83.,21 రెట్లు సబ్‌స్క్రైబ్ కాగా, ఉద్యోగుల కోటా 55.92 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. ఐపిఒ ప్రారంభం నాటి నుంచే గ్రే మార్కెట్లో కంపెనీ షేర్లకు బలమైన స్పందన లభించింది. లిస్టింగ్ ముందురోజు గ్రే మార్కెట్‌లో కంపెనీ షేర్లు రూ.400 ప్రీమియంతో ట్రేడవుతున్నాయి. కంపెనీ ఐపిఒ జులై 17న సబ్‌స్క్రిప్షన్ కోసం తెరవబడింది. జులై 19న ఐపిఒ ముగిసింది.



## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జులై 27:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం నష్టాల్లో ముగిసాయి. ఉదయం అంతర్జాతీయ మార్కెట్ల ప్రభావంతో లాభాల్లో ప్రారంభమైన సూచీలు ఆ తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. గురువారంతో ముగియనున్న జులై సిరీస్ ఫ్యూచర్ అండ్ ఆప్షన్ కాంట్రాక్టుల గడువు ముగింపు ఇందుకు కారణం. అనుకున్నట్లుగానే అమెరికా ఫెడరల్ రిజర్వ్ 25 బేసిస్ పాయింట్లు వడ్డీరేట్లు పెంచడంతో అంతర్జా తీయ మార్కెట్లు సానుకూలంగా ట్రేడింగ్‌ను ఆరంభించాయి. దేశీయ సూచీలు అందుకు అనుగుణంగా లాభాలతో ట్రేడింగ్‌ను ప్రారంభించాయి. చివరికి సెన్సెక్స్ 440.38 పాయింట్లు క్షీణించి 66,266.82 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 118.40 పాయింట్లు క్షీణించి 19,659.90 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయివిలువ రూ.81.93గా ఉంది. మహీంద్రాఅండ్ మహీంద్రా, టెక్ మహీంద్రా, నెస్లే ఇండియా, బజాజ్ ఫైనాన్స్, ఐటిసి వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. సన్‌ఫార్మా, టాటా మోటార్స్, భారతీ ఎయిర్ టెల్, ఎల్అండ్‌టి, టిసిఎస్ వంటి షేర్లులాభాల్లో ముగిసాయి.



## అమెరికా ఫెడ్ వడ్డీరేట్ల పెంపు

**వాషింగ్టన్, జులై 27:** అమెరికా ఫెడరల్ రిజర్వ్ వడ్డీరేట్లను మరో 25 బేసిస్ పాయింట్ల మేర పెంచింది. దీంతో ప్రస్తుతం 5.25 శాతంగా ఉన్న ఫెడరల్ ఫండ్స్ రేటు 5.50 శాతానికి చేరింది. 2001 నుంచి అంటే గత 22 యేళ్లలో వడ్డీరేటు ఈ స్థాయికి పెరగడం ఇదే తొలిసారి. పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చేందుకు 2022 నుంచి అమెరికా ఫెడ్ చర్యలను చేపట్టింది. ఇందులో భాగంగా 2022 మార్చి నుంచి ఇప్పటి వరకు రేట్లను 11వ సారి పెంచింది. ఇక ఈ యేడాది వడ్డీరేట్లను మరోసారి కూడా పెంచాల్సి రావొచ్చని ఫెడ్ రిజర్వ్ అధికారులు అంచనా వేస్తున్నారు. కన్ని నెలలుగా ద్రవ్యోల్బణం క్రమంగా తగ్గుతుండడం అమెరికా వ్యాపార వర్గాలను, వినియోగదారులను ప్రోత్సహించేలా ఉంది. మరోవైపు ఫెడ్



రిజర్వ్ మాత్రం మరో అంచనాతో ఉంది. ద్రవ్యోల్బణం పెరుగుదల కొనసాగుతోందని, అందుకే మరోసారి వడ్డీరేట్ల పెంపు తప్పదని ఫెడ్ అధికారులు చెబుతున్నారు.

## వాణిజ్యం

## రిలయన్స్ రిటైల్‌లో ఖతార్ పెట్టుబడులు!

**ముంబై, జులై 27:** ముఖేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ రిటైల్ వెంచర్స్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ఖతార్‌కు చెందిన సావరిన్ వెల్త్ ఫండ్ ముందుకొచ్చింది. కంపెనీలో చిన్న వాటాను కొనుగోలు చేసేందుకు ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ ఇప్పటికే చర్చలు జరుపుతోన్నట్లు తెలిసింది. ఇదే క్రమంలో జూన్‌తో ముగిసిన త్రైమాసికంలో రిలయన్స్ రిటైల్ ఆదాయం 20శాతం పెరిగి రూ.69,948 కోట్లకు చేరుకున్న విషయం విదితమే. దేశవ్యాప్తంగా 555 స్టోర్లు ప్రారంభించి ఇది రిలయన్స్ సామ్రాజ్యాన్ని పనితీరుతో కాపాడింది. ఈ నేపథ్యంలో రిలయన్స్ రిటైల్‌లో





ముఖేష్ అంబానీ షేర్ల విక్రయం పెట్టుబడులను ఆకర్షిస్తుందా అనేది ప్రధాన ప్రశ్న. రిలయన్స్ ఆయిల్ టు కెమికల్స్ (ఒ2సి) సెగ్మెంట్ పేలవ పనితీరు కనబరుస్తున్న తరుణంలో ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ పెట్టుబడిని ఒ2సికి మళ్లించాలని ముఖేష్ అంబానీ యోచిస్తున్నారు. ఇదే క్రమంలో సౌదీ అరామ్‌కో భారతదేశంలో పెట్టుబడులు పెట్టాలని భావిస్తోంది. దీనికి తోడు ఇటీవల రిలయన్స్ తన జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ వ్యాపారాన్ని డీమెర్జ్ చేసింది. అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం ఖతార్ ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ రిలయన్స్‌రిటైల్ వెంచర్స్‌లో సుమారు ఒక బిలియన్ డాలర్లను పెట్టుబడి పెట్టవచ్చని తెలుస్తోంది. దీంతో రిలయన్స్ రిటైల్ వెంచర్స్ మార్కెట్ విలువ 100 బిలియన్ డాలర్లకు పెరగనుంది. రిలయన్స్‌రిటైల్ వెంచర్స్ అనేది కిరాణా, ఫ్యాషన్ అండ్ లైఫ్‌స్టైల్, ఎలక్ట్రానిక్స్‌లో రిటైల్ వ్యాపారాన్ని నిర్వహిస్తోంది. ఈ కంపెనీ కింద అజియో, జియోమార్ట్ మాత్రమే కాకుండా వివిధ దుస్తుల బ్రాండ్లు, సౌందర్య ఉత్పత్తుల బ్రాండ్లు కూడా ఉన్నాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.